


GST NO: 36ACPPF9587L2ZM TELTEL/2013/53323

# సమయుజ్యోతి

ప్రతీ అక్షరం - ప్రజలకోసం

తెలుగు దిన పత్రిక

CELEBRATING 12TH YEAR ANNIVERSARY

సంపుటి : 12 సంచిక : 128 పేజీలు : 12 ఆదిలాబాద్ వెల రూ : 01 శనివారం 26 జూలై 2025 ఎడిటర్ : ఫైసల్ ఖాన్




# తెలంగాణ కేబినేట్ భేటీ వాయిదా

## 28న జరపాలని సిఎం నిర్ణయం



హైదరాబాద్,జూలై25 (సమయజ్యోతి):

తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గ సమావేశం వాయిదా పడింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన ఈ నెల 25వ తేదీ శుక్రవారం జరగాల్సిన కేబినెట్ భేటీ వాయిదా పడింది. ఐదుగురు మంత్రులు ఢిల్లీలో ఉండటంతో తాత్కాలికంగా నిలిపివేశారు. తాజా నిర్ణయం ప్రకారం, మంత్రివర్గ సమావేశాన్ని ఈ నెల 28వ తేదీన మధ్యాహ్నం 2 గంటలకు నిర్వహించాలని నిర్ణయించినట్లు- తెలుస్తోంది.మంత్రులు.. పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, వాకిటి శ్రీహరి.. ఢిల్లీలో జరుగుతున్న ఏఐసీసీ సమావేశంలో పాల్గొనేందుకు వెళ్లినట్లు- సమాచారం. ఈ సమావేశానికి సంబంధించి వారు కాంగ్రెస్ హైకమాండ్ సూచన మేరకు ఢిల్లీకి వెళ్లారు. ఇతర ఇద్దరు కీలక మంత్రులు.. డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కూడా ప్రస్తుతం ఢిల్లీలోనే ఉన్నారు. దీంతో శుక్రవారం సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన శుక్రవారం నిర్వహించాల్సిన రాష్ట్ర మంత్రిమండలి సమావేశం వాయిదా పడింది. దుగురు మంత్రులు దిల్లీలోనే ఉండటంతో క్యాబినెట్ సమావేశం వాయిదా వేయాలని సీఎం నిర్ణయించారు. ఈనెల 28న మధ్యాహ్నం 2 గంటలకు క్యాబినెట్ భేటీ- నిర్వహించాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు.



## అపరిచితుడిలా వ్యవహరిస్తున్న

# రేవంత్

- ఒక్కోసారి రెమో..మరోసారి రామ్‌లా కనిపిస్తాడు కేసీఆర్ ఇచ్చిన ఉద్యోగాలకు
- కాగితాలు ఇచ్చి గొప్పలు గురుకులాల్లో విద్యార్థులకు విషం పెడుతున్నారు 14 ఏళ్ల
- పోరాటం చేసి కెసిఆర్ తెలంగాణ సాధించారు స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్‌కుబుద్ధి
- చెప్పాల్సిందే లింగంపేట ఆత్మగర్జన సభలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

కామారెడ్డి,జూలై25(సమయజ్యోతి):

సీఎం రేవంత్‌లో అపరిచితుడు ఉన్నాడు.. ఒక్కోసారి రెమో, రామ్‌లా కనిపిస్తాడని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చెప్పుకొచ్చారు. ప్రజలకు నిజమైన ముఖాన్ని చూపకుండా నటిస్తున్నాడని మండిపడ్డారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఓడించాలంటూ ప్రజలకు పిలుపునిచ్చారు. మీ ఓటే తూటా.. కాంగ్రెస్ బట్టలు విప్పాలి అన్నారు. ఇక, రైతులకు ఇవ్వాల్సిన రైతు బంధు నిధులు ఇంకా అందలేదు.. కానీ, మూటలు ఢిల్లీకి వెళ్తున్నాయి.. రాహుల్ గాంధీ ఖాతాలో డబ్బులు పడుతున్నాయ్ అంటూ కేటీఆర్ ఆరోపించారు. కామారెడ్డి జిల్లా లింగంపేటలో బీఆర్ఎస్ పార్టీ ఘనంగా నిర్వహించిన ఆత్మగర్జన సభలో కేటీఆర్ తో పాటు మాజీ మంత్రి ప్రశాంత్ రెడ్డి, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సభలో కేటీఆర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డిపై తీవ్ర విమర్శలు గుప్పించారు. కేసీఆర్ ఇచ్చిన ఉద్యోగాలకు ఇప్పుడు కాగితాలు ఇచ్చి నేనే ఉద్యోగాలు ఇచ్చినట్లు- రేవంత్ రెడ్డి చెబుతున్నారని కేటీఆర్ అన్నారు. మిగతా 2లో

# ఓబీసీల చరిత్రను ఉద్దేశపూర్వకంగా చెరిపేశారు



భారతదేశపు ఉత్పాదక శక్తికి ఓబీసీలు ప్రతీకలని లోక్‌సభలో ప్రతిపక్ష నేత, రాయ్‌బరేలీ ఎంపీ రాహుల్ గాంధీ అన్నారు. అలాంటి ఓబీసీలకు అన్ని రంగాల్లో వివక్ష ఎదురవుతోందని ఆవేదన వ్యక్తంచేశారు. శుక్రవారం దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన 'బాగిదారి న్యాయ మహా సమ్మేళనం' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. బీజేపీ ఆర్ఎస్ఎస్ పై తీవ్ర విమర్శలు గుప్పించారు.ఓబీసీల చరిత్రను ఉద్దేశపూర్వకంగా చెరిపేశారని అన్నారు. 2004 నుంచి తాను రాజకీయాల్లో ఉన్నానని, ఈ రెండు దశాబ్దాల కాలం వెనుదిరిగి చూసుకుంటే.. ఓబీసీల ప్రయోజనాలను కాపాడటం కోసం తాను చేయగలిగినంత చేయలేకపోయానని అనిపిస్తోందని పశ్చాత్తాపం వెలిబుచ్చారు.

## 2021 నుండి 2025 మధ్య ప్రధాని

# విదేశీ పర్యటనలు

### ప్రధాని మోడీ విదేశీ పర్యటనల ఖర్చు

### రూ.350 కోట్లు వెల్లడించిన విదేశాంగ శాఖ



న్యూఢిల్లీ,జూలై25(సమయజ్యోతి):

ప్రధాని మోడీ విదేశీ పర్యటనల కోసం రూ.350 కోట్లు ఖర్చు చేసినట్లు- కేంద్రం ప్రకటించింది. 2021 నుండి 2025 మధ్య ప్రధాని పర్యటనల కోసం దేశ ఖజానా నుండి సుమారు రూ. 300 కోట్లు- వరకు ఖర్చు చేసినట్లు విదేశాంగ శాఖ పేర్కొంది. ఈ ఏడాది ఫిబ్రవరి, మార్చి, ఏప్రిల్ నెలల్లో అమెరికా, ఫ్రాన్స్, మారిషస్, థాయిలాండ్, శ్రీలంక, సౌదీ అరేబియా పర్యటనకు ఖర్చు చేసిన రూ.67 కోట్లు కూడా ఇందులో ఉన్నాయి. మిగతా 2లో

# డ్రోన్ టెక్నాలజీలో తెలంగాణ ముందంజ

### ఆపరేషన్ సిందూర్‌లో వీటి సతత్తా చాటాయి ఎసోనియా దేశ రాయబారితో మంత్రి శ్రీధర్ బాబు

హైదరాబాద్,జూలై25(సమయజ్యోతి):



డ్రోన్ టెక్నాలజీలో తెలంగాణ గణనీయ అభివృద్ధి సాధించిందని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. హైదరాబాద్‌లో తయారైన డ్రోన్లు 'ఆపరేషన్ సిందూర్'లో పాకిస్థాన్‌కు భారీ నష్టం కలిగించాయని చెప్పారు. ఎస్తోనియా దేశ రాయబారి మ్యారియే లూప్ ఆధ్వర్యంలో ఆ దేశ వాణిజ్య ప్రతినిధుల బృందంతో సచివాలయంలో మంత్రి భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ-గవర్నెన్స్, హెల్త్ రికార్డుల డిజిటలైజేషన్‌లో ప్రపంచంలోనే అద్భుత ప్రగతి సాధించిన ఎస్తోనియా సహకారం తీసుకుంటామన్నారు. వాణిజ్యం, ఏఐ సాంకేతికత, సైబర్ సెక్యూరిటీలో కూడా కలిసి పనిచేయాలని ఆ దేశ ప్రతినిధుల బృందాన్ని మంత్రి కోరారు. ఫుడ్ ప్రాసెసింగ్, బ్రాండెడ్ మద్యం ఉత్పత్తి రంగాల్లో తెలంగాణ ముందంజలో ఉందని.. తమతో కలిసి పనిచేసే విషయాన్ని పరిశీలించాలని మంత్రి సూచించారు. సెప్టెంబరులో తమ దేశం సందర్శించాలని శ్రీధర్‌బాబును ఎస్తోనియా రాయబారి మ్యారియే లూప్ కోరారు. తమ అధికారుల బృందం వచ్చి.. విద్య, ఈ-గవర్నెన్స్, ఏఐ, రోబోటిక్స్‌లో పరస్పరం సహకారంపై చర్చిస్తుందని మంత్రి తెలిపారు. సమావేశంలో ఐటీ-, పరిశ్రమల శాఖ ప్రత్యేక సీఎస్ సంజయ్ కుమార్, మీ సేవ కమిషనర్ రవికిరణ్, పరిశ్రమల శాఖ కమిషనర్ నిఖిల్ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యసభ సభ్యుడిగా

# కమల్ ప్రమాణం

న్యూఢిల్లీ,జూలై25(సమయజ్యోతి):

నటుడు కమల్ హాసన్ సహా తమిళనాడు నుంచి కొత్తగా ఎన్నికైన నలుగురు రాజ్యసభ సభ్యులు శుక్రవారం రాజ్యసభ సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేశారు. ప్రమాణ స్వీకారం చేసిన ఇతర ముగ్గురు ఎంపీలు రాజాతి, ఎస్ఆర్. శివలింగం, పి.విల్సన్. కమల్ హాసన్ ఎంఎన్ఎం పార్టీకి చెందినవారు కాగా, మిగిలిన ముగ్గురు డిఎంకెకి చెందినవారు. నలుగురు సభ్యులు తమిళంలో ప్రమాణస్వీకారం చేశారు. తమిళనాడుకు చెందిన ఆరుగురు సభ్యులు గురువారం తమ పదవీకాలం పూర్తయిన తర్వాత పదవీ విరమణ చేశారు.



# బిసి రిజర్వేషన్లు తప్పుల తడక

- కేవలం ముస్లింలకు మాత్రమే లబ్ది
- ఎంఐఎంకు లబ్ది చేకూరేలా రిజర్వేషన్లు
- బిసిని ప్రధానిని చేసిన ఘనత బిజెపిది
- మీడియా సమావేశంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

హైదరాబాద్,జూలై25 (సమయజ్యోతి):

రాష్ట్ర ప్రభుత్వం తీసుకొస్తున్న రిజర్వేషన్లతో నిజమైన బిసిలు నష్టపోతారని బిజెపి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. బిసిలకు రిజర్వేషన్ పేరుతో ముస్లింలకు రిజర్వేషన్ కల్పిస్తున్నారని అన్నారు. నాంపల్లిలో పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ..10 శాతం ఈబిసి రిజర్వేషన్లను ముస్లింలు కూడా పొందుతున్నారని తెలియజేశారు. 42 శాతం రిజర్వేషన్లతో బిసిలకు న్యాయం జరగదని చెప్పారు. బిసి రిజర్వేషన్ వల్ల ఎంఐఎం పార్టీకే లబ్ది చేకూరుతుందని అన్నారు. బిసిని ముఖ్యమంత్రి చేసిన చరిత్ర కాంగ్రెస్ కు ఉందా అని ప్రశ్నించారు. బిసిని ప్రధానిని చేసిన ఘనత బిజెపిదే అని కొనియాడారు.



మొదటి పేజీ తరువాయి

# ఓబీసీల చరిత్రను ఉద్దేశపూర్వకంగా చెరిపేశారు

ఆ పొరపాటును ఇప్పుడు సరిదిద్దుకోవాలని అనుకుంటున్నానని, సమస్యలు సరిగా అర్థం చేసుకుంటేనే పరిష్కారం సాధించగలమని వ్యాఖ్యానించారు. అందుకోసం చరిత్ర తెలుసుకోవాలని రాహుల్‌గాంధీ అన్నారు. దేశంలో దళితుల చరిత్రను అంబేద్కర్ అర్థం చేసుకున్నారని చెప్పారు. తెలుసుకోవడానికి ఓబీసీల చరిత్ర ఎక్కడుందని, బీజేపీ, ఆర్ఎస్ఎస్‌లు ఉద్దేశపూర్వకంగా ఆ చరిత్రను చెరిపేశాయని ఆరోపించారు. ఓబీసీలు వారి శ్రమకు తగిన ఫలితాలను అందుకోలేకపోతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. 'కార్పొరేట్ ఇండియాలో ఓబీసీలు ఎక్కడున్నారు? మీడియా రంగంలో వారికి స్థానం ఎక్కడుంది?' అని ఆయన ప్రశ్నించారు.
కులగణన కూడా ఎప్పుడో చేయాల్సిందని, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో తాము తప్పకుండా కులగణన పూర్తిచేస్తామని రాహుల్ గాంధీ తెలిపారు. ఈ సందర్భంగా భాషా వివాదంపైనా రాహుల్‌గాంధీ స్పందించారు. అభివృద్ధిలో విద్యే ప్రధానమని, ఇంగ్లిష్ నేర్చుకుంటే అవకాశాలు రెట్టింపవుతాయని చెప్పారు. బీజేపీ నేతలు మాత్రం ఇంగ్లిష్‌ను వ్యతిరేకిస్తున్నారని విమర్శించారు. ప్రాంతీయ భాషలూ ముఖ్యమేనని, దాంతోపాటు ఆంగ్ల ప్రాధాన్యాన్నీ అర్థం చేసుకోవాలని అన్నారు.

# అపరిచితుడిలా వ్యవహరిస్తున్న రేవంత్

మొదటి పేజీ తరువాయి

ఇది ప్రజలను మోసగించడమేనన్నారు. ప్రభుత్వాన్ని నడిపించే వాడు నిజంగా బాధ్యత గల నాయకుడు అయితే సంపద, ఆదాయం పుడుతుందన్నారు. అలాగే, గురుకులాల్లో విద్యార్థులకు విషం పెడుతున్నారు.. ఇప్పటి వరకు 100 మంది విద్యార్థులు చనిపోయారు అని రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై కేటీఆర్ తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచిన ఆర్టికల్ 3 ప్రకారమే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని కేటీఆర్ అన్నారు. బోధించు, సమీకరించు, పోరాడు, అన్న బాబాసాహెబ్ బాటలోనే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు- కోసం కేసీఆర్ ఉద్యమించారని పేర్కొన్నారు. లక్షలాది మందిని సమీకరించి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు- అవసరాన్ని వాళ్లకు బోధించి, ఎత్తిన జెండా దించకుండా 14 ఏళ్ల పాటు- కేసీఆర్ కొట్లాడితే తెలంగాణ వచ్చిందని కేటీఆర్ తెలిపారు. ఆ మహనీయున్ని గౌరవించుకోవడానికి తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రపంచం లో ఎక్కడా లేనివిధంగా 125 అడుగుల విగ్రహాన్ని హైదరాబాద్ నడిబొడ్డున ప్రతిష్టించుకున్నామని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో సమున్నతంగా గౌరవించుకున్నామని తెలిపారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పేరును సెక్రటేరియట్ కు పెట్టిన ఒకే ఒక ముఖ్యమంత్రి భారతదేశంలో కేసీఆర్ ఒక్కరే అని కొనియాడారు. అంబేద్కర్‌ను అంత గొప్పగా గౌరవించుకున్న ముఖ్యమంత్రి దేశంలో ఇంకెవరూ లేరని అన్నారు. దళితుల జీవితాల్లో అద్భుతమైన మార్పు తీసుకురావాలన్న లక్ష్యంతో లక్షలాది దళితులకు మేలు చేయాలన్న సంకల్పంతో దళిత బంధు పథకాన్ని కేసీఆర్ తీసుకొచ్చారని కేటీఆర్ తెలిపారు. దళిత బంధు పేరుమీద కేసీఆర్ రూ.10 లక్షల మాత్రమే ఇస్తున్నారని.. తాము అధికారంలోకి వస్తే రూ.12 లక్షలు ఇస్తామని చేవెళ్లలో ఏఐసీసీ ప్రెసిడెంట్ మల్లికార్జున ఖర్గే సమక్షంలో ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ ను రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్కలు ప్రకటించారని గుర్తుచేశారు. అన్ని ప్రభుత్వ పనుల్లో 26శాతం ఎస్సీ, ఎస్టీలకు ఇస్తామన్నారని.. దళిత, గిరిజనులు ఇండ్లు నిర్మించుకుంటే ఆరు లక్షలు ఇస్తామని ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ లో చెప్పారు. కానీ అధికారంలోకి వచ్చాక ఆరు పైసలు కూడా ఇవ్వని సిగ్గులేని ప్రభుత్వం రేవంత్ రెడ్డిది అని విమర్శించారు. ఈ శతాబ్దపు అతిపెద్ద మోసం తెలంగాణ కాంగ్రెస్ మేనిఫెస్టో అని కేటీ-ఆర్ విమర్శించారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం చేతిలో అన్ని వర్గాల ప్రజలు దారుణంగా మోసపోయారని అన్నారు. రెండుసార్లు రైతుబంధును ఎగ్గొట్టిన రేవంత్ రెడ్డి, స్థానిక సంస్థల ఎన్నికలు ఉన్నాయన్న కారణంగా మొన్న రైతుబంధు వేశాడని అన్నారు. అరకొరగా రైతుబంధు వేసి సంబరాలు చేసుకోమంటు-న్న దిక్కుమాలిన ప్రభుత్వం ఇది అని విమర్శించారు. కేసీఆర్ రైతులకు రూ.10,000 ఇస్తే తాము రూ.15000 ఇస్తామన్నారని.. ముసలి వాళ్లకు ఇస్తున్న 2 వేల పెన్షన్ ను రూ.4000 చేస్తామన్నారని గుర్తుచేశారు. కేసీఆర్ ఇంట్లో ఒకరికి మాత్రమే పెన్షన్ ఇస్తున్నాడు తాము అధికారంలోకి వస్తే ఇద్దరికీ ఇస్తామన్నారన్నారు. అత్తకు 4,000, కోడలు 20,000 ఇస్తామన్నారు. కాని అధికారంలో వచ్చాక ఈ హామీల్లో ఒక్కదాన్ని కూడా అమలుచేయడం లేదని విమర్శించారు. రెండు లక్షల రుణమాఫీ చేస్తామన్నారు.. 50 వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేయాల్సి ఉంటే దాన్ని చివరకు రూ.12 వేల కోట్లకు కుదించి అది కూడా సగమే చేశారని అన్నారు. ఆడబిడ్డలకు తులం బంగారం, నెలకు 2,500 రూపాయలు ఇవ్వడం లేదు. వడ్లకు బోనస్ ఇస్తామని అన్ని బోగస్ మాటలు చెప్పారని మండిపడ్డారు. కేసీఆర్, కేటీఆర్ ఇద్దరి ఉద్యోగాలు ఊడగొడితే మొదటి సంవత్సరం రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామన్నారు. కానీ ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదని విమర్శించారు.. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో పూర్తైన నియామకాలకు సిగ్గు లేకుండా ఆఫర్ లెటర్లు ఇస్తూ తామే ఇచ్చామని రేవంత్ రెడ్డి చెప్పుకుంటున్నాడు. మంది పిల్లల్ని నా పిల్లలని చెప్పుకుంటున్నారని మండిపడ్డారు. కేసీఆర్ అప్పులపాలు చేశారని కాంగ్రెస్ వాళ్లు అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని కేటీఆర్ అన్నారు. కరోనా లాంటి కష్టకాలంలో కూడా కేసీఆర్ గారు ఆపకుండా రైతుబంధు, కేసీఆర్ కిట్లు-, పెన్షన్లు, కళ్యాణ లక్ష్మి, గురుకులాల్లో సన్న బియ్యం పెట్టారని గుర్తుచేశారు. ప్రభుత్వాన్ని నడిపే దమ్ము ఉన్నవారికే ఆదాయాన్ని తెచ్చే సత్తా ఉంటు-ంది. సంపద పెంచి పేదలకు పంచే తెలివి ఉంటు-ందని అన్నారు. రాహుల్ గాంధీ ఖాతాలో మాత్రమే టకీ టకీమని డబ్బులు పడుతున్నాయని విమర్శించారు. ప్రజాస్వామ్యంలో ఓటే తూటా. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటి బీఆర్ఎస్ ను గెలిపించుకుంటేనే అహంకారంతో విర్రవీగుతున్న రేవంత్ రెడ్డి, ఆయన తొత్తులుగా వ్యవహరిస్తున్న అధికారులకు బుద్ధి వస్తుందని అన్నారు. గురుకులాల్లో పిల్లలకు విషం పెడుతున్నారని.. రేవంత్ ప్రభుత్వ నిర్లక్ష్యంతో ఇప్పటికే వంద మంది పిల్లలు బలి అయ్యారని కేటీ-ఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. వేములవాడకు వచ్చిన రేవంత్ రెడ్డి తిన్న భోజనం ఖరీదు ఒక ప్లేటు-కు లక్ష 35 వేల రూపాయలు. అందాల పోటీ-ల్లో ఒక్క ప్లేట్ భోజనానికి లక్ష రూపాయలు ఖర్చు చేసిన ప్రభుత్వానికి కనీసం వంద రూపాయలతో గురుకులాల పిల్లలకు మంచి భోజనం పెట్టాలన్న సోయి లేదని మండిపడ్డారు. కేసీఆర్ నాయకత్వంలో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నేతృత్వంలో తెలంగాణ గురుకులాలు ప్రపంచ స్థాయి ప్రమాణాలతో అద్భుతంగా పనిచేశాయని తెలిపారు. కాంగ్రెస్ పాలనలో తెర్లు అయిన తెలంగాణలో మళ్లీ బాగు చేసుకోవాలంటే కేసీఆర్ మళ్ళీ ముఖ్యమంత్రి కావాల్సిందే అని వ్యాఖ్యానించారు.

# ఆన్‌లైన్లోనే శ్రీవారి దివ్యానుగ్రహ టిక్కెట్లు

## శ్రీవారి దర్శనం కోసం డబ్బులు వసూలు చేసిన ముఠా పట్టివేత

తిరుమల,జూలై25(సమయజ్యోతి):

శ్రీవారి భక్తులకు తిరుమల తిరుపతి దేవస్థానం కీలక సూచన చేసింది. తిరుపతి అలిపిరిలోని సప్త గో ప్రదక్షిణ మందిరంలో ప్రతీరోజు నిర్వహించే శ్రీ శ్రీనివాస దివ్యానుగ్రహం టికెట్లను ఇకపై ఆన్‌లైన్‌లో మాత్రమే జారీ చేస్తామని టీటీడీ స్పష్టం చేసింది. ఇది ఆగస్టు 1వ తేదీ నుంచి అమల్లోకి వస్తుందని తెలిపింది. ప్రతి రోజు 200 టికెట్లు- మాత్రమే ఆన్‌లైన్‌లో జారీ చేయాలని నిర్ణయించినట్లు- వివరించింది. ఈ విషయాన్ని శ్రీవారి భక్తులు గమనించాలని సూచించింది. ఈ టికెట్ల ద్వారా రూ.1600/చెల్లించి గృహస్తులు (ఇద్దరు) విశేష హోమంలో పాల్గొనవచ్చని పేర్కొంది. హోమంలో పాల్గొన్న గృహస్తులకు రూ.300/ప్రత్యేక ప్రవేశ దర్శనం కల్పిస్తారని తెలిపింది. అయితే గతంలో ప్రతీ రోజు భక్తులకు కరెంటు- బుకింగ్ ద్వారా 50 టికెట్లు-, ఆన్‌లైన్‌లో 150 టికెట్లు- జారీ చేసే వారు. ఇదిలావుంటే తిరుమలలో శ్రీవారి సర్వదర్శనం సులభంగా చేయిస్తామంటూ కొందరు దళారులు ముఠాగా ఏర్పడ్డారు. ఆ ముఠా గుట్టు-ను టీటీడీ విజిలెన్స్ అధికారులు రట్టు చేశారు. శ్రీవారి దర్శనం కోసం క్యూలైన్‌లో నిలబడకుండా నేరుగా స్వామివారి ఉచిత దర్శనం ఏర్పాటు- చేయిస్తామంటూ ఈ రు ముఠా.. దాదాపు 25 మంది భక్తుల నుంచి ఒక్కొక్క భక్తుడి నుంచి రూ.1500 వసూల్ చేసింది. అనంతరం భద్రతా సిబ్బందితో ఈ ముఠా కుమ్మక్కై. వారికి స్వామివారి దర్శనం చేయించినట్లు- విజిలెన్స్ విభాగం గుర్తించింది. ఈ ముఠా సభ్యులతోపాటు- భద్రతా సిబ్బందిని అదుపులోకి తీసుకున్న టీటీడీ విజిలెన్స్ విభాగం దర్యాప్తు చేస్తోంది.

# 2021 నుండి 2025 మధ్య ప్రధాని విదేశీ పర్యటనలు

మొదటి పేజీ తరువాయి

టిఎంసి రాజ్యసభ ఎంపి డెరెక్ ఒబ్రెయిన్ ప్రశ్నలకు విదేశాంగ మంత్రిత్వ శాఖ లిఖిత పూర్వక సమాధానమిచ్చింది. ఫిబ్రవరి 10 నుండి 13 మధ్య మోడీ ఫ్రాన్స్, అమెరికాలను సందర్శించారని, ఫ్రాన్స్ పర్యటనకు అత్యధికంగా 25 కోట్లు, అమెరికా పర్యటనకు రూ.16 కోట్టు ఖర్చు అయ్యాయని డేటా వెల్లడించింది. ఏప్రిల్ 3-6ల మధ్య థాయిలాండ్, శ్రీలంక పర్యటనలకు రూ.9 కోట్లకు పైగా ఖర్చయింది. థాయిలాండ్‌కు రూ.4 కోట్ల 92 లక్షలు, శ్రీలంకకు రూ.4 కోట్ల 46 లక్షలు). ఏప్రిల్ 22-23 మధ్య సౌదీ అరేబియాకు వెళ్లారు. ఈ పర్యటనకు రూ.15 కోట్ల 54 లక్షల 03వేల 792.47 ఖర్చయింది. మార్చి 11-12 మధ్య ప్రధాని మారిషస్‌కు, జులై 15-19 తేదీల మధ్య సైప్రస్, కెనడా , క్రొయేషియా మరియు ఘనాల్లో పర్యటించారు. జులై 2-9ల మధ్య ట్రినిడాడ్, టబాగో, అర్జెంటీ-నా, బ్రెజిల్ మరియు నమీబియాలను సందర్శించారు. కానీ ఈ బిల్లులు పూర్తికానందున ఖర్చుల వివరాలను వెల్లడించలేదు. 2024 లో, ఫిబ్రవరి 13-15 మధ్య ప్రధాని యుఎఇ, ఖతార్‌లను సందర్శించారు. ఆ సమయంలో దేశ ఖజానా 3 కోట్ల14 లక్షల30వేల 607 రూపాయలు ఖర్చు చేయగా, మార్చి 22-23 మధ్య భూటాన్ పర్యటనకు 4కోట్ల 50లక్షల27వేల 271రూపాయలు ఖర్చు చేసింది. జూన్ 13-14 మధ్య ఇటలీ పర్యటన కోసం రూ. 14కోట్ల 36లక్షల 55వేల 289 ఖర్చు చేసింది. జులై8-10 మధ్య ఆస్ట్రియా మరియు రష్యా పర్యటనల కోసం వరుసగా రూ. 4 కోట్లకు పైగా, రూ. 5 కోట్లకు పైగా ఖర్చు చేసింది. 2024 ఆగస్టు 21-23 మధ్య జరిగిన రెండు పర్యటనల కోసం ఈ క్రింది ఖర్చు చేసినట్లు- విదేశాంగ శాఖ తెలిపింది. పోలాండ్ కు రూ.10 కోట్లకు పైగా, ఉక్రెయిన్‌కు రూ.2కోట్లకు పైగా ఖర్చు చేసింది. సెప్టెంబర్ 3-5 మధ్య బ్రూనై పర్యటనకు కేంద్రం రూ కోట్లకు పైగా ఖర్చు చేయగా సింగపూర్ పర్యటన కోసం రూ.7కోట్లకు పైగా ఖర్చు చేసింది. సెప్టెంబర్ 21-23 మధ్య అమెరికా పర్యటన కోసం కేంద్రం రూ.15కోట్ల 33లక్షల 76వేల 348 ఖర్చు చేసింది. అక్టోబర్ 10-11 మధ్య తేదీలలో లావో డిపిఆర్ పర్యటనకు రూ.3 కోట్లు- ఖర్చు చేసింది. అక్టోబర్ 22-23 తేదీలలో జరిగిన రష్యా పర్యటనకు రూ.10 కోట్లకు పైగా ఖర్చు చేసింది. 2024లో నవంబర్ 16-21 మధ్య నైజీరియా (రూ.4,46,09,640), బ్రెజిల్ (రూ.5,51,86,592) మరియు గయానాల్లో (రూ.5,45,91,495) ఖర్చయ్యాయి. డిసెంబర్ 22న కువైట్ పర్యటన కోసం రూ.2 కోట్లకు పైగా ఖర్చు చేసినట్లు- తెలిపింది. 2023లో మే 19 నుండి డిసెంబర్ 1 వరకు ప్రధాని మోడీ 11 దేశాలకు ఆరు సార్లు పర్యటించారు. ఖర్చులు జపాన్ (రూ.17,19,33,365), ఆస్ట్రేలియా (రూ.6,06,92,057), అమెరికా (రూ.22,89,68,509), ఫ్రాన్స్ (రూ.13,74,81,530, దక్షిణాఫ్రికా (రూ.6,11,37,355), యుఎఇకి రూ.4 కోట్ల 28 లక్షల 88వేల 197రూపాయలు ఖర్చైనట్లు- విదేశాంగశాఖ వెల్లడించింది.

# గుండెపోటుతో స్టీరింగ్‌పైనే కుప్పకూలిన డ్రైవర్

## అదుపు తప్పి ఆగిపోయిన బస్సు

చిత్తూరు,జూలై25(సమయజ్యోతి):

ఆర్టిసి బస్సు డ్రైవర్ గుండెపోటు-తో స్టీరింగ్ పై కుప్పకూలి చనిపోయిన సంఘటన అన్నమయ్య జిల్లాలో జరిగింది. బస్సు రోడ్డు పక్కకు వెళ్లి ఆగిపోయింది. దీంతో పెను ప్రమాదం తప్పింది. బస్సు కావలి నుంచి బెంగళూరు వెళ్తుండగా ఈ సంఘటన జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... డ్రైవర్ రసూల్ ఆర్‌టిసి సూపర్ లగ్జరీ బస్సుకు డ్రైవర్ గా విధులు నిర్వహిస్తున్నాడు. బస్సు కావలి నుంచి బెంగళూరు వెళ్తుండగా రాయచోటి ప్రాంతం మదనపల్లి సమీపంలోకి రాగానే రసూల్ కు గుండెపోటు-కు గురయ్యాడు. వెంటనే అతడు స్టీరింగ్‌పై కుప్పకూలడంతో బస్సు అదుపుతప్పి రోడ్డు పక్కన ఆగిపోయింది. ప్రయాణికులు అప్రమత్తమై అతడిని స్థానిక ఆస్పత్రికి తరలించారు. అప్పటికే అతడు మృతి చెందాడని పరీక్షించిన వైద్యులు పేర్కొన్నారు. రసూల్ మృతదేహాన్ని శవ పరీక్ష నిమిత్తం స్థానిక ఆస్పత్రికి తరలించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారరు. బస్సును రాయచౌటి ఆర్‌టిసి డిపోకు తరలించామని సిఐ విశ్వనాథ రెడ్డి తెలిపారు.

# తెలంగాణ కుల గణనతో హామీని నిలబెట్టుకున్న కాంగ్రెస్

## -బిసిరిజర్వేషన్లను నీరుగార్చే కుట్రలో బిజెపి-కాంగ్రెస్ ఢిల్లీ సమావేశలల్లో అన్ని అంశాలు చర్చించాలం మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి

న్యూఢిల్లీ,జూలై25(సమయజ్యోతి):

ఢిల్లీలో అఖిల భారత నాయకత్వంతో కీలక సమావేశాలు జరిగాయని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. నిన్న ఖర్గే నివాసంలో తెలంగాణలో కులగణన, బీసీ రిజర్వేషన్లపై చర్చ జరిగింది.. భారత్ జోడో యాత్రలో అసమానతలు గమనించి కులగణన చేస్తామని రాహుల్ గాంధీ హామీ ఇచ్చారు.. కేంద్రంలో అధికారంలోకి రాకపోయినా.. తెలంగాణలో ప్రభుత్వాన్ని ఏర్పాటు- చేసిన కాంగ్రెస్ కుల గణన చేసింది అన్నారు. 56 ప్రశ్నలతో.. 150 ఇండ్లను ఒక బ్లాక్ గా చేసి, శాస్త్రీయ బద్దంగా కులగణన చేశాం.. సర్వేలో మూడున్నర కోట్ల ప్రజలు స్వచ్ఛందంగా తమ సమాచారం ఇచ్చారు.. బీసీ రిజర్వేషన్ల కోసం అసెంబ్లీలో ఆమోదించిన బిల్లును గవర్నర్ కు పంపించాం.. రాష్ట్రపతి వద్ద పెండింగ్ లో ఉంది.. దేశవ్యాప్తంగా కులగణన చేయాలని కాంగ్రెస్ ఆలోచిస్తుంది.. రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గేలతో పాటు- కాంగ్రెస్ పార్టీ ఎంపీలకు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇచ్చాం.. తెలం గాణ భవిష్యత్ నిర్మాణానికి అద్భుతమైన సర్వేను సిద్ధం చేశారనీ అగ్ర నాయకులు చెప్పారని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ఇక, బీజేపీ అభ్యంతరాలు చెప్పాలనుకుంటే అసెంబ్లీలోనే లెవనెత్తా ల్సింది.. ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చ జరుగుతుంటే బీజేపీ నేతలు భయపడుతున్నారని మంత్రి పొన్నం ఎద్దేవా చేశారు. కిషన్ రెడ్డి జాగ్రత్త.. ప్రతిపక్ష నాయకుడిగా బీజేపీ బీసీకి అవకాశం ఇవ్వలేదు.. బండి సంజయ్ ను తొలగించి.. కిషన్ రెడ్డి ప్రెసిడెంట్ అయ్యారు.. తెలంగాణలో కమలం పార్టీ గెలిచే అవకాశం లేదు.. బీఆర్ఎస్ తో కుమ్మక్కై రాష్ట్రంలో ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు.. ముస్లీంల రిజర్వేషన్లు గురించి బీజేపీ మాట్లాడు తుంది.. ముందు మీరు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లోముస్లీం రిజర్వే షన్లు తొలగించండి అని సవాల్ విసిరారు. బీజేపీ బీసీ రిజర్వేషన్లను నీరు గార్చే ప్రయత్నం చేస్తున్నారని ఆరో పించారు. స్థానిక సంస్థల ఎన్నికలు ప్రారంభమయ్యే రిజర్వేషన్లు.. చట్ట సభల వరకు పోతాయన్నారు. బీజేపీ బీసీలకు వ్యతిరేకం.. వారిపై తిరుగుబాటు- తప్పదు.. తెలంగాణలో బీజేపీ బ్రతకడానికి ఎంఐఎం జపం చేస్తుంది.. ఎంఐఎం, బీజేపీ జపం చేస్తుందని పొన్న ప్రభాకర్ విమర్శించారు.

# మెట్రోపై కన్సెల్టీలతో అవగాహన

విజయవాడ,జూలై25(సమయజ్యోతి):

విశాఖపట్నం, విజయవాడ మెట్రో ప్రాజెక్టులకు నిధుల కేటాయింపునకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలపడంతో దానికి సంబంధించిన పక్రియ ఊపందుకుంది. మెట్రో ప్రాజెక్టు, పర్యవేక్షణ, సాంకేతిక సహకారంపై కన్సల్టెన్సీలతో శుక్రవారం అవగాహన ఒప్పందం కుదిరింది. మంత్రి నారాయణ సమక్షంలో ఏపీ మెట్రో రైల్ కార్పొరేషన్, సిస్ట్రా, టిప్సా కన్సల్టెన్సీల ప్రతినిధులు అవగాహన ఒప్పందాలపై సంతకాలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ.. విశాఖ, విజయవాడ మెట్రో మొదటి దశ పనుల్ని మూడేళ్లలో పూర్తి చేస్తామని తెలిపారు. విశాఖ మెట్రో ఫేజ్ 1లో భాగంగా 46.23 కి.మీ పనులకు -టె-ండర్లు పిలిచినట్లు- చెప్పారు. ఫేజ్ 2లో మరో 30 కి.మీ ఉంటు-ందన్నారు. విజయవాడ మెట్రోకు రెండు రోజుల్లో టెండర్లు పిలుస్తామని తెలిపారు.

## ప్రైవేట్ కాలేజీల్లో ఫీజుల నియంత్రణకు రెగ్యుటరీ కమిషన్

హైదరాబాద్,జూలై25(సమయజ్యోతి):

రాష్ట్రంలోని ప్రైవేట్ కాలేజీల్లో ఫీజుల నియంత్రణకు తెలంగాణ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. ప్రైవేట్ కాలేజీల్లో ఫీజుల నియంత్రణ కోసం రెగ్యులరేషన్ కమిటీ- ఏర్పాటు- చేసింది. ఈ మేరకు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. మొత్తం 9 మందితో ఏర్పా-టైన ఈ రెగ్యులరేషన్ కమిటీ- చైర్మన్‌గా ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకృష్ణారెడ్డి నియమితులయ్యారు. 2025 నుంచి 28 మధ్య పారామీటర్స్ పరిగణలోకి తీసుకుని రిపోర్ట్ ఇవ్వాలని కమిటీ-ని ఆదేశించింది ప్రభుత్వం. ఈ కమిటీ- అధికారులు, ప్రైవేట్ కాలేజీల యాజమాన్యాలతో చర్చించి ఫీజుల నియంత్రణకు ప్రభుత్వానికి నివేదిక సమర్పించనుంది. ఈ కమిటీ- సిఫారసుల ఆధారంగా ప్రైవేట్ కాలేజీల్లో ఫీజుల నియంత్రణపై తెలంగాణ సర్కార్ నిర్ణయం తీసుకోనుంది.

# అటవీ అధికారి ఇంట్లో నోట్ల కట్టలు

## విజిలెన్స్ సోదాల్లో బంగారం, నగదు పట్టివేత

భువనేశ్వర్,జూలై25(సమయజ్యోతి):

ఒడిశాలో మరో బారీ అవినీతి చేప ప్టబడింది. శుక్రవారం ఉదయం రామచంద్ర నేపక్ అనే అటవీశాఖ అధికారి ఇంట్లో విజిలెన్స్ అధికారులు సోదాలు నిర్వహించి భారీగా నగదుతోపాటు- బంగారం స్వాధీనం చేసుకున్నారు. ఇప్పటి వరకు 16 బంగారు నాణేలు , రూ.1.44 కోట్ల నగదు గుర్తించినట్లు వెల్లడించారు. సోదాలు ఇంకా కొనసాగుతున్నాయి. రామచంద్ర గతంలో జైపూర్ ఫారెస్ట్ రేంజ్ అధికారిగా విధులు నిర్వర్తించే వారు. ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నారన్న ఆరోపణల నేపథ్యంలో.. ఒడిశా, జైపూర్‌లో ఆరు చోట్ల ఏక కాలంలో విజిలెన్స్ అధికారులు సోదాలు నిర్వహించారు. జైపూర్‌లో అతడు నివాసం ఉన్న అపార్ట్‌మెంట్‌లో గుట్టలు గుట్టలుగా నగదు బయటపడుతుండటంతో.. లెక్కించేందుకు ప్రత్యేకంగా కరెన్సీ కౌంటింగ్ మెషీన్‌ను తీసుకెళ్లాల్సి వచ్చింది. ఆయన నివాసంతోపాటు-, ఆయన పని చేసిన కార్యాలయం, అత్తవారిల్లు, భువనేశ్వర్‌లోని ఆయన సోదరుడి ఇంట్లోనూ సోదాలు ఇంకా కొనసాగుతున్నట్లు- అధికారులు వెల్లడించారు. నాలుగు రోజుల క్రితం డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్‌గా పని చేస్తున్న నిత్యానంద నాయక్ అనే అధికారి ఇంట్లో విజిలెన్స్ అధికారులు సోదాలు నిర్వహించగా.. 115 ప్లాట్లు- ఉన్నట్లు- తేలిన సంగతి తెలిసిందే. నాయక్ పేరుతో 53 ప్లాట్లు-, ఆయన భార్య పేరుపై 42, ఇద్దరు కుమారులపై 16, కుమార్తె పేరు మీద మరో నాలుగు ప్లాట్లు- రిజిస్టర్ అయినట్లు- గుర్తించారు. తాజాగా ఒడిశాకు చెందిన మరో అధికారి ఇంట్లో ఇంత భారీ మొత్తంలో డబ్బు, బంగారం బయటపడటం మరోసారి చర్చనీయాంశమైంది.

# విద్యార్థులకు మంచి ఆరోగ్య అలవాట్లపై అవగాహన కల్పించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**సమయజ్యోతి న్యూస్ ఆదిలాబాద్ :**

ఆదిలాబాద్ జిల్లా,ఇచ్చోడ మండలంలోని ముక్రా బి గ్రామం ఎంపీయుపీఎస్ పాఠశాలలో శుక్రవారం ఆరోగ్య పాఠశాల కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు మంచి ఆరోగ్య అలవాట్ల పై అవగాహన కల్పించారు.కార్యక్రమంలో ఆరోగ్య విద్యపై మొత్తం ఆరు ప్రధాన అంశాలపై అవగాహన కల్పించారు.విద్యార్థులు తాము తయారు చేసిన స్క్రిప్ట్ల ద్వారా నాటక రూపంలో ఆరోగ్య పరిరక్షణ,శుభ్రత,పోషకాహారం,వ్యాయామం,మానసిక ఆరోగ్యం,అత్యవసర వైద్య సహాయం వంటి అంశాలపై విద్యార్థులకు,గ్రామస్తులకు చైతన్యం కలిగించారు.అంతేకాకుండా,విద్యార్థులు ప్రదర్శించిన సిపిఆర్ (కార్డియోపుల్మనరీ రెస్యూసైటేషన్) టెక్నిక్ డెమో ప్రాముఖ్యత,ఆకస్మికంగా గుండె ఆగిన వ్యక్తికి ప్రాథమిక చికిత్సగా ఉపయోగపడే ఈ టెక్నిక్ ను వైద్యాధికారులు నైపుణ్యంతో ప్రదర్శించారు.జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాల ద్వారా చిన్న వయస్సులోనే ఆరోగ్యంపై అవగాహన పెరుగుతుందన్నారు.విద్యార్థుల పాత్ర సమాజ అభివృద్ధికి ఎంతో ముఖ్యమని,స్కూల్ స్థాయిలోనే ప్రాథమిక వైద్య నైపుణ్యాలను నేర్పించడం మంచి ఆరంభం అని అన్నారు.ఈ కార్యక్రమంలో సీఈఓ జితెందర్ రెడ్డి,జిల్లా వైద్యాధికారి నరేందర్ రాథోడ్,తహసీల్దార్ సత్యనారాయణ,ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు, విద్యార్థులు,పాఠశాల సిబ్బంది,గ్రామ పెద్దలు,తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకొని పోటీ పరీక్షల్లో రాణించాలి: కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**



విద్యార్థులు శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకొని పోటీ పరీక్షల్లో రాణించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, విద్యార్థులకు సూచించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం దుమాల లోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ నందు ఆన్ అకాడమీ పేరు తో జే.ఈ.ఈ మెయిన్స్, నీట్ పోటీ పరీక్షలకు ఆన్లైన్ కోచింగ్ తరగతులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝ శుక్రవారం ప్రారంభించారు. విద్యార్థులు ప్రతి రోజూ 2 గంటల పాటు ఆన్ లైన్ కోచింగ్ తరగతుల్లో శిక్షణ తీసుకొని పోటి పరీక్షలకు సన్నద్ధం కావాలని అన్నారు. మనకు ఉన్న సందేహాలను నివృత్తి చేసుకునే అవకాశం కూడా ఉందని అన్నారు. పిల్లల ఆంగ్ల భాష స్కిల్ పెంచేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. 10వ తరగతి తరువాత విద్యార్థులకు మెడికల్ సైడ్ ఆసక్తి ఉంటే నీట్ శిక్షణ, ఇంజనీరింగ్ ఆసక్తి ఉన్న విద్యార్థులకు జేఈఈ ప్రవేశ పరీక్ష రాసేందుకు అవసరమైన శిక్షణ అందించాలని కలెక్టర్ తెలిపారు. గతంలో జిల్లాలోని 13 కేజీబీవీ రెసిడెన్షియల్ పాఠశాలల్లో ఆన్ అకాడమీ పేరు తో నీట్, జేఈఈ ప్రవేశ పరీక్షలకు శిక్షణ తరగతులను ప్రారంభించి దిగ్విజయంగా నిర్వహిస్తున్నామని అన్నారు. ప్రస్తుతం జిల్లాలోని మిగిలిన 26 రెసిడెన్షియల్ పాఠశాలలో శిక్షణ ప్రారంభిస్తున్నామని అన్నారు. 8 నుంచి 12వ తరగతుల విద్యార్థుల ఈ అవకాశాన్ని వినియోగించుకుని రెగ్యులర్ అకాడమిక్ తోపాటు అదనంగా నేర్చుకోవాలని, ఈ తరగతుల వల్ల భవిష్యత్తులో పోటీ పరీక్షలకు చాలా ఉపయోగంగా ఉంటుందని కలెక్టర్ సూచించారు.అనంతరం పాఠశాలలోని వంట గది, డైనింగ్ హాల్, స్టాక్ రూమ్ లను పరిశీలించారు. స్టాక్ రిజిస్టర్ తనిఖీ చేసి అధికారులకు పలు సూచనలు చేశారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని, పాఠశాల పరిసరాలు ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ పర్యటనలో కలెక్టర్ వెంట డి.డబ్ల్యు.ఓ లక్ష్మీరాజం, పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు , సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# పురుగుల మందు తాగి ఒకరి మృతి

**సమయజ్యోతి న్యూస్ జూలై 25 బజార్ హత్నూర్**



బజార్ హత్నూర్ మండలం లోని దేగమ గ్రామనికి చెందిన తీగల నిఖిల్ పురుగుల మందు తాగి బలవన్మరణనికి పాల్పడ్డాడు పోలీసులు వివరాల ప్రకారం దేగమ కు చెందిన తీగల నిఖిల్ 21 గత ఆది వారం పురుగుల మందు తాగాడు గమనించిన స్థానికులు రిమ్స్ ఆసుపత్రిలో తరలించగా చికిత్స పొందుతూ గురువారం రాత్రి మృతి చెందినాడు కుటుంబ సభ్యులు పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు బజార్ హత్నూర్ ఎస్ ఐ సంజయ్ కుమార్ తెలిపారు

# గంజాయి కేసులో ఇద్దరు నిందుతుల అరెస్ట్, రిమాండ్ కి తరలింపు.

## 109 గ్రాముల గంజాయి,రెండు మొబైల్ ఫోన్స్ స్వాధీనం.

**సమయజ్యోతి న్యూస్ సిరిసిల్ల ప్రతినిధి.**

ఈసందర్భంగాసి.ఐమొగిలిమాట్లాడుతూ...ముస్తాబద్ మండలం గూడెం గ్రామానికి చెందిన సూర అజయ్, సుర ప్రదీప్ గూడెం గ్రామం అను ఇద్దరు వ్యక్తులు గంజాయికి అలవాటు పడిన వారికి ఎక్కువ ధరలకు అమ్ముతూ వాటితో జల్సాలు చేస్తుండేవారు.గూడెం గ్రామంలోని పెద్దమ్మ దేవాలయం దగ్గర ఒక ఇద్దరు వ్యక్తులు నిషేధిత గంజాయి అమ్ముతున్నారనే సమాచారం మేరకు ముస్తాబద్ ఎస్.ఐ గణేష్ ఆధ్వర్యంలో అక్కడికి వెళ్లగా అనుమానాస్పదంగా కనిపిస్తున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని తనిఖీ చేయగా వారి వద్ద 109గ్రాముల గంజాయి ఉండగా అట్టి నిషేధిత గంజాయిని స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసి ఈ రోజు రిమాండ్ కు తరలించడం జరిగిందని సి.ఐ మొగిలి తెలిపారు.అక్రమంగా గంజాయి సేవించిన, క్రయవిక్రయాలు జరిపిన,కఠిన చర్యలు తప్పవని ఈసందర్భంగా హెచ్చరించారు.యువత డ్రగ్స్ భారినపడి బంగారు భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని గంజాయి రహిత జిల్లాగా మార్చడానికి జిల్లాలో స్పెషల్ డ్రైవ్ లు ,నార్కోటిక్ జగిలాలతో తనిఖీలు నిర్వహిస్తూ అక్రమ గంజాయి రవాణాపై జిల్లా పోలీసులు ప్రత్యేక దృష్టి సారించి ఉక్కుపాదం మోపుతున్నారని తెలిపారు.జిల్లాలో గంజాయికి సంబంధించిన సమాచారం సబంధిత పోలీస్ వారికి సమాచారం అందించి గంజాయి రహిత జిల్లాగా మర్చడంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని కోరారు.



# నేడు అమరచింత కు బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు రాక.

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి అమరచింత వనపర్తి జిల్లా.**



కార్గిల్ విజయ్ దివాస్ విజయోత్సవం సందర్భంగా శనివారం అమరచింత పట్టణానికి తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు యన్ రామ చంద్రా రావు విచేయచున్నారని బిజెపి మండల అధ్యక్షురాలు డాక్టర్ మంగలావణ్య, మాజీ ఎంపీటీసి మెర్వ రాజు, మాజీ పట్టణ అధ్యక్షుడు క్యామ భాస్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్. రామచందర్ రావు బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు సాయంత్రం 7: 30 నుండి 8,30 ప్రాంతం లో స్థానిక బీజేపీ జెండా కట్ట దగ్గర కార్గిల్ లో వీరమరణం పొందిన జవాన్లు కి శ్రద్ధాంజలి ఘటిస్తూ రిటైర్డ్ సైనికులకు, ప్రస్తుతం సైన్యంలో పని చేస్తున్న వీర సైనికులకు ఎన్. రాంచందర్ రావు సన్మానం చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమానికి బీజేపీ పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

# ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక, మట్టి అందించాలి

## కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు ఇసుక, మట్టి అందించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండల కేంద్రం, ఎల్లారెడ్డిపేట మండలం దుమాల తురకాశీపల్లిలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను కలెక్టర్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో లబ్ధిదారులు తమ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు మట్టి సమస్య ఉన్నదని కలెక్టర్ దృష్టికీ తీసుకెళ్లారు.ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు అవసరమైన ఇసుక, మట్టి కోసం సంబంధిత పంచాయతీ కార్యదర్శులు ఆయా మండలాల తహసీల్దార్ల దృష్టికీ తీసుకెళ్లాలని సూచించారు. లబ్ధిదారులకు ఇబ్బంది కాకుండా చూడాలని ఆదేశించారు. ఎంపీడీఓలు నిత్యం పర్యవేక్షణ చేయాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు నిర్ణీత గడువులోగా నిర్మించుకోవాలని, ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.



# ఆర్థిక వృద్ధి సాధించాలి... ఆదర్శంగా నిలవాలి:

## కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

ఇందిరా మహిళా శక్తి కింద మహిళా సంఘాల సభ్యులు ఏర్పాటు చేసుకున్న స్వయం ఉపాధి యూనిట్లతో ఆర్థిక వృద్ధి సాధించాలని, మిగతా వారికి ఆదర్శంగా నిలవాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆకాంక్షించారు. ఇందిరా మహిళా శక్తి కింద రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండలం వన్ పల్లి గ్రామంలోని శ్రీ వర్షిని గ్రామైక్య మహిళా సమాఖ్య ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన ఎరువులు, విత్తనాలు, పురుగు మందుల విక్రయ దుకాణాన్ని కలెక్టర్ శుక్రవారం ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం మేరకు ఇందిరా మహిళ శక్తి కింద జిల్లాలోని మహిళా సంఘాలకు ఇప్పటికే క్యాంటీన్లు, డైరీ యూనిట్, కోడి పిల్లల పెంపకం, ఆర్టీసీ బస్సులు ఇతర స్వయం ఉపాధి యూనిట్లను అంద జేస్తున్నామని తెలిపారు. త్వరలో ఇందిరా మహిళా శక్తి జిల్లాలోని మహిళా సంఘాల సభ్యులకు రైస్ మిల్లులు, పెట్రోల్ బంక్, సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. జిల్లాలో మొత్తం 23 దుకాణాలు మహిళా సంఘాల ఆధ్వర్యలో ఏర్పాటు చేయనున్నామని, ఇప్పటికే పలు దుకాణాలు ప్రారంభించామని వివరించారు.రైతులు తమ పరిధిలోని మహిళా సంఘాల ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఎరువులు, పురుగు మందుల దుకాణాల్లో ఎరువులు విత్తనాలు, పురుగు మందులు కొనుగోలు చేసి మద్దతు పలకాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని కలెక్టర్ స్పష్టం చేశారు. కార్యక్రమంలో డీఆర్డీఓ శేషాద్రి, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, మార్కెట్ కమిటీ చైర్మన్, స్థానిక నాయకులు, మహిళా సంఘాల సభ్యులు రైతులు ప్రజలు పాల్గొన్నారు.



# బీ సీ హాస్టల్ లో డా నవీన్ రెడ్డి ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపు

**సమయజ్యోతి న్యూస్ జూలై 25 బజార్ హత్నూర్ బోథ్**

బోథ్ మండల కేంద్రంలొని బీసీ బాలుర హాస్టల్ లో సోనాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డా నవీన్ రెడ్డి ఆధ్వర్యం లో మెడికల్ క్యాంప్ నిర్వహించి విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేయడం జరిగింది మరియు సీజనల్ వ్యాధుల గురించి వ్యక్తిగత మరియు పరిసరాల పరిశుభ్రత గురించి అవగాహన కల్పించడం జరిగింది, మరియు వంటగదిని స్టోర్ రూమ్ హాస్టల్లో శానిటేషన్ నీ పరిశీలించడం జరిగింది ఈ కార్యక్రమంలో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ ఫర్వీజ్ , సూపర్వైజర్ కవిత, ఎం ఎల్ హెచ్ పి అనూష , ఎ ఎన్ ఎం సుమంగళ ,స్నేహ హెల్త్ అసిస్టెంట్ గోవర్ధన్, ఆశా కార్యకర్త శోభ పాల్గొన్నారు




# వైద్య సేవలు ఎలా అందుతున్నాయి?

## ప్రజలను ఆరా తీసిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్లపల్లిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్, సిబ్బంది అందిస్తున్న వైద్య సేవలపై ప్రజలను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆరా తీశారు.ఈ కేంద్రాన్ని కలెక్టర్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిబ్బంది, ఓపీ రిజిస్టర్, మందులు, వైద్యం అందించే గదులను పరిశీలించారు. పీ హెచ్ సీ ద్వారా నిత్యం ఎందరికి వైద్యం అందిస్తున్నారో డాక్టర్ నుంచి వివరాలు తెలుసుకున్నారు. దవాఖానకు వైద్య చికిత్స కోసం వచ్చిన ప్రజలతో కలెక్టర్ మాట్లాడారు. వారి ఆరోగ్య సమస్యల పై ఆరా తీశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే ప్రజలకు వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉంటూ, మెరుగైన వైద్య సేవలను అందించాలని సూచించారు. సీజనల్ వ్యాధులు పొంచి ఉన్న నేపథ్యంలో ప్రజలకు వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కల్పించాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి గత నవంబర్ నెలలో శంకుస్థాపన చేసిన పనులు ఇంకా మొదలు పెట్టకపోవడం పై ఆర్ అండ్ బీ డీఈ కి ఫోన్ చేసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. వెంటనే పనులు ప్రారంభించాలని కలెక్టర్ ఆదేశించారు.



GST NO: 36ACPPF9587L2ZM TELTEL/2013/5332
సమయజ్యోతి
ప్రతీ అక్షరం - ప్రజలకోసం
తెలుగు దిన పత్రిక

## సంపాదకీయం

# సమస్యలపై చర్చించే చిత్తశుద్ధి ఏదీ !

పార్లమెంటులో సమస్యపై ఎలా చర్చించాలన్న వ్యూహం కనబడడం లేదు. తాము వాయిదా తీర్మానాలు ఇస్తే చర్చ జరగాల్సిందే అన్న ధోరణిలో విపక్షలు ఉన్నాయి. పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో ఇది కుదరదు. వాయిదా తీర్మానాలు లేకున్నా అసవరమైన సందర్భాల్లో రూల్ పొజిషన్‌ను బట్టి సమస్యలపై చర్చకు అవకాశం ఉంది. దీనిని ఉపయోగించుకోవడంలో విపక్షాలు విఫలం అవుతున్నాయి. ఎందుకంటే ఐదురోజులుగా పార్లమెంట్ ఎలాంటి కార్యలాపాలు లేకుండా సాగుతోంది. అనేక అంశాలు చర్చించాల్సి ఉంది. వారు కోరుకుంటునన బీహార్ ఓటరల్ జాబితాయే గాకుండా అనేక అంశాలు ఉన్నాయి. వాటిని ఎలా చర్చించాలో ప్రణాళిక లేకుండా పోతోంది. తమ గొంతు నొక్కుతున్నారని విపక్షనేత రాహుల్ చెప్పడం సిగ్గుచేటు.రూల్ ప్రకారం పోతే ప్రభుత్వమే దిగివస్తుంది. చచ్చినట్లు అంశం ఏదైనా చర్చిస్తారు. సమాధానం ఇస్తారు. అలా చేయడంలో విపక్ష పార్టీలో విఫలం అవుతున్నాయి. కేవలం వాయిదా తీర్మానాలు ఇవ్వడం, సభను అడ్డుకోవడం, బయటకు వచ్చి మీడియాతో మాట్లాడడం మాత్రమే చేస్తున్నారు. నిజానికి జాతీయ జలవిధానం, నదుల అనుసంధానం, రైతుల సమస్యలు చర్చించడానికి సమయం కావాలి. వీటిని ఎజెండగా చేసుకోవాలి. రైతుల సమస్యలను పట్టించుకునే దిశగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కీలక నిర్ణయాలు తీసుకోవాలి. ఏటా ఒక విధానంగా గాకుండా, రుణ మాఫీలు అవసరం లేని విధంగా రైతులు స్వయం సమృద్ధిగా ఎదిగేలా చేయాలి. విత్తనాలు, పురుగు మందుల వ్యాపారస్థులు నకిలీలతో రైతులను నిలువునా ముంచుతున్నారు. అధికారులు చోద్యం చూస్తున్నారు. బ్యాంకు అధికారులు, ఏజెంట్లు కలిసి రైతులకిచ్చే ఋణాలలో కోత పెడుతున్నారు. అడ్తిదారులు, కమిషన్ ఏజెంట్లు, మార్కెట్ అధికారులు, అంతిమంగా అందరూ రైతులను ముంచడానికే సిద్దంగా ఉంటున్నారు. రైతుల సమస్యలు రాజకీయ పక్షాలకు ప్రచార కార్యక్రమంగానే మిగిలిపోయాయి. పాలకపక్షం అయినా, ప్రతిపక్షం అయినా రైతుల సమస్యలను పరిష్కరిం చడానికి చిత్తశుద్ధితో ఆలోచించడం లేదు. గిట్టుబాటు ధరలు లేక వచ్చిన ఆదాయం కూలీల ఖర్చుకు సరిపోతుంది. లక్షలాది మంది రైతులు వర్షాలు కురిసి కాలం కలసివచ్చినా ధరలు రాక నష్టపోతున్నారు. వీటికితోడు భారీ వర్షాలు దేశాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. వర్షాల ద్వారా మనం పాఠాలు నేర్చుకోవాలి. వరదలను నివారించి, నీటిని నిల్వ చేసుకునే పద్దతలను అవలంబించాలి. దేశవ్యాప్తంగా కురుస్తున్న వర్షాలకు వాగులు వంకలు పొంగుతున్నాయి. జలాశయాలు నిండుకుండల్లా మారాయి. ప్రాజెక్టుల నుంచి నీరు విడుదల చేయడంతో మళ్లీ సముద్రంలోకి నీరు చేరు తోంది. ముందస్తు ప్రణాళికలు లేకపోవడంతో దేశంలో నీటి యాజమాన్యం సరిగా లేదని ఏటా కురుస్తున్న వర్షాలు స్పష్టం చేస్తున్నాయి. దీనికితోడు అనేక జలాశయాల్లో పూడిక పేరుకుని పోతోంది. ఏటేటా వర్షాలతో ఒండ్రు చేరుతోందని నిపుణులు చెబుతున్నారు. ఉత్తరాదిలో అనేక నదులు ఉప్పొంగాయి. చివరకు మళ్లీ నీరు సముద్రానికి చేరింది. తాజాగా కూడా అలాంటి పరిస్థితిని చూస్తున్నాం. ఇప్పటికైనా పాలకులు జాతీయ జలవిధానం రూపొందించాల్సి ఉంది. పార్లమెంటులో ఇలాంటి సమస్యలు చర్చకు రావడం లేదు. ఎంతసేపు ఓటు బ్యాంక్ రాజకీయాలు తప్ప సమస్యలపై ఎంపిలకు అవగాహన లేకుండా పోతోంది. అలాగే వర్షాలతో నష్టపోయిన రైతులకు అండగా నిలిచి వారిని ఆదుకునే ప్రయత్నం చేయాలి. వ్యవసాయం పై కూడా జీతాయ విధానంతో ముందుకు సాగాలి. వ్యవసాయాన్ని లాభసాటి చేసేలా, దిగుబడులు తగ్గించుకుని మన రైతులను ప్రోత్సహిచేలా చూసుకోవాలి. వివిధ రాష్ట్రాల్లో చెరువులను మింగిన పాపానికి ఇటీవల కురిసిన వర్షాలకు నగరాలు, పట్టణాలు, గ్రామాలు నీట మునిగాయి. ఇదంతా పాలకుల పాపం కాక మరోటి కాదు. ఈ క్రమంలో గొలుసుకట్టు చెరువులను రక్షించు కోవాలి. పెరుగుతున్న జనాభాను దృష్టిలో పెట్టుకుని కనీసం ఇప్పటి నుంచయినా నీటి అవసరాలను గుర్తించి పొదుపు చేయడం అలవాటు చేసుకో వాలి. వ్యవసాయ ఉత్పత్తులను పెంచి విదేశాలకు ఎగుమతులు చేసే విధంగా సన్నద్ధం కావాలి. ఆర్థికమాంద్యం ముంచుకొస్తున్న వేళ కేంద్రం ఇప్పటి నుంచే చర్యలు తీసుకోవాలి. వ్యవసాయ రంగం పురోగమిస్తే, ధాన్యం దిగుబడులు తగ్గితే తప్ప భారత ఆర్థికరంగం పురోగ మించదు. ఇప్పటికే వరిధాన్యం ఇబ్బడిముబ్బడిగా పండించడం వల్ల గోదాముల్లో మగ్గి పోతోంది. వాటిని వాడుకునే విధంగా కార్యక్రమాలు అమలు చేసుకోవాలి. అదేపనిగా వరి పండించకుండా ఇతర పంటలపైనా ప్రోత్సాహం కల్పించాలి. ఆధునిక వ్యవసాయం దిశగా పురోగమించాలి. నిరుద్యోగం పెరిగడంతో.. ప్రజలు ఉపాధి కోసం ఎదురు చూస్తున్నారు. వారిని వ్యవసాయం వైపు మళ్లించేలా పథకాలు చేపట్టాలి. తక్షణ ఉపాధికి ఇదొక్కటే ప్రత్యామ్నాయం కాగలదు. దీంతో ఆహార ఉత్పత్తులు కూడా పెరగ గలవు. కరువులు వచ్చినా, అధికంగా వర్షాలు కురిసినా రైతుల దుర్భర పరిస్థితులలో ఎలాంటి మార్పూ కనిపించడం లేదు. మరోవైపు ప్రతి సంవత్సరం వేలాది మంది రైతులు పట్టణాలకు వలస వెళ్ళి దినసరి కూలీలుగా మారుతున్నారు. ప్రధానంగా అనేకరకాల పప్పు ధాన్యాలు, వంట నూనెల దిగుమతులను పూర్తిగా నిషేధించుకుని, దేశీయంగా పండించుకునేలా వ్యవసాయాన్ని ప్రోత్సహించాలి. రైతులనే ప్రోత్సహించి పంటలనే కాపాడుకునేలా రైతాంగ విధానాలపై చర్చ చేయాలి. రైతులకి మేలు చేస్తానన్న ప్రభుత్వాల ప్రకటనలు ఆచరణలోకి రావడం లేదు. అంతెందుకు రైతులకు గిట్టుబాటును మించి ధరలు దక్కేలా చేస్తామన్న ప్రధాని మోడీ వాగ్దానాన్ని నెరవేర్చగలగాలి. వ్యవసాయ ఉత్పత్తి వ్యయాలు అనేక రెట్లు పెరిగిపోవడంతో పాటు విత్తనాల దగ్గర నుంచి నకిలీలు రైతులను కుంగదీస్తున్నాయి. ఈ విధానాలనే పార్లమెంటులో చర్చించడం లేదు. రాజకీయ పార్టీల ప్రాధాన్యాలు మారాలి. ప్రజల సమస్యలను ఎంచుకున ముందకు సాగితేనే మంచిది.

## విజృంభిస్తున్న సీజనల్ వ్యాధుల పట్ల

# అప్రమత్తత అవసరం.




ప్రత్యేకం

రాష్ట్ర వ్యాప్తంగా వర్షాలు దంచి కొడుతూ వున్నాయి.అల్ప పీడనం ఏర్పడి తెలుగు రాష్ట్రాలలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. వర్షాకాలం లో అపరిశు భ్రతకు ఏమాత్రం తావు ఇచ్చిన మనం మలేరియా, టైఫాయిడ్,జ్వరం డెంగ్యూ, చికెన్ గున్యా వంటి ప్రాణంతకర వ్యాధుల బారినపడటం జరుగుతోంది.,ఇక మనమంతా వ్యక్తిగత పరిశుభ్రత పాటించడంతో పాటు మన ఇంటిని, మన ఇంటి పరిసరాలను సైతం అత్యంత శు భ్రంగా పెట్టుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా వుంది. ఎందుకంటే మనం ఈ వర్షాకాలంలో ఏమాత్రం అపరిశుభ్రతకు తావు ఇచ్చిన, మన ఇంటి ఆవరణలోని గుంతలలోను, మనం తీసి పారేసిన వస్తువుల లోను మురికినీరు నిల్వ ఉండేందుకు ఏమాత్రం అవకాశం ఇచ్చినా అవి దోమలకు నివాసాలుగా మారడం తో పాటు అవి మన ఇంటిలో తిష్టవేసి తద్వారా డెంగ్యూ, మలేరియా,చికెన్ గున్యా, డయేరియా వంటి వ్యాధులు మనపై దాడి చేసి మన రోగ నిరోధక వ్యవస్థ ను అత్యంత దారుణంగా తీసేందుకు ఎక్కువగా అవకాశం ఉంటుంది.ముఖ్యంగా దోమ కాటు వల్ల ప్రబలే డెంగ్యూ వ్యాధి అత్యంత ప్రమాదకరమైనది, ఇది మనకు పొరపాటున సోకితే మాత్రం మనకు తీవ్ర తల నొప్పులు, కండరాల, కీళ్ల నొప్పులు రావడం తో పాటు, విరోచనాలు, వాంతులు, చర్మం పై దురదలు వంటివి ఏర్పడి ఒక్కొక్కసారి ఆ వ్యాదికి సకాలం లో చికిత్స తీసుకోకపోతే అది మనకు ప్రాణా%శీ%తకరంగా సైతం మారే ప్రమాదం పొంచి వుంది. ముఖ్యంగా ఈ సీజనల్ వ్యాధులు మన ఇంటిలోని చిన్నారులపై ఎక్కువగా ప్రభావం చూపి వారి ఆరోగ్యం పై తీవ్ర ప్రభావం చుపుతూ ఉంటాయి. అదేవిధంగా మన ఆరోగ్యాన్ని అస్తవ్యస్థం, అదొగతిపాలు చేసే ఈ సీజనల్ వ్యాధులు మన దరి చేరకుండా ఉండాలంటే ఎప్పటికప్పుడు మన చేతులను శు భ్రం చేసుకుంటూ, మన ఇంటి లోకి దోమలు ప్రవేశించడానికి వీలులేకుండా దోమ తెరలు, జెట్ వంటివి వాడుకుంటూ తగు జాగ్రత్తలు పాటిస్తే అది మనకు, మన కుటుంబసభ్యుల ఆరోగ్య పరిరక్షణకు ఎంతగానో తోడ్పడు తుంది. ఏదిఏమైనా ' ఆరోగ్యమే మహాభాగ్యం మన ఆరోగ్యాన్ని మరో పదికాలాల పాటు కాపాడుకోవాలంటే మాత్రం ఈ వర్షాకాలం లో ప్రబలే సీజనల్ వ్యాధులు మన దరి చేరకుండా అత్యంత అప్రమత్తంగా మసలుకోవడం మన ఇంటికి, వంటికి మంచిది. ఏమైనా ఈ వర్షాకాలం లో మన ఆరోగ్యం పట్ల ఏమాత్రం అశ్రద్ధ, నిర్లక్ష్యం కనబరచిన సీజనల్ వ్యాధులు చుట్టూముట్టి మనల్ని ఆసుపత్రుల పాలుచేయడం తో పాటు వేలాది రూపాయలు ఖర్చు అయిపోయి ఆర్థికంగా సైతం మనం చితికిపోయే ప్రమాదం పొంచి వుంది. కాబట్టి మనమంతా పరిశు భ్రత పాటించి మనతో పాటు మన కుటుంబసభ్యుల ఆరోగ్య పరిరక్షణకు పాటుపడదాం. మన విలువైన ప్రాణాలను కాపాడుకుందాం.వేడి చేసిన,కాచి చల్లార్చిన నీటిని అధికంగా తాగుదాము,వేడి వేడి అన్నం,కూరలను ఆరగించి,రోడ్ల మీద అమ్మే తినుబండారాలను తినకుండా ఉండడం వల్ల అనేక రోగాలకు దూరంగా ఉండవచ్చు.

కామిడి సతీష్ రెడ్డి జయశంకర్ భూపాలపల్లి జిల్లా 9848445134
తెలంగాణా సామాజిక రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు.

# టియుడబ్ల్యూజె (ఐజేయు) సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్న జిల్లా కార్యవర్గ

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి మందమర్రి**



టియుడబ్ల్యూజె (ఐజేయు) జిల్లా కార్యవర్గ సమావేశం పట్టణ సింగరేణి సిఇఆర్ క్లబ్ లో జిల్లా కమిటీ సమావేశంలో మెజారిటీ సభ్యుల ప్రతిపాదనల మేరకు నిర్ణయాలు, సభ్యత్వ నమోదు, జిల్లా కలెక్టర్ పాత్రికేయులందరినీ టార్గెట్ చేయడం, మన యూనియన్ ను కొంతమంది టార్గెట్ చేస్తూ సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేయడం వంటి వాటిపై జిల్లా కమిటీ చర్చించడం జరిగింది. సమావేశ అనంతరం యూనియన్ అధ్యక్షుడు దేగ సత్యం, ప్రధాన కార్యదర్శి పింగళి సంపత్ రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు ప్రకాష్ రెడ్డి లు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ పాత్రికేయులందరినీ టార్గెట్ చేస్తూ వాస్తవాలకు విరుద్ధంగా వార్త కథనాలు అందిస్తున్నారు కొంతమంది డబ్బులు వసూళ్లకు పాల్పడుతున్నారని ఆరోపణలు చేస్తు ప్రకటన విడుదల చేశారు. దీనిని టీయూడబ్ల్యూజే యూనియన్ తీవ్రంగా ఖండిస్తుందని ఈ అంశాన్ని వచ్చే సోమ, మంగళ, బుధవారాలలో ఏదో ఒక రోజు జిల్లా కలెక్టర్ ను జిల్లా యూనియన్ కార్యవర్గ బృందం, జిల్లా వివిధ పత్రికలు, మీడియా జిల్లా ప్రతినిధుల బృందం నేరుగా కలవాలని నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. కొంతమంది మన యూనియన్ ను టార్గెట్ చేస్తూ సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేస్తున్నారు ఇలాంటి వాటిని మన యూనియన్ వివిధ మండలాలలో ఉన్న ప్రతినిధుల బృందం తీవ్రంగా ఖండించాలన్నారు. ఇకనుండి మన యూనియన్ ను కానీ అలాగే మన నాయకత్వాన్ని కానీ ఎవరైనా సోషల్ మీడియాలో విమర్శలు చేస్తే ఉమ్మడిగా ఎదుర్కోవాలని ఎవరైనా విమర్శలు చేస్తే వారికి వెంటనే రియాక్షన్ కౌంటర్ ఇవ్వాలన్నారు. అలాగే చాలామంది అనర్హులు పత్రికలలో పనిచేస్తున్నామని, యూట్యూబ్ ఛానల్ కు పని చేస్తున్నమని, కొంత మంది వారి, వారి వివిధ వాహనాలపై ప్రెస్ స్టిక్కర్స్ అంటించుకుని అసలైన పాత్రికేయులకు అవమానిస్తున్నారని ఈ విషయం పై సిపి, డిసిపి ల దృష్టికి తీసుకువెళ్లి అసలైన మీడియా ప్రతినిధులకు పోలీస్ ప్రెస్ స్టిక్కర్లు అందజేసే విధంగా చొరవ తీసుకుంటామని ఈ సమావేశంలో నిర్ణయించడం జరిగిందని అన్నారు. ఈ సమావేశంలో టియుడబ్ల్యూజె కోశాధికారి వంశీ, ఉపాధ్యక్షులు సురేష్ చౌదరి, మద్దెల సంజీవ్, టి రవిరాజ్, చిలివేరి నర్సయ్య, కొండు శ్రీనివాస్, బిరుదుల దేవరాజ్, కలువల శ్రీనివాస్, ఆర్ రమేష్, దెబ్బటి తిరుపతి, ఉదయ్ కుమార్, సత్యం, శ్రీనివాస్, రాజేష్ ఉన్నారు.

## కాంగ్రెస్ ఓబీసీ నేతల సమావేశం..

# రాహుల్ దిశా నిర్దేశం

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి నిజామాబాద్ బ్యూరో**

ఢిల్లీ లోని తాల్కటోర స్టేడియంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఓబీసీ నేతల సమావేశం జరిగింది. రాహుల్ గాంధీ అణగారిన వర్గాల సామాజిక, విద్యా, ఆర్థిక అభ్యున్నతి కోసం అవశ్యకత, బలమైన శక్తివంతమైన ఓబీసీ ఉద్యమం పై దిశా నిర్దేశం చేశారు. సమావేశంలో పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఏండీసీ చైర్మన్ ఈరవత్రి అనిల్, బీసీ మంత్రులు, బీసీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, రాష్ట్ర కాంగ్రెస్ ఓబీసీ నాయకులు పాల్గొన్నారు.



# త్వరలో నిర్వహించు మెగా జాబ్ మేళా పై ముందస్తు సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**సమయజ్యోతి న్యూస్ ఆదిలాబాద్ :**

తెలంగాణ ప్రభుత్వ టాస్క్ ఆర్గనైజేషన్ టాస్క్ స్టేట్ ఆర్గనైజేషన్ ప్రదీప్ కుమార్,ఆధ్వర్యంలో నిర్వహించనున్న మెగా జాబ్ మేళా కార్యక్రమానికి సంబంధించి జిల్లా కలెక్టర్ రాజర్షి షా శు క్రవారం తన ఛాంబర్ లో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం ఆధ్వర్యంలో అతి త్వరలో జరగనున్న జాబ్ మేళా ద్వారా దాదాపు 20 ఐటీ,నాన్ - ఐటీ కంపెనీలు వివిధ రంగాలలో ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు పేర్కొన్నారు.ఎస్ఎస్సీ నుండి పీజీ వరకూ అర్హత కలిగిన యువతకు టెక్నికల్,నాన్ టెక్నికల్ రంగాల్లో ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయని తెలిపారు.అభ్యర్థుల భాగస్వామ్యాన్ని పెంచేందుకు సంబంధిత అధికారులు,డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్స్,ఇతర సంస్థల ప్రతినిధులు కృషి చేయాలని ఆయన సూచించారు.ఆసక్తి గల అభ్యర్థులను ప్రోత్సహించి జాబ్ మేళాలో భాగస్వామ్యం కల్పించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ అధికారి పద్మభూషణ్ రావు,సీఈఓ జితేందర్ రెడ్డి,డిఆర్డిఓ ప్రతినిధి రవీందర్,ఉమ్మడి జిల్లా మేనేజర్ సాయి కుమార్,డీపీవో రమేష్,మున్సిపల్ కమిషనర్ సీవీయన్ రాజు,డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్స్ తదితరులు పాల్గొన్నారు.



# పోలీస్ జాగిలాలకునుతంగా నిర్మించిన గదులను ప్రారంభించిన జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే. ఐపీఎస్

## నేరాల నియంత్రణలో,నిందుతులను పట్టుకోవడంలో పోలీస్ జగిలాలు పాత్ర కీలకం

**సమయజ్యోతి న్యూస్ సిరిసిల్ల ప్రతినిధి.**

పోలీస్ జగిలాలు నేర పరిశోధన,భద్రతా చర్యలు,మాదకద్రవ్యాల నియంత్రణ,విపత్తు పరిస్థితుల్లో కీలక పాత్ర పోషిస్తున్నాయిని, శిక్షణా సామర్థ్యం వల్ల విభిన్న ఆపరేషన్లలో వీటిని వినియోగిస్తు న్నామని ఎస్పీ గారు తెలిపారు.పోలీస్ జగిలాల సంరక్షణలో భాగంగా సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్ ఆవరణలో వాటి కోసం నూతనంగా నిర్మించిన గదులను ప్రారంభించారు. ఈ సందర్భం గా ఎస్పీ మాట్లాడుతూ.. విశ్వాసానికి మారు పేరుగా నిలిచే జాగిలాలు పోలీస్ శాఖకు నేర పరిశోధనలో కీలకంగా మారుతున్నాయిని హత్యలు, దోపిడీలు, దొంగతనాలు జగిన సమయంలో నిందితులను పట్టించడం,సంఘవిద్రోహులు అమర్చే పేలుడు పదార్థాలను గుర్తించి భారీ ప్రాణ,ఆస్తి నష్టం నివారించడంలో పోలీసు జాగిలాలు అత్యంత కీలక పాత్రను పోషిస్తున్నాయిని అన్నారు. మాదకద్రవ్యాలు , బాంబులు , మరియు ఇతర అనుమానాస్పద వస్తువులను గుర్తించడంలో ఇవి చాలా ఉపయోగకరంగా ఉంటాయిని జిల్లాలో అనేక కేసులను ఛేదించడంలో మరియు ఆధారాల సేకరణలో వీటి పనితీరు ప్రశంసనీయమైనది అని అన్నారు. పోలీస్ జగిలాలకు అధునాతన శిక్షణ,వైద్య సంరక్షణ,మరియు తగిన సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. ప్రస్తుతం జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నాలుగు జగిలాలు ఉన్నాయని, వీటి నిర్వహణ కోసం ప్రత్యేక శిక్షణ పొందిన హ్యాండ్లర్స్ ఉన్నారని వెల్లడించారు.ఎస్పీ వెంట వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి, సిరిసిల్ల డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి,సి.ఐ లు కృష్ణ, మొగిలి, నటేష్,ఆర్.ఐ లు రమేష్,యాదగిరి,ఎస్.ఐ లు,ఆర్.ఎస్.ఐ లు, డాగ్స్ హ్యాండ్లర్స్ కార్తీక్,సురేష్, శ్రీనివాస్, కిరణ్,సిబ్బంది పాల్గొన్నారు.



# కేంద్ర మంత్రులను కలిసిన ఎం పి గోడం నగేష్ పెండింగ్ పనులకు నిధులు మంజూరు చేయాలని వినతి

**సమయజ్యోతి న్యూస్ జూలై 25 బజార్ హత్నూర్**

డిల్లీ లో పెట్రోలియం, సహజవాయువు విభాగ మంత్రి హరదీప్ సింగ్, రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవను ఎం పి గోడం నగేష్, ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ కలిశారు ఇంటింటికి సహజ వాయువు గ్యాస్ పైపులైన్ ఏర్పాటు, ద్విచక్ర వాహనాలోనూ సహజ వాయువు విద్యుత్ ఛార్జింగ్ పాయింట్లు నెలకొల్పిలని కోరారు అదేవిధంగా ఆర్మూర్ ఆదిలాబాద్ వయ నిర్మల్ రైల్ మార్గానికి సర్వే పూర్తి చేయించి నిధులు విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు కేంద్ర మంత్రులు సాహనుకులంగా స్పందించి త్వరలో పరిష్కారం చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు అని ఎం పి నగేష్ తెలిపారు



# కర్ణాటక ఆర్టీసీ బస్సులను మా స్టేజి దగ్గర నిలపాలని రాయచూర్ - యాదగిరి రోడ్డు పై ధర్నా చేస్తున్న గ్రామస్తులు

**సమయజ్యోతి న్యూస్ కృష్ణ... నారాయణ పేట జిల్లా**

కర్ణాటక ఆర్టీసీ బస్సులు మా గ్రామ స్టేజి దగ్గర ఆపాలని కున్సీ గ్రామస్తులు రోడ్డుపై బైఠాయించి ధర్నా నిర్వహించారు.శుక్రవారం ఈ ధర్నా కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు నల్లె నరసప్ప మాట్లాడుతూ గ్రామస్తులు ప్రతి రోజు రాయచూరు, యాదగిరి వెళ్లే ప్రయాణికులకు కర్ణాటక ఆర్టీసీ బస్సు లు ఆపకుండా తీవ్ర ఇబ్బందులు కల్గిస్తున్నారని, తెలంగాణ రాష్ట్ర సరిహద్దుల్లో ఉన్న కున్సీ అలంపల్లి, చేగుంట గ్రామాల నుండి అనునిత్యం వాణిజ్య, వ్యాపార, విద్య, ఆరోగ్య అవసరాల నిమిత్యం రాయచూరు, యాదగిరి, శక్తి నగర్, గుల్బర్గా తదితర పట్టణాలకు వందలాది మంది ప్రజలు వెళ్తారని,అయినా కూడా కర్ణాటక ఆర్టీసీ అధికారులు నిర్లక్ష్యం వహించి ఇక్కడ స్టాప్ ఇవ్వకుండా ఇబ్బందులు కల్గిస్తున్నారని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని నల్లే నర్సప్ప అన్నారు.ఈ విషయం రాయచూరు,



యాదగిరి ఆర్టీసీ డిపో మేనేజర్ ల దృష్టికి అఖిల పక్షం నాయకులు తీసుకు వెళ్లిన కూడా ఫలితం లేనందున ఈ రోజు ధర్నా చేయడం జరిగిందని అన్నారు. మా స్టేజి దగ్గర బస్సులు ఆపేంతవరకు ఈ నిరసన, ధర్న లు చేస్తామ్మన్నారు. కర్ణాటక ఆర్టీసీ అధికారులు స్పందించాలన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో అఖిల పక్షం నాయకులు మాజీ ఎంపీపీ లింగప్ప, మాజీ సర్పంచ్ ధర్మరాయ, మాజీ ఉపసర్పంచ్ బాలరాజ్,కాంగ్రెస్ నాయకులు పల్లె సురేష్,శరణప్ప గౌడ, ఖాన్ దొడ్డి నారాయణ, మల్లనగౌడ్, మహాదేవ్,చందు, సాయిబాన్న, బలేం కిష్టప్ప, శామ్ గౌడ,లక్ష్మణ్, మహిళలు పాల్గొన్నారు.

# దివ్యాంగురాలి సమస్యల పై కలెక్టర్ స్పందన

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండలం వన్ పల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలకు ఎదురుగా ఉన్న దివ్యాంగురాలైన మహిళ తన ఇంటికి వెళ్ళేందుకు నాలా అడ్డుగా ఉందని, తనకు మంచినీటి కనెక్షన్ ఇవ్వలేదని, తన పురాతన పెంకుటిల్లు ఉన్నదని, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కలెక్టర్ కు విన్నవించారు. వెంటనే స్పందించిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా.. నాలాపై సిమెంట్ దిమ్మెను ఏర్పాటు చేయాలని, దివ్యాంగురాలుకు నల్లా కనెక్షన్ ఇవ్వాలని ఆదేశించారు. వన్ పల్లి ఇందిరమ్మ ఇండ్ల గ్రామ కమిటీ సభ్యులకు ఇలాంటి సమస్యలు ఉన్న పేదవారిని మరోసారి పరిశీలించి ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ సూచించారు.



# మా ఊరు రోడ్డు పట్టించుకునేది ఎవరు పాలకులా.... అధికారులా.....



**సమయజ్యోతి న్యూస్ కృష్ణ.. నారాయణ పేట జిల్లా**

మండలంలోని మురహరి దొడ్డి గ్రామం నుండి టై రోడ్ వరకు ప్రతినిత్యం వందల సంఖ్యలో ఆయా గ్రామల ప్రజలు, రైతులు,పాఠశాల విద్యార్థులు, ప్రైవేటు ఉద్యోగస్తులు వాహనాలపై రాకపోకలు జరుగుతుంటాయి.ఇట్టి ప్రధాన రోడ్డుపై అడుగడుగునా గుంతలే, గుంతల మయంగా మారింది అని గ్రామస్తులు శుక్రవారం తెలిపారు. మురహరి దొడ్డి నుండి టై రోడ్డు కు రావాలన్నా పోవాలన్న వాహనదారులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ మాగ్రామం వైపు మాఊరి రోడ్డు వైపు ఏ ఒక్క అధికారి కూడా రోడ్డు గురించి పట్టించుకునే నాధుడే లేడని అన్నారు. ప్రభుత్వాలు మారిన పాలకులు మారిన మా ఊరి రోడ్డు గురించి పలుమార్లు అధికారులకు చెప్పిన కూడా పట్టించుకోలేదు.కనీసం మరమ్మతుల పనులు కూడా చేయలేదు.ఈ గుంతల మయమైన రోడ్డుపై ప్రతిరోజూ విద్యార్థులు, వాహనదారులు కిందపడి గాయాల పాలైన సందర్భాలు కూడా ఉన్నాయి. కనుక ఇప్పటికైనా పాలకులు అధికారులు మా గ్రామానికి నూతన బీటీ రోడ్డు ను మంజూరు చేయాలని, తాత్కాలిక మరమ్మతులు పనులన్న చేపట్టాలని గ్రామస్తులు కోరారు.

# 2 లక్షల రూపాయల ఎల్ఓసి అందజేత- ఎమ్మెల్యే జిఎంఆర్

**సమయజ్యోతి న్యూస్ రామచంద్రాపురం**

నిరుపేదలకు కార్పొరేట్ వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిది అండగా నిలుస్తోందని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు,పటాన్చెరు మండలం భానూరు గ్రామానికి చెందిన సురేష్ గత కొంతకాలంగా తీవ్ర అనారోగ్యంలో బాధపడుతున్నారు స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ద్వారా ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్నారు చికిత్స నిమిత్తం రెండు లక్షల రూపాయల ఎల్ఓసి మంజూరు అయింది ఈ మేరకు శుక్రవారం ఎమ్మెల్యే జీఎంఆర్ క్యాంపు కార్యాలయంలో సురేష్ కుటుంబ సభ్యులకు ఎల్ఓసి అనుమతి పత్రాలను అందజేశారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి పాండు కాశి రెడ్డి తదితరులు పాల్గొన్నారు



# బొక్కలగుట్ట రైతులకు విద్యుత్ శాఖ పోలంబాటలో కెపాసిటర్లపై అవగాహన

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి మందమర్రి**

మందమర్రి మండలంలోని బొక్కలగుట్ట గ్రామంలో రైతులకు విద్యుత్ శాఖ ఆద్వర్యంలో పోలంబాట కార్యక్రమంలో రైతులకు వ్యవసాయ పొలాల్లో ఉపయోగిస్తున్న విద్యుత్తు మోటార్ల కెపాసిటర్లను ఎలా ఉపయోగించాలో అవగాహన కల్పించిన విద్యుత్ శాఖ అధికారులు. పొలం బాట కార్యక్రమంలో విద్యుత్ అధికారులు మాట్లాడుతూ విద్యుత్ సరఫరా గురించి రైతులని అడిగి తెలుసుకొని వ్యవసాయ బావులకు బోర్లకు కెపాసిటర్లు పెట్టడం వల్ల కలిగే ఉపయోగాలు, వ్యవసాయ బావికి కెపాసిటర్ బిగించి పరిశీలించి రైతులకు తెలియ చెప్పామని అన్నారు. కెపాసిటర్ బిగించక ముందు తర్వాత రెండు ఏఎంపీఎస్ కరెంట్ తగ్గడంతోపాటు 20 వాట్స్ కరెంటు పెరిగిందన్నారు. దీని ద్వారా నీరు మోటార్ నుంచి ఎక్కువ స్పీడుతో వస్తుందని, రైతులు కెపాసిటర్లు బిగించుకోవాలని విద్యుత్ ఆదాతోపాటు నీటి లభ్యత ఎక్కువ ఉంటుందన్నారు. రైతులు కెపాసిటర్లు కొన్న తర్వాత విద్యుత్ సిబ్బందికి తెలియజేస్తే పొలం వద్దకు వచ్చి బిగిస్తారన్నారు. ఈ కార్యక్రములో విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ జడ్ ఉత్తమ్, డివిజనల్ ఇంజర కైసర్, ఎడిఇ రాచకొండ వెంకటేశ్వర్లు ఏఇ శ్రీనివాస్, సబ్ ఇంజినీర్ సిబ్బంది పాల్గొన్నారు.




# మొక్కల పెంపకం.. సామాజిక బాధ్యత : ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి ఆర్మూర్ టౌన్**

మొక్కల పెంపకాన్ని సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరు పెంచాలని ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి అన్నారు. ఆయన, నియోజకవర్గంలోని మంథని గ్రామంలో మనోత్సవ కార్యక్రమంలో భాగంగా మొక్కలను నాటుతూ మాట్లాడారు. ప్రతి ఒక్కరూ అమ్మ పేరిట మొక్కలు నాటి సంరక్షించాలని అన్నారు. పర్యావరణ పరిరక్షణ స్ఫూర్తిగా మొక్కల పెంపకాన్ని నిర్వహించాలన్నారు. ప్రభుత్వ అధికారులు నాయకులు పాల్గొన్నారు



# పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**సమయజ్యోతి న్యూస్, నిర్మల్ బ్యూరో, జూలై 25.**



జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో నదులు, వాగుల పరివాహక ప్రాంతాల్లో నివసించే ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ప్రజలకు సూచించారు. ఎటువంటి ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా ఉండేందుకు సంబంధిత శాఖల అధికారులు 24 గంటల పాటు అప్రమత్తంగా ఉండి తక్షణ పర్యవేక్షణ చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. భారీ వర్షాల వలన ఎక్కడైనా ప్రమాదం ఎదురైతే లేదా సాయం అవసరమైతే, నూతనంగా ఏర్పాటు చేసిన జిల్లా కంట్రోల్ రూమ్ నంబర్ 91005 77132 ను వెంటనే సంప్రదించాలని ప్రజలకు ఈ సందర్భంగా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

## ఓబీసీ భాగిదారి న్యాయ సమ్మేళనం.. ప్రసంగించిన మహమ్మద్ షబ్బీర్ అలీ

**సమయజ్యోతి న్యూస్ హైదరాబాద్ బ్యూరో**

న్యూఢిల్లీ లోని తల్కతోరా స్టేడియంలో ఓబీసీ భాగిదారి న్యాయ సమ్మేళనం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, లోకసభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, జాతియ బీసీ నాయకులు పాల్గొన్నారు. ఈ న్యాయ సమ్మేళనంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, సభా వేదికపై ప్రసంగించారు.




## నేడు బి. ఆర్. ఎస్ పార్టీ అమరచింత మండల సమన్వయ సమావేశం

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి**

**అమరచింత వనపర్తి జిల్లా.**



అమరచింత మండల బి. ఆర్. ఎస్ పార్టీ విస్తృత స్థాయి సమన్వయ సమావేశం శనివారం ఉదయం 10 గంటలకు బి. జగన్ మోహన్ శెట్టి పెట్రోల్ బంక్ వద్ద ఉన్న ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులు గా మాజీ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి హాజరై కార్యక్రమన్ని ఉద్దేశించి బి. ఆర్. ఎస్. పార్టీ శ్రేణులకు దిశ నిర్దేశం చేస్తారని బి. ఆర్. ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అక్కల నర్సిములు గౌడ్, మండల అధ్యక్షుడు రమేష్ ముదిరాజ్ ఒక ప్రకటన లో తెలిపారు. అమరచింత మండల పరిధి 14 గ్రామాల బి. ఆర్. ఎస్ పార్టీ నాయకులు, అభిమానులు, శ్రేయోభిలాషులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని సమావేశాని విజయవంతం చేయాలని కోరారు.

## సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ అమరచింత కు రాక.

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి అమరచింత వనపర్తి జిల్లా.**

అమరచింత మండల కేంద్రంలోని బిసి ఫంక్షన్ హాల్ లో 26,27 తేదీలలో నిర్వహిస్తున్న సీపీఎం పార్టీ రాజకీయ శిక్షణ తరగతులకు ముఖ్య అతిథిగా సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వేస్లీ అమరచింత కు వస్తున్నారని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఎస్. గోపి, సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎస్. అజయ్ ఒక ప్రకటనలో తెలిపారు.



# రైతుల అవసరాలకు సరిపడా అందుబాటులో యూరియా ఎరువులు:కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి

## ఎరువుల గిడ్డంగి ఆకస్మికంగా తనిఖీ

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి నిజామాబాద్ బ్యూరో**

జిల్లాలో ప్రస్తుత వానాకాలం సీజన్ పంటల సాగు కోసం రైతుల అవసరాలకు సరిపడా యూరియా ఎరువుల నిల్వలు అందుబాటులో ఉన్నాయని, ఎరువుల విషయంలో ఎవరు కూడా ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి స్పష్టం చేశారు. ఎడపల్లి మండల కేంద్రంలోని సహకార సంఘం ఎరువుల గోడౌన్ ను కలెక్టర్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. గిడ్డంగిలో రికార్డులలో పేర్కొన్న విధంగా ఎరువుల నిల్వలు అందుబాటులో ఉన్నాయా లేవా అని పరిశీలించారు. ఎరువుల కొనుగోలు కోసం వచ్చిన రైతులను కలెక్టర్ పలుకరించి, సరిపడా ఎరువులు అందుతున్నాయా అని ఆరా తీశారు. జిల్లాలో ఇంకనూ 11 వేల మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని, ప్రతి రెండు రోజులకు ఒకసారి ఎరువుల స్టాక్ జిల్లాకు వస్తోందని కలెక్టర్ తెలిపారు. అన్ని ప్రాంతాలలో రైతులకు ఎరువులు అందేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరిస్తున్నామని, ఎట్టి పరిస్థితుల్లో ఎరువుల కొరత తలెత్తకుండా పర్యవేక్షణ చేస్తున్నామని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా రైతులు కూడా తమకు పూర్తి స్థాయిలో ఎరువులు లభిస్తున్నాయని, ఎలాంటి కొరత లేదని సంతృప్తి వ్యక్తం చేశారు. కాగా, రైతులు వరికి ప్రత్యామ్నాయంగా అధిక లాభాలను అందించే ఆయిల్ పామ్ పంట సాగు వైపు దృష్టి సారించాలని కలెక్టర్ హితవు పలికారు. ఈ పంట సాగును ప్రోత్సహించేందుకు ప్రభుత్వం సబ్సిడీలు అందిస్తోందని, దీనిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు ఉన్నారు.



# అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు

## సాలూర, బోధన్ లో రేషన్ కార్డులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే, కలెక్టర్

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి నిజామాబాద్ బ్యూరో**

అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు అందజేస్తామని బోధన్ శాసన సభ్యులు పి.సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి స్పష్టం చేశారు. నిజామాబాద్ జిల్లా బోధన్ నియోజకవర్గంలోని సాలూర, బోధన్ మండల కేంద్రాలలో శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి లు లబ్ధిదారులకు రేషన్ కార్డులు పంపిణీ చేశారు. సాలూరలో టీటీడీ కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆ మండలానికి చెందిన 108 కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులు అందజేశారు. బోధన్ లో లయన్స్ ఆసుపత్రి మీటింగ్ హాల్ లో బోధన్ మండలానికి చెందిన 665 కుటుంబాలకు కొత్తగా మంజూరైన రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, గత ప్రభుత్వం పదేళ్లలో రాష్ట్ర వ్యాప్తంగా కేవలం 2.50 లక్షల రేషన్ కార్డులు మాత్రమే అందించిందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తమ ప్రభుత్వం ఏడాదిన్నర వ్యవధిలోనే 6 లక్షల పైచిలుకు కార్డులు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఇంకనూ అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు అందిస్తామని అన్నారు. అయితే అర్హులైన వారికే కార్డులు ఇవ్వాలని అధికారులకు సూచించారు. ఆర్థికంగా ఉన్నత స్థాయిలో ఉన్న వారితో సమానంగా నిరుపేదలు కూడా సన్న బియ్యంతో కూడిన భోజనం చేయాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక భారాన్ని భరిస్తూ అందరికి సన్న బియ్యం పంపిణీ చేస్తోందని అన్నారు. పేదల అభ్యున్నతి కోసం ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తోందని గుర్తు చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ తోడ్పాటును సద్వినియోగం చేసుకోవాలని, సొంతింటి కలను సాకారం చేసుకోవాలని ఎమ్మెల్యే హితవు పలికారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు ఉచితంగా ఇసుక అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నామని, ఐకేపీ, మెప్మా ద్వారా లక్ష రూపాయల వరకు రుణాలు కూడా అందిస్తున్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. పేద కుటుంబాల పిల్లలు చదువుకునే ప్రభుత్వ బడులలో నాణ్యమైన విద్యా బోధనతో పాటు అన్ని మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులను వెచ్చిస్తోందని తెలిపారు. ముఖ్యంగా నీటి వసతి, బాలబాలికలకు వేర్వేరుగా టాయిలెట్స్ నిర్మాణానికి రూ. 22 కోట్ల నిధులు వెచ్చిస్తున్నామని వివరించారు. రైతులకు కూడా ప్రభుత్వం ఇతోధికంగా మేలు చేకూరుస్తోందని అన్నారు. రైతులు సంప్రదాయంగా వస్తున్న వరి సాగుకు బదులుగా అధిక లాభాలు అందించే ఆయిల్ పామ్ సాగు చేయాలని సూచించారు. కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ, మండలాల వారీగా రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియ కొనసాగుతోందని అన్నారు. జిల్లా వ్యాప్తంగా 11,852 కొత్త రేషన్ కార్డులతో పాటు 84,232 మంది కొత్త సభ్యుల పేర్లను రేషన్ జాబితాలో చేర్చడం జరిగిందన్నారు. రేషన్ కార్డులు కలిగి ఉన్న వారందరికి సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని అన్నారు. దీంతో రేషన్ కార్డులకు విపరీతమైన డిమాండ్ ఏర్పడిందని తెలిపారు. ఫలితంగా



కొత్త రేషన్ కార్డులు, కుటుంబ సభ్యుల పేర్ల నమోదు కోసం పెద్ద ఎత్తున దరఖాస్తులు వచ్చాయని, వాటిని క్షుణ్ణంగా పరిశీలిస్తూ అర్హులకు రేషన్ కార్డులు మంజూరు చేస్తున్నామని అన్నారు. ఇది నిరంతర ప్రక్రియ అని వెల్లడించిన కలెక్టర్, అర్హులైన వారు ఇంకనూ మిగిలి ఉంటే ఎంపీడీఓ కార్యాలయాన్ని సందర్శించి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు అందించాలన్నదే ప్రభుత్వ ఉద్దేశ్యమని, అదే సమయంలో అనర్హులకు కార్డులు రాకుండా పకడ్బందీగా వెరిఫికేషన్ ప్రక్రియను నిర్వహిస్తున్నామని తెలిపారు. కాగా, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయిన లబ్ధిదారులు త్వరితగతిన నిర్మాణాలు చేపట్టి పూర్తి చేసుకోవాలని హితవు పలికారు. ఆయా దశలను అనుసరిస్తూ వెంటదివెంట బిల్లులను వారి ఖాతాలలో జమ చేస్తున్నామని, ఉచిత ఇసుక అందుబాటులో ఉండేలా, లక్ష రూపాయల రుణ సదుపాయం కల్పిస్తున్నామని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే, కలెక్టర్ బోధన్ పట్టణంలోని ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిని సందర్శించారు. ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలను పరిశీలించారు. లీకేజీలు, ఫ్లోరింగ్ వంటి వాటికి యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేయించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమాలలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి అరవింద్ రెడ్డి, సివిల్ సప్లైస్ డీ.ఎం శ్రీకాంత్ రెడ్డి, స్థానిక అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థికి కనీస అభ్యసన సామర్థ్యాలు రావాలి

## జిల్లా అకాడమిక్ మోనిటరింగ్ అధికారి విద్యాసాగర్

**సమయజ్యోతి న్యూస్ కృష్ణ... నారాయణ పేట జిల్లా**

మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గుడెబల్లూరులో జరుగుచున్న రెండవ రోజు కాంప్లెక్స్ సముదాయ సమావేశాన్ని శుక్రవారం జిల్లా అకాడమీ మానిటరింగ్ అధికారి విద్యాసాగర్ పర్యవేక్షించడం జరిగింది.ఈ కాంప్లెక్స్ సముదాయ సమావేశంలో ఉపాధ్యాయులకు మన పాఠశాలలో చదువుతున్న ప్రతి విద్యార్థికి ముఖ్యంగా ధారాళంగా చదవడం, పదాలను, సరళ వాక్యాలను చదవటం తప్పనిసరిగా రావాలని సూచించడం జరిగింది. గ్రంథాలయ నిర్వహణలో భాగంగా పాఠశాలలో వారంలో కనీసం రెండు పీరియడ్లను తీసుకోవాలని తెలిపారు.ఈ గ్రంథాలయ పిరియడ్ లో గదిని అందంగా,రంగురంగుల పుస్తకాలతో అందుబాటులో ఉంచి విద్యార్థులలో పఠనాసక్తిని పెంపొందింప చేయుటకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి నిజాముద్దీన్,కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు గణేష్ సింగ్,కిషోర్, మండల ఆర్పీలు నల్లే.శివరాజ్, యం.ఆర్.అజయ్ హనుమదాస, కళ్యాణి మరియు వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## బాధిత మహిళలకు, పిల్లలకు అండగా భరోసా కేంద్రం : పోలీస్ కమిషనర్ సాయి చైతన్య

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి నిజామాబాద్ బ్యూరో**

బాధిత మహిళలకు, పిల్లలకు భరోసా కేంద్రం అండగా నిలుస్తుందని పోలీస్ కమిషనర్ సాయి చైతన్య పేర్కొన్నారు. నిజామాబాద్ జిల్లా కార్యాలయంలో భరోసా కేంద్రంలో నమోదైన ఫోక్స్, రేప్ కేసులలో ఏడుగురి బాధిత పిల్లలకు, మహిళలకు భరోసా కేంద్రం తరపున చెక్కులను ఆయన అందజేస్తూ మాట్లాడారు. బాధితులకు సహాయ చెక్కులను అందించినందుకు సంతృప్తిగా ఉందని, ప్రతీ మహిళాలు, పిల్లలు భద్రతగా, గౌరవంగా జీవించాలన్నదే మా అభిలాష భరోసా కేంద్రం సేవలను మరింత విస్తరించి, బాధి-తుల కోసం ఎల్లప్పుడు అందుబాటులో ఉంటామని తెలిపారు. ఈ సందర్భంగా నిజామాబాద్ అదనపు పోలీస్ కమిషనర్ బస్వారెడ్డి, భరోసా సెంటర్ కో-ఆర్డినేటర్ జి. రోజా, లీగల్ అడ్వయిజర్ దయాణ గీతిక, ఎస్.ఐ పుష్పావతి, మౌనిక, సవిత, ఎ.ఎన్.ఎమ్లు పాల్గొన్నారు.



# శ్రావణమాసం ఆరంభం

## వ్రతాలు, నోములకు పెద్దపీట

**తిరుమల,జూలై25(సమయజ్యోతి):**

తెలుగు మాసాల్లో ఐదో మాసం శ్రావణ మాసం. శ్రావణ మాసం వర్ష ఋతువులో వస్తుంది.. కనుక విరివిగా వర్షాలు కురుస్తాయి. ఈ నెల హిందువుల లోగిళ్ళు ఆలయాలను తలపిస్తాయి. విష్ణువు, లక్ష్మీదేవులకు అత్యంత ఇష్టమైన మాసం శ్రావణ మాసం.. ఈ నెలలో మహిళలు వ్రతాలు, నోములు, పూజలను ఆచరిస్తారు. ఈ నెలలలో ఆచరించే పూజల వలన విశేష ఫలితాలు లభిస్తాయని పెద్దల చెబుతారు. పౌర్ణమి రోజున చంద్రుడు శ్రవణ నక్షత్రంలో ఉంటాడు.. కనుక ఈ మాసానికి శ్రావణ మాసం అని పేరు వచ్చింది. శ్రీ మహావిష్ణువు జన్మనక్షత్రం శ్రవణ నక్షత్రం.. ఈ నక్షత్రం పేరుతొ ఏర్పడిన శ్రావణమాసం అని.. ఈ మాసంలో చేసే పూజలు అత్యంత ఫలప్రదమని పురాణాల కథనం. లక్ష్మీ ప్రదమైన మాసం.. శ్రావణ మాసం ఈ ఏడాది జూలై 25 వ తేదీ శుక్రవారం నుంచి ప్రారంభం అయ్యింది. శ్రావణ మాసం వచ్చిందంటే చాలు మహిళలు ఆనందిస్తారు. తొలిరోజే శుక్రవారంతో ప్రారంభం కావడం విశేషం. ఇకపోతే శ్రావణం ప్రధానంగా వ్రతాలు, నోములకు ప్రసిద్ధి. మంగళవారం మంగళగౌరి వ్రతం.. ఈ మాసంలో మంగళవారం రోజున మంగళ గౌరీ వ్రతాన్ని ఆచరిస్తారు. పార్వతి దేవికి మరొక పేరు గౌరీ దేవిని పూజిస్తారు. ముఖ్యంగా కొత్తగా పెళ్ళయిన వధువులు.. తప్పనిసరిగా ఈ వ్రతాన్ని చేస్తారు. ఈ వ్రతాన్ని ఆచరించడం వల్ల మహిళలు నిండు ముత్తయిదువులుగా జీవిస్తారని ప్రతీతి. ఈ మాసంలో శ్రీ వరలక్ష్మి దేవిని పూజిస్తూ.. ప్రతి శుక్రవారం వరలక్ష్మి వ్రతాన్ని ఆచరిస్తారు. ముఖ్యంగా పూర్ణిమ ముందు వచ్చే శుక్రవారం రోజున మహిళలు వరలక్ష్మీవ్రతాన్ని ఆచరిస్తారు. ఈ రోజున వరలక్ష్మి దేవతను పూజిస్తే అష్టలక్ష్మి పూజలకు సమానమని నమ్మకం. అంతేకాదు ఈరోజున లక్ష్మీదేవిని పూజిస్తే అష్టయిశ్వర్యాలైన సంపద, భూమి, శిక్షణ, ప్రేమ, కీర్తి, శాంతి, సంతోషం, శక్తి వంటివి లభిస్తాయని ప్రగాఢ విశ్వాసం. లక్ష్మీదేవి అనుగ్రహంతో కుటుంబం సుఖ సంతోషాలతో నెలకొంటుందని విశ్వాసం. దీపావళి తర్వాత జరుపుకొనే నాగులచవితి లాగ.. కొన్ని ప్రాంతాల్లో నాగుల పంచమిని జరుపుకుంటారు. ఈ రోజున నాగులకు పూజలను నిర్వహిస్తారు. పుట్ట వద్దకు వెళ్ళి పాలు పోసి, నాగ దేవతను పూజిస్తారు. ఉపవాసం ఉంటారు. శ్రావణశుద్ధ ఏకాదశిని పుత్రదా ఏకాదశి లేదా లలిత ఏకాదశి అంటారు. సంతానం లేనివారు వ్రతాన్ని ఆచరించడం శుభఫలితాను ఇస్తుంది. అంతేకాదు ఈరోజున గొడుగు దానమిస్తే విశేష ఫలితాన్ని పొందవచ్చని పురాణాలు పేర్కొన్నాయి. శ్రావణ రాఖీపూర్ణిమ లేదా జంధ్యాల పౌర్ణమి రోజు తన సోదరిని మేలు కోరుతూ సోదరి.. సోదరుని చేతికి రాఖీ కట్టే పండుగే ఈ రాఖీ పూర్ణిమ. అన్నదమ్ములకు రాఖీ కట్టి, నుదుట బొట్టు పెట్టి అనంతరం మిఠాయిలను తినిపిస్తారు. సోదరుడు సోదరిని ఆశీర్వదించి కానుకలివ్వడం ఆనవాయితీ. దీనినే జంధ్యాల పౌర్ణమి అని కూడా అంటారు. యజ్ఞోపవీతాన్ని విసర్జించి కొత్తది ధరించడం ఆచారం. అందుకనే ఈ పౌర్ణమిని జంధ్యాల పూర్ణిమ అని కూడా అంటారు. శ్రావణ పున్నమి రోజున శ్రీమహావిష్ణువు వేదాలను రక్షించడం కోసం హయగ్రీవ రూపం ధరించినట్లు పురాణాలు పేర్కొన్నాయి. అందుకనే ఈరోజున కొన్ని ప్రాంతాల వారు హయగ్రీవ జయంతిగా జరుపుకుంటారు. అయన అనుగ్రహం కోసం పూజలు నిర్వహించి.. శనగలు, ఉలవలతో గుగ్గిళ్ళు చేసి నైవేద్యంగా సమర్పిస్తారు. తుంగభద్రానది తీరంలో మంత్రాలయంలో కొలువైన శ్రీ గురు రాఘవేంద్రస్వామి జయంతి వేడుకలను శ్రావణ కృష్ణ విదియరోజున ఘనంగా నిర్వహిస్తారు. దుష్టశిక్షణ.. శిష్టరక్షణ కోసం శ్రీ మహావిష్ణువు ఎత్తిన ఎనిమిదో అవతారమే శ్రీకృష్ణ అవతారం. శ్రీకృష్ణపరమాత్మ జన్మించిన రోజు శ్రీకృష్ణాష్టమి. ఈరోజుని కృష్ణాష్టమి గా దేశ వ్యాప్తంగా ఘనంగా జరుపుకుంటారు. ఈరోజు ఉట్టికొట్టడం ఆచారం. ఈ మాసంలో బహుళ పక్షంలో వచ్చే ఏకాదశిని కామిక ఏకాదశి అని అంటారు. ఈరోజున నవనీతాన్ని (వెన్న) దానం చేయడం వలన ఆర్థిక ఇబ్బందులు తొలగుతాయని నమ్మకం. శ్రావణ మాసములో కృష్ణపక్ష అమావాస్యని పొలాల అమావాస్యగా పిలుస్తారు. సంతానం కోసం ఈరోజున మహిళలు ప్రత్యేక పూజను నిర్వహిస్తారు. ఈరోజున అమ్మవారిని పూజిస్తే.. పిల్లలు కలుగుతారని నమ్మకం.

# వ్యవసాయం అతిపెద్ద ఉత్పాదక రంగం

## దానిని ప్రోత్సహిస్తే ఆర్థిక పురోగతి

**న్యూఢిల్లీ,జూలై27(సమయజ్యోతి):**

స్వవిప్లవానికి నాంది పలికేలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలకు పూనుకోవాల్సిన అవసరం ఉంది. వ్యవసాయరంగ నిపుణులు ఇదే అభిప్రాయ పడుతున్నారు. నిరుద్యోగులు గ్రామాలకు తరలాలని, వారిని ఆదరించి వ్యవసాయం వైపు మళ్లించాలని అన్నారు. అలా చేయడం వల్ల వ్యవసాయంరంగం అతిపెద్ద ఉత్పాదక రంగంగా మారగలదని అన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు పెంచితే మంచిదని అంటున్నారు. బహుళజాతి కంపెనీలకూ ఎర్ర తివాచీలు పరుస్తున్న ప్రభుత్వాలు రైతులను అనుత్పాదక రంగాలుగా చూస్తున్న తీరు దారుణం కాక మరోటి కాదు. రైతులను ఓటు బ్యాంకుగా చూడకుండా మనకు పట్టెడు అన్నం పెట్టే తల్లిగా చూసుకోవాలి. ఇకపోతే విదేశాల నుంచి నూనెల దిగుమతి వేరుశనగ రైతులకు శరాఘాతంగా మారింది. పంటల విధానంలో శాస్త్రీయ దృక్పథం లోపించడం, సేంద్రియ ఎరువుల బదులు రసాయన ఎరువులు వాడడం వల్ల భూమీ సారం తగ్గుతోంది. ఏ పంటపండించినా గిట్టుబాటు ధరలు లభించడం లేదు. రైతులని కాపాడుకుని, వ్యవసాయాన్ని పండగ చేస్తామంటున్న ప్రభుత్వాలు ఆ దిశగా అడుగులు వేయాలి. చిత్తశుద్ధితో పనిచేసే వ్యవస్థను రూపొందిం చాలి. ఈ ఆధునిక ఆర్థిక వ్యవస్థలో రైతుల సమస్యలు మరింత జఠిలం అవుతున్నాయే తప్ప పరిష్కారం కావడం లేదు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు స్పష్టమైన వ్యవసాయిక విధానం లేకపోవడం రైతుల పాలిట శాపంగా మారిపోయింది. ఫ్రీ మార్కెట్ అనేది ఒక అభూత కల్పన మాత్రమే అయ్యింది. దేశ ఆర్థిక వ్యవస్థ 8నుంచి 9శాతం వరకూ వృద్ధి జరుగుతున్న ప్పటికీ, వ్యవసాయ ఉత్పత్తులు పెరుగుతన్నా రైతుల ఆర్థిక వ్యవస్థ మాత్రం బాగుపడడం లేదు. ఇబ్బడిముబ్బడిగా ఆహారధాన్యాలను దిగుమతి చేసుకోవడం కూడా రైతులకు శాపంగా మారింది. కల్తీలు కూడా రైతును కాటేస్తున్నాయి. మన అసవరాలకు సరిపడా కందులు, మిరప, ఇతర పంటలను రైతులు చెమటోడ్చి పండించినా వాటిని కొనుగోలు చేయడం లేదు. ఇతర దేశాల నుంచి ఆహార ధాన్యాల దిగుబడి తక్షణం ఆగిపోవాలని అన్నారు. ఆర్థిక పునరుత్తేజానికి, వృద్ధిరేటును పెంచడానికి నవతరం సంస్కరణలు అవసరమని తెలిపారు. విద్యుత్తు, బ్యాంకింగేతర ఆర్థిక సంస్థ (ఎన్‌బీఎఫ్‌సీ)ల రంగాల సమస్యలు సత్వరం పరిష్కరించాల్సి ఉందని, ప్రైవేటు పెట్టుబడులు పెరిగేందుకు సరికొత్త సంస్కరణలు అవసరమని తెలిపారు. ప్రైవేటురంగ విశ్లేషకుల నుంచి వృద్ధిరేటు అంచనాలు వేర్వేరుగా ఉంటున్నాయని, వీటిల్లో చాలావరకు ప్రభుత్వ అంచనాల కంటే తక్కువగా ఉంటున్నాయని గుర్తు చేశారు. ఆర్థిక వ్యవస్థ మందగమనం తీవ్ర ఆందోళనకరమని, పరిష్కారానికి నూతన సంస్కరణలు అవసరమని నిపుణుల హెచ్చరికలు పట్టించుకోవడం లేదు. విద్యుత్తు, ఎన్‌బీఎఫ్‌సీ రంగాల్లో సత్వరం సమస్యలు పరిష్కరించాలి. ప్రైవేటు రంగం నుంచి పెట్టుబడులు వచ్చేలా దీర్ఘకాలిక దృక్పథం కలిగిన సంస్కరణలూ కావాలి. ప్రోత్సాహకాలు, ఉద్దీపనలు తాత్కాలికంగా మాత్రమే ఉపకరిస్తాయి. ఇప్పుడు మెరుగైన విధానం కాదు, ప్రత్యేక విధానం కావాలి.

# శ్రావణమాసం ఆరంభం

## శుభకార్యాలకు మంచి రోజులు

**విశాఖపట్టణం,జూలై25(సమయజ్యోతి)**

గురువారంతో ఆషాఢ మాసం వెళ్లిపోయింది. మహిళలు ఎంతో పవిత్రంగా భావించే శ్రావణమాసం శుక్రవారం నుండి ప్రారంభం అయ్యింది. ఈ సంవత్సరంలో మాసం తొలిరోజునే శుక్రవారం కావడంతో ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు ఇక శుక్రవారం నుంచి కొనసాగే శ్రావణంలో ఎన్నో పర్వదినాలు పలకరించనున్నాయి. నాగుల చవితి, మంగళగౌరీ వ్రతం, వరలక్ష్మి వ్రతం, రాఖీ పౌర్ణమి రానున్నాయి. పౌర్ణమి నుంచి రాఘవేంద్రస్వామి ఆరాధనోత్సవాలు జరుగనున్నాయి. కృష్ణాష్టమి పర్వదినాలు రానున్నాయి. ఈ మాసమంతా వైష్ణవాలయాల్లో ఆధ్యాత్మిక శోభ వెల్లివిరుస్తుందనడంలో సందేహం లేదు. పూలమార్కెట్లకు శ్రావణ శోభ వచ్చింది. ఆనందపురం మండలంలోని వేములవలస రోజువారీ పూలమార్కెట్‌కు శ్రావణ శోభ సంతరించుకుంది. శుక్రవారం నుంచి శ్రావణమాసం ప్రారంభం కావడంతో మార్కెట్‌కు కొనుగోలుదారుల తాకిడి అధికమైంది. వరలక్ష్మి వ్రతానికి సంబంధించిన పూజా సామాగ్రిని కొనుగోలు చేయడానికి నగరం నుంచి మహిళలు అధికసంఖ్యలో వస్తున్నారు. దీంతో మార్కెట్‌లో అమ్మకాలు జోరుగా ఊపందుకున్నాయి. ఆషాఢమాస ప్రభావంతో ఇప్పటివరకు బోసి పోయిన మార్కెట్ శ్రావణమాస రాకతో వ్యాపారస్తుల్లో నూతనోత్సాహం సంతరించుకుంది. ఇక్కడి ఆలయాల్లో కూడా అమ్మవారికి ప్రత్యేక పూజలకు ఏర్పాట్లు చేస్తున్నారు.

# చిత్తశుద్ధి ఉంటే బిసి బిల్లు ఆయోదింపచేయండి

## బిజెపి నేతలకు విప్ ఆది శ్రీనివాస్ సవాల్

**హైదరాబాద్,జూలై25(సమయజ్యోతి):**

భాజపా అగ్రకుల పార్టీ అని, బీసీ బిల్లుకు ఆమోదం తెలపకుండా ఆ పార్టీ నేతలు అనవసరమైన మాటలు మాట్లాడుతున్నారని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆక్షేపించారు. బిసిలపై చిత్తశుద్ధి ఉంటే వెంటనే బిల్లును ఆమోదించేలా ఒత్తిడి తేవాలన్నారు. బిల్లును ఆమోదించాలని కేంద్రం, భాజపా అధిష్ఠానాన్ని ఎంపీ రఘునందన్‌రావు ఎందుకు ఒత్తిడి చేయడం లేదని ప్రశ్నించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు కావొద్దని ఆయన కోరుకుంటున్నారని మండిపడ్డారు. మా పీసీసీ అధ్యక్షుడు బీసీ బిడ్డ. మరి మీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎవరు? బీసీలకు పార్టీ అధ్యక్ష పదవి ఇవ్వాలని మీ అధిష్ఠానాన్ని ఎందుకు డిమాండ్ చేయట్లేదు? మేం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు కట్టుబడి ఉన్నాం. భవిష్యత్తులో అన్ని అవకాశాలు కల్పించి తీరుతాం. బీసీ బిడ్డ కాకపోయినా మా సీఎం రేవంత్‌రెడ్డి బీసీ బిల్లు తీసుకొచ్చారు. కాంగ్రెస్‌కు రఘునందన్‌రావు పాఠాలు అవసరం లేదు. సామాజిక న్యాయం అంటేనే కాంగ్రెస్. మీ వల్ల కాకపోతే రాహుల్ గాంధీ ప్రధాని అయ్యాక బిల్లును ఆమోదించుకుంటాం అని ఆది శ్రీనివాస్ అన్నారు.

# జగదీప్ ధన్‌ఖడ్‌కు టైప్ 8 బంగళా

## మాజీలకు ఇక్కడే వసతి

**న్యూఢిల్లీ,జూలై25(సమయజ్యోతి):**

ఉపరాష్ట్రపతి పదవి నుంచి తప్పుకున్న జగదీప్ ధన్‌ఖడ్‌కు కేంద్ర ప్రభుత్వం టైప్ 8 ప్రభుత్వ నివాస బంగళాను కేటాయించింది. ల్యూటియన్స్ ఢిల్లీ ప్రాంతంలో ఉండే –టైప్–8 భవనాలు మాజీ ప్రధాని, మాజీ రాష్ట్రపతుల కోసం ఉద్దేశించినవి. ఇప్పుడు ధన్‌ఖడ్‌కు కూడా ఇక్కడే కేటాయించారు. అత్యున్నత స్థాయి ప్రభుత్వ నివాస బంగళాలను –టైప్ 8గా వర్గీకరించారు. హోం మంత్రి అమిత్ షా, రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌లకు ఈ కేటగిరీ భవనాలనే కేటాయించారు. మాజీ రాష్ట్రపతి, మాజీ ప్రధానులకు కూడా ఇవే భవనాలను ఇస్తారు. మాజీ రాష్ట్రపతులు ఈ భవనాల్లో తాము జీవించినంతకాలం ఉండేందుకు అనుమతి ఉంది. ఈ మేరకు ప్రెసిడెంట్ (ఫెసిలిటీ–స్) రూల్స్–1962లో ప్రత్యేక నిబంధనలను చేర్చారు. పదవి నుంచి దిగిపోయిన వెంటనే మాజీ రాష్ట్రపతికి ఈ భవనాన్ని కేటాయిస్తారు. రాష్ట్రపతి పదవికి ఉన్న ప్రాముఖ్యత, హోదా, భద్రతావసరాల రీత్యా మాజీ రాష్ట్రపతులకు ఈ బంగళాల్లో జీవితకాలం పాటు– ఉండేందుకు అనుమతినిచ్చారు. ఇక ప్రభుత్వ కార్యనిర్వాహక వ్యవస్థకు అధినేత అయిన ప్రధానికి కూడా రిటైర్మెంట్ తరువాత –టైప్ 8 భవనాన్ని కేటాయిస్తారు. స్పెషల్ ప్రొటెక్షన్ గ్రూప్ కమాండోలతో జెడ్ ప్లస్ సెక్యూరిటీ కల్పిస్తారు. మాజీ ప్రధానికి కూడా తన జీవితకాలమంతా –టైప్ 8 భవనంలో నివసించేందుకు అనుమతి ఉంది. అయితే, మాజీ ఉపరాష్ట్రపతులకు శాశ్వత ప్రాతిపదికన ప్రభుత్వ నివాస భవనాలు కేటాయించే నిబంధనలు ఏవీ ప్రస్తుతం లేవు. కానీ, జెడ్ ప్లస్ సెక్యూరిటీ కల్పించినప్పుడు, కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక అనుమతి ఇచ్చినప్పుడు మాజీ ఉపరాష్ట్రపతులకు టైప్–8 భవనం కేటాయించే అవకాశం ఉంది. ఈ భవనాన్ని ప్రభుత్వ సూచనల మేరకు ఖాళీ చేయకపోతే మార్కెట్ రేటు ప్రకారం అద్దె చెల్లించాల్సి ఉంటుంది.

# స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల్నే గెలిపించాలి

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని ముస్తాబాద్ మండలం మోహిని కుంట గ్రామంలో శుక్రవారం మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఏళ్ల బాల్రెడ్డి, లబ్ధిదారులకు రేషన్ కార్డులను అందజేస్తూ మాట్లాడారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు చేసి, ప్రజలకు భరోసా కల్పించిందని అన్నారు. నాయకులు మెరుగు యాదగిరి గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షురాలు అనిత, గ్రామ అధ్యక్షుడు బండి లక్ష్మీపతి, మెరుగు సతీష్ గౌడ్, ఏఎంసి డైరెక్టర్ కదిరే సత్యం గౌడ్, కార్యకర్తలు పాల్గొన్నారు.



# కలెక్టర్ ఆదేశం..పాఠశాలకు గ్యాస్ కనెక్షన్ మంజూరు

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

కలెక్టర్ సందీప్ కుమార్ ఝా చొరవతో రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలం హన్మాజీపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు గ్యాస్ కనెక్షన్ వచ్చింది. కలెక్టర్ గత బుధవారం ఆ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన సందర్భంగా కట్టెల పొయ్యి పై వంటలు సిద్ధం చేస్తూ మధ్యాహ్న భోజన నిర్వాహకుల ఇబ్బందిని గుర్తించారు. వెంటనే ఆ పాఠశాలకు గ్యాస్ కనెక్షన్ మంజూరు చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. దాంతో ఆ పాఠశాలకు గ్యాస్ కనెక్షన్ అందుబాటులోకి రావడంతో నిర్వాహకులు సంతోషాన్ని వ్యక్తం చేశారు.



# హరితహారం కార్యక్రమం

**దోమ సమయజ్యోతి ప్రతినిధి జూలై 25**

దోమ మండలంలోని జిల్లా పరిషత్ బాలిక పాఠశాలలు హరితహారం కార్యక్రమం నిర్వహించారు, ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు శ్రీవిద్య మాట్లాడుతూ మొక్కలు నాటడం వలన పర్యావరణాన్ని పరిరక్షించవచ్చు అని చెప్పడం జరిగింది, ఈరోజు65 మొక్కలను నాటడం జరిగింది,ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి గ్యామ నాయక్ ఎంఈఓ వెంకట్ ఉపాధ్యాయురాలు విద్యార్థులు పాల్గొన్నారు,



# వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి- ఎస్సై నవీద్

**సమయజ్యోతి న్యూస్ కృష్ణ.... నారాయణ పేట జిల్లా**

గత రెండు మూడు రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో కృష్ణ మండలంలోని వివిధ గ్రామాల ప్రజల అప్రమత్తంగా ఉండాలని కృష్ణ ఎస్సై నవీద్ అన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాల్లోని కరెంటు స్తంభాలు ముట్టుకోవడం కానీ,వాటి కింద నిలబడడం కానీ చేయకూడదని అలాగే గ్రామాల్లోని శిథిలావస్తు చేరిన ఇండ్లలో ఉండకూడదని, రైతులు చాలా జాగ్రత్తగా ఉండాలని అవసరమైతే తప్ప బయటకు రావద్దని అన్నారు.



# స్వర్గీయ ఎర్ర సత్యం అన్న 68వ జయంతి సందర్భంగా భోజన కార్యక్రమం

**మహబూబ్ నగర్ (సమయజ్యోతి జిల్లా ప్రతినిధి)జులై 25**

మైత్రి జనతా గ్యారేజ్ ఆధ్వర్యంలో స్వర్గీయ ఎర్ర సత్యం అన్న 68 జయంతి సందర్భంగా మహబూబ్నగర్ జిల్లా కేంద్రం అంబేద్కర్ చౌరస్తాలో భోజన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సందర్భంగా వివిధ ప్రజా సంఘాల నాయకులు కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు పండుగ సాయన్న సామాజిక సేవా సంస్థ అధ్యక్షులు కృష్ణా ముదిరాజ్ మాట్లాడుతూ ఎర్ర సత్యం అన్న అనచబడిన వర్గాల మనిషి బలహీన వర్గాల గుండె ఆయన చేసిన సేవా కార్యక్రమాలు పాలమూరు ప్రజలు ఎప్పటికీ మరువలేరు ఈరోజు ఆయనను తలుచుకోవడం అంటేనే మన అదృష్టం ఆయన ఆశయాలు ఎప్పటికీ మరువకుండా వివిధ రూపాలలో భవిష్యత్ తరాలకు అందించాలని చెప్పి ఆయన ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పేరుపేరునా కోరుతూ నివాళులర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో రాచాలమురళి ముదిరాజ్ పటేల్ రాకేష్ ప్రవీణ్ కుమార్ నాచా శ్రీనివాస్ గూడెం ఆంజనేయులు అప్పన్నపల్లి కర్దే ఆంజనేయులు రెడ్డి రాములు కర్దే కృష్ణ బాల గోపి బాలరాజు రఘునాథ్ తదితరులు పాల్గొనడం జరిగింది.




# నియోజకవర్గాల పునర్విభజన పిటిషన్

## -ఇలాంటి వ్యాజ్యంతో గేట్లు తెరిచినట్లే-పిటిషన్‌ను కొట్టివేసిన సుప్రీం ధర్మాసనం

**న్యూఢిల్లీ,జూలై25(సమయజ్యోతి):**

ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో నియోజక వర్గాల పునర్విభజనపై దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. దీనిని ఆమోదించ లేమని, దీనివల్ల ఇతరరాష్ట్రాల్లో సమస్యలు వస్తాయని సుప్రీం ధర్మాసనం పేర్కొంది. 2026లో మొదటి జనగణన తర్వాత మాత్రమే డీలిమిటేషన్ నిర్వహిస్తామని చట్టంలో స్పష్టంగా చెప్పారని పేర్కొంది. ఇలాంటి వ్యాజ్యాన్ని అనుమతించడం వల్ల ఇతర రాష్ట్రాల్లో కూడా నియోజక వర్గాల పునర్వి భజన చేపట్టాలన్న వ్యాజ్యాలు వరదల్లా వస్తాయని, గేట్లు తెరిచినట్లు అవుతుందని ధర్మాసనం అభిప్రా యపడింది. తెలంగాణ, ఆంధప్రదేశ్ లలో అసెంబ్లీ సీట్లు- పెంచేందుకు నియోజకవర్గాల పునర్వి భజన ప్రక్రియ నిర్వహించేలా కేంద ప్రభుత్వాన్ని ఆదేశించాలని దాఖలైన పిటిషన్ ను సుప్రీంకోర్టు శుక్రవారంనాడు తిరస్క రించింది. జస్టిస్ సూర్యకాంత్ ఆధ్వర్యం లోని ధర్మా సనం ఈ నిర్ణయం తీసుకుంది. కేంద్ర పాలిత ప్రాంతమైన జమ్మూకశ్మీర్ తో పోలిస్తే, రాష్ట్రాలలో డీలిమిటేషన్ కు సంబంధించిన నిబం ధనలు భిన్నంగా ఉన్నాయనే వాదనను కూడా ధర్మాసనం తిరస్కరిం చింది. ఆంధ్ర ప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టంలోని సెక్షన్ 26ను అమలు చేసేలా కేంద్రానికి ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ ప్రొఫెసర్ కె. పురుషోత్తం రెడ్డి దాఖలు చేసిన పిటిషన్ పై సుప్రీంకోర్టు ఈ తీర్పు ప్రకటించింది. ఈ సందర్భంగా రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల పాలన విషయంలో గల తేడాను కూడా ధర్మాసనం ప్రస్తావించింది. జమ్మూ కశ్మీర్ పునర్వ్యవస్థీకరణ చట్టం ప్రకారం జమ్మూ కశ్మీర్ ను కేంద్ర పాలిత ప్రాంతం గా తిరిగి ఏర్పాటు- చేయడం వల్ల రాజ్యాంగం లోని 7వ భాగంలోని 3వ అధ్యాయంలోని నిబంధనలు వర్తించబోవని జస్టిస్ సూర్యకాంత్ ఆధ్వర్యంలోని ధర్మాసనం స్పష్టం చేసింది. జమ్మూకశ్మీర్ కేంద్ర పాలిత ప్రాంతంలో మాత్రమే డీలిమి టేషన్ ప్రక్రియ చేపట్టి, ఆంధ్రప్రదేశ్, తెలంగాణలను మినహాయించడం రాజ్యాంగ విరుద్ధమన్న వాదనను కూడా కోర్టు తిరస్కరించింది. రాజ్యాంగం ఆర్టికల్ 170(3) ప్రకారం డీలిమిటేషన్ కోసం వచ్చిన పిటిషన్ ను స్వీకరించడానికి వీలు లేదని కోర్టు పేర్కొంది. ఆంధ్రప్రదేశ్ పునర్ వ్యవస్థికరణ చట్టం లోని సెక్షన్ 25 డీలిమిటేషన్ కు సంబంధించిన రాజ్యాంగం ఆర్టికల్ 170కి లోబడి ఉందని, దీని ప్రకారం 2026 లో చేపట్టనున్న జనాభా లెక్కల షెడ్యూల్ గణాంకాలను ప్రచురించిన తర్వాత మాత్రమే డీలిమిటేషన్ నిర్వహించవచ్చని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.అంతకు ముందు విచారణ సందర్భంగా పిటిషనర్ తరుపు న్యాయవాది తన వాదనలను వినిపిస్తూ, ఏపీ, తెలంగాణాలను మినహాయించి, కొత్తగా ఏర్పడిన జమ్మూకశ్మీర్ కేంద్ర పాలిత ప్రాంతంలోనే అసెంబ్లీ, పార్లమెంటరీ నియోజకవర్గాల డీలిమిటేషన్ చేపట్టడం అసమంజసం, రాజ్యాంగ విరుద్ధమని పేర్కొన్నారు. జమ్మూ కశ్మీర్ కోసం చేపట్టిన డీలిమిటేషన్ ప్రక్రియను ప్రస్తావిస్తూ, ఆంధప్రదేశ్ పునరవ్య వస్థీకరణ చట్టం అమలులోకి వచ్చిన తర్వాత నియమింపబడిన ఏకై-క కమిషన్ ఈ డీలిమిటేషన్ కమిషన్ అని పిటి షనర్ తరుపు న్యాయవాది వాదించారు. ఈ సందర్భంలో సుప్రీంకోర్టు జస్టిస్ జోక్యం చేసుకుంటూ, కేంద్రం ఎప్పుడు డీలి మిటేషన్ చట్టం చేసినా అది అన్ని రాష్ట్రాలకు ఒకే విధంగా వర్తింపజేయాలన్నది మీ ఉద్దేశ్యమా అని న్యాయవాదిని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం తరు పున హాజరైన అదనపు సొలిసిటర్ జనరల్ కె.ఎం. నటరాజ్ తన వాదనలో ఆంధప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టంలోని సెక్షన్ 26ను ఎత్తిచూపారు. ఈ రాష్ట్రాలు డీలిమిటేషన్ ప్రక్రియకోసం 2026 జనాభా లెక్కలవరకూ వేచి ఉండవలసిందేనని పేర్కొన్నారు. డీలిమిటేషన్ అనేది పెద్దఎత్తున చేపట్ట వలసిన కసరత్తు అనీ, రాత్రికి రాత్రే దీనిని చేపట్టలేమని నాగరాజ్ వాదించారు. 2022లో ప్రొఫెసర్ పురుషోత్తంరెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ కోటేశ్వర్‌సింగ్ ధర్మాసనం తుది ఉత్తర్వులు జారీ చేసింది. ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టంలోని సెక్షన్ 26 ప్రకారం నియోజకవర్గాల పెంపు ప్రతిపాదనకు ఆదేశాలు ఇవ్వాలని పిటిషనర్ కోరారు. జమ్ముకశ్మీర్‌లో పునర్విభజన చేసే సమయంలో ఏపీ విభజన చట్టాన్ని పక్కన పెట్టి రాజ్యాంగ విరుద్ధంగా వ్యవహరించారని పేర్కొన్నారు. దీనికి ధర్మాసనం స్పందిస్తూ..170(3) అధికరణం ప్రకారం ఏపీ విభజన చట్టంలో సెక్షన్ 26కి పరిమితి ఉందని తెలిపింది. కేంద్ర పాలిత ప్రాంతాలతో పోల్చినప్పుడు రాష్ట్రాల్లో డీలిమిటేషన్‌కు సంబంధించిన నిబంధనలు భిన్నంగా ఉంటాయని సర్వోన్నత న్యాయస్థానం వ్యాఖ్యానించింది. జమ్మూ కశ్మీర్‌పై ప్రత్యేక దృష్టి సారించారన్న పిటిషనర్ వాదనను న్యాయస్థానం తిరస్కరించింది. జమ్మూకశ్మీర్ కోసం జారీ చేసిన నియోజకవర్గాల పునర్విభజన నోటిఫికేషన్ నుంచి ఆంధ్రప్రదేశ్, తెలంగాణను మినహాయించడం.. ఏకపక్షం, వివక్ష కాదని స్పష్టం చెప్తూ పురుషోత్తం రెడ్డి పిటిషన్ సుప్రీంకోర్టు కొట్టివేసింది.



# బెంగాల్ తీరం దాటిన వాయుగుండం

## నాలుగు రోజుల పాటు తేలికపాటి వర్షాలు

**హైదరాబాద్,జూలై25(సమయజ్యోతి):**

వాయువ్య బంగాళాఖాతం, బెంగాల్ తీర ప్రాంతంలో ఏర్పడిన వాయుగుండం పశ్చియ వాయువ్య దిశగా కదిలి ఉదయం బెంగాల్-బంగ్లా తీరాలను దాటిందని వాతావరణశాఖ తెలిపింది. సాగర్ ద్వీపానికి 80 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉందని పేర్కొంది. రాబోయే 24గంటల్లో ఉత్తర ఒడిశా, జార్ఖండ్ మీదుగా వాయువ్య, పశ్చిమ దిశగా కదిలే అవకాశం ఉందని తెలిపింది. ఉత్తరప్రదేశ్, ఉత్తర ఛత్తీస్‌గఢ్, ఒడిశా మీదుగా వాయుగుండం కేంద్రం వరకు ఉపరితల ద్రోణి సగటు- సముద్రమట్టానికి 4.5 కిలోమీటర్ల ఎత్తు వరకు కొనసాగుతుందని పేర్కొంది. ఇదిలా ఉండగా.. రాగల నాలుగురోజులు రాష్ట్రంలో తేలికపాటి నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. శుక్రవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జయశంకర్, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, హన్మకొండ, జనగాం, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని పేర్కొంది. శనివారం రాష్ట్రవ్యాప్తంగా అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, బలమైన ఈదురుగాలులతో కూడిన వానలు పడే అవకాశాలున్నాయని వివరించింది. ఆదివారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వివరించింది. సోమవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వివరించింది. ఇదిలా ఉండగా.. గడిచిన 24 గంటల్లో రాష్ట్రవ్యాప్తంగా పలుచోట్ల తేలికపాటి నుంచి భారీ వర్షాలు కురిశాయి. నిజామాబాద్, వికారాబాద్, కొత్తగూడెం, ఖమ్మం, ములుగు, వరంగల్, జనగాం, జయశంకర్, పెద్దపల్లి, మంచిర్యాల, కుమ్రంభీం ఆసిఫాబాద్‌లో వర్షాలు కురిశాయి. అత్యధికంగా ఆసిఫాబాద్ జిల్లా రవీంద్రనగర్‌లో 7.5, కౌటాలలో 7.4, లోనవెల్లి 6.7 సెంటీ-మీటర్ల భారీ వర్షపాతం నమోదైంది.

## తెలంగాణలో పిజి ఈసెట్, లాసెట్ అడ్మిషన్ల షెడ్యూల్ విడుదల

**హైదరాబాద్,జూలై25(సమయజ్యోతి):**

తెలంగాణలో పిజి ఈసెట్, లాసెట్ అడ్మిషన్ల షెడ్యూల్ విడుదలైంది. ఈ నెల 26న నోటిఫికేషన్ జారీ చేయనున్నట్లు- అధికారులు తెలిపారు. ఆగస్ట్ 1నుండి 9 వరకు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్‌కు అవకాశం కల్పించారు. 11,12 తేదీల్లో మొదటి విడత వెబ్ ఆప్షన్లు, 16న సీట్ల కేటాయింపు చేపట్టనున్నారు. ఆగస్ట్ 18 నుండి 21 వరకు కాలేజీల్లో విద్యార్థులు రిపోర్ట్ చేయాల్సి వుంటు-ందని అన్నారు. లాసెట్ అడ్మిషన్లకు ఆగస్ట్ 4 నుండి 14 వరకు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్లకు అనుమతి ఇచ్చారు. 16,17 తేదీల్లో వెబ్ ఆప్షన్లు, 22 సీట్ల కేటాయింపు చేపట్టనున్నారు. 22 నుండి 25 వరకు సెల్ఫ్ రిపోర్టింగ్‌కు అవకాశం ఉంది.

## ఉమ్మడి పది జిల్లాలకు ప్రత్యేక అధికారుల నియామకం

**హైదరాబాద్,జూలై25(సమయజ్యోతి):**

తెలంగాణలోని పది ఉమ్మడి జిల్లాలకు ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియమించింది. ఈ మేరకు ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారిగా సీ హరికిరణ్, కరీంనగర్ ప్రత్యేక అధికారిగా సర్ఫరాజ్ అహ్మద్, నిజామాబాద్ ప్రత్యేక అధికారిగా ఆర్ హన్మంతు, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ప్రత్యేకాధికారిగా డీ దివ్యను నియమించింది.

# పదవీవిరమణ తరవాత పదవులు స్వీకరించను

## ప్రధాన న్యాయమూర్తి గవాయ్ స్పష్టీకరణ

**ముంబై,జూలై25(సమయజ్యోతి):**

పదవీవిరమణ అనంతరం తాను ఏ ప్రభుత్వ పదవినీ స్వీకరించబోనని భారత ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్.గవాయి పేర్కొన్నారు. శుక్రవారం మహారాష్ట్రలోని అమరావతి జిల్లాలోని తన స్వస్థలమైన దారాపూర్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. తన పదవీ విరమణ తర్వాత తాను ఏ ప్రభుత్వ పదవిని అంగీకరించకూడదని నిర్ణయించుకున్నాను. పదవీవిరమణ తర్వాత తనకు అధిక సమయం లభిస్తుంది. దారాపూర్, అమరావతి మరియు నాగ్‌పూర్‌లలో ఉండేందుకు ప్రయత్నిస్తానని అన్నారు. ఈ ఏడాది నవంబర్‌లో జస్టిస్ బి.ఆర్.గవాయి పదవీ విరమణ చేయనున్నారు. గ్రామానికి చేరుకున్నజస్టిస్ బి.ఆర్.గవాయికి ప్రజలు భారీ సంఖ్యలో స్వాగతం పలికారు. తన తండ్రి, కేరళ, బీహార్‌ల మాజీ గవర్నర్ ఆర్.ఎస్.గవాయి స్మారక చిహ్నం వద్ద పుష్ప గుచ్ఛాలు ఉంచి నివాళులు అర్పించారు. అనంతరం దారాపూర్ వెళ్ళే మార్గంలో తన తండ్రి పేరు మీద నిర్మిస్తోన్న భారీ గేటు-కు శంకుస్థాపన చేశారు. శుక్రవారం సాయంత్రం అమరావతి జిల్లాలోని దర్యాపూర్ పట్టణంలో ఒక కోర్టు భవనాన్ని ప్రారంభించనున్నారు. అలాగే శనివారం అమరావతి జిల్లా సెషన్స్ కోర్టులో టి.ఆర్. గిల్డా మెమోరియల్ ఇ-లైబ్రరీని ప్రారంభించనున్నారు.

# తెలంగాణలో ఫోన్లు ట్యాప్ చేస్తున్నారు

## ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆరోపణల

**హైదరాబాద్,జూలై25(సమయజ్యోతి):**

సీఎం రేవంత్ రెడ్డి దౌర్జన్యంగా వ్యవహరిస్తున్నారని ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ పార్టీ నేతల ఫోన్లను ట్యాపింగ్ చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్, బీజేపీ నేతల ఫోన్లు కూడా ట్యాప్ అవుతున్నాయని ఆరోపించారు. హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ.. కేసీఆర్, కేటీ-ఆర్, హరీశ్‌రావు ఫోన్లను ట్యాపింగ్ చేస్తున్నారని అన్నారు. రేవంత్ రెడ్డి డ్రామాలు ఆడటం తప్ప.. ఒక్క పనికూడా చేయడం లేదని పాడి కౌశిక్ రెడ్డి విమర్శించారు. ప్రైవేటు- హ్యాకర్లతో హీరోయిన్ల ఫోన్లకు రేవంత్ రెడ్డి హ్యాక్ చేయిస్తున్నారని ఆరోపించారు. మైహోంభుజాలో ఏ హీరోయిన్ దగ్గరకు వెళ్లావో కూడా మాకు తెలుసని సీఎం రేవంత్ రెడ్డిని ఉద్దేశించి అన్నారు. నువ్వు తిరిగిన 16 మంది విషయాలు కూడా తెలుసని స్పష్టం చేశారు. ఫోన్లు ట్యాపింగ్ చేస్తున్నందుకు రేవంత్ రెడ్డిపై ఈడీ, సీబీఐ విచారణ చేయాలని కోరారు. బ్రోకర్లతో కలిసి సినీ ఇండస్ట్రీలో ఉన్న వారి ఫోన్లను రేవంత్ రెడ్డి ట్యాపింగ్ చేయిస్తున్నారని ఆరోపించారు. తన ఫోన్ హ్యాక్ చేస్తున్నారని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినప్పటికీ కేసు నమోదు చేయలేదని తెలిపారు. తన భార్య ఫోన్ కూడా హ్యాక్ చేశారని పేర్కొన్నారు. ఫోన్లు ట్యాప్ చేస్తున్నట్లు- సీఎం రేవంత్ రెడ్డి మంత్రులకు చెప్పాడని అన్నారు. శుక్రవారం కేబినెట్ మీటింగ్ జరగాల్సి ఉందని.. కానీ తమ ఫోన్లు ట్యాప్ చేస్తున్నారని చెప్పేందుకు మంత్రులంతా ఢిల్లీకి వెళ్లారని పాడి కౌశిక్ రెడ్డి తెలిపారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై ఢిల్లీలో పెద్ద పంచాయతీ అవుతుందని పేర్కొన్నారు. అందుకే కేబినెట్ సమావేశం రద్దు చేసుకుని ఢిల్లీలో పంచాయతీ నడుస్తుందని చెప్పారు.

# సోనియా లేఖ ఆస్కార్ లాంటిదని అనడం దారుణం

## తెలంగాణ ఆత్మగౌరవం రేవంత్ తాకట్టు మండిపడ్డ బిఆర్ఎస్ ఎమ్మెల్యే వివేకానంద

**హైదరాబాద్,జూలై25(సమయజ్యోతి):**

బీసీ రిజర్వేషన్ల అంశం, సోనియా లేఖపై సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ నాయకులు తీవ్రంగా మండిపడ్డారు. తెలంగాణ భవన్‌లో ఎమ్మెల్యే పట్నం వివేకానంద, బీఆర్ఎస్ నేత క్యామ్ మల్లేశ్ బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో రేవంత్ వ్యాఖ్యలను ఘాటుగా తప్పుబట్టారు. ఎమ్మెల్యే వివేకానంద మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి సోనియా గాంధీ రాసిన లేఖను తనకు ఆస్కార్ లాంటిదని రేవంత్ ప్రజలను తప్పు దోవ పట్టిస్తున్నారన్నారు. అందులో ఆమె కేవలం పవర్ పాయింట్ సమావేశానికి తాను హాజరు కాలేనన్న అంశాన్ని మాత్రమే ప్రస్తావించిందని పేర్కొన్నారు. సీఎం రేవంత్ గాంధీ కుటుంబానికి చిరునవ్వులు పండించే ప్రయత్నంలో ప్రజల ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టారని ధ్వజమెత్తారు. బీసీ డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీలు అమలు చేయకుండా కొత్త డ్రామాకు తెరలేపారని విమర్శించారు. సీఎం రేవంత్ అసత్యాలతో బీసీలకు 42 రిజర్వేషన్లు సాధ్యం కాదని తెలిసి కూడా ప్రజలను మభ్యపెడుతున్నారు. ఆయన నటనకు ఆస్కార్ అవార్డు ఇవ్వాల్సిందే, లేకపోతే భాస్కర్ అవార్డు అయినా ఇవ్వొచ్చు అన్నారు. ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్‌ను కించపరిచేలా చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నామని ఆయన అన్నారు. సీఎం రేవంత్ లాగా బ్యాగులు మోసి రాజకీయాల్లో పైకి రాలేదని, ప్రజాసేవతోనే మేము రాజకీయాల్లోకి వచ్చాం అని అన్నారు. ఇక బీఆర్ఎస్ నేత క్యామ్ మల్లేశ్ మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి అబద్ధాల ద్వారా అధికారంలోకి వచ్చారు. అటువంటి వారికి ఆస్కార్ అవార్డు ఇవ్వాలన్నారు. సీఎం రేవంత్ వ్యాఖ్యలు బీసీలను, సామాజిక గౌరవాన్ని అవమానించడమేనని వ్యాఖ్యానించారు. సీఎం రేవంత్ రెడ్డి, చేపలు పట్టేవారిని మంత్రి చేశాను, బట్టలు ఉతికేవారిని ఎమ్మెల్యే చేశానన్న వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. కేటీ-ఆర్ వ్యక్తిత్వంపై కాంగ్రెస్ నాయకులు దూషణలు చేస్తున్నారని మల్లేశ్ మండిపడ్డారు. కేటీ-ఆర్ హీరోయిన్లకు ఫోన్ చేస్తుంటే, మీరు డోర్ దగ్గర కావలిచేస్తున్నారా..? అంటూ కౌంటర్ వేశారు. అలాగే పార్టీ మారిన నేతలపై కూడా మల్లేశ్ తీవ్రంగా స్పందిస్తూ.. అలాంటి పిచ్చికుక్కలను తొండలెక్కించి కొట్టాలి.. రేవంత్ కూడా భవిష్యత్తులో వారిపై వాత పెడతాడన్నారు.

# రాజస్థాన్‌లో ఘోర దుర్ఘటన

## పాఠశాల కూలి ఏడురుగురు మృతి

**జయపుర,జూలై25(సమయజ్యోతి):**

రాజస్థాన్ లోని ఝూలవర్ లో ప్రభుత్వ పాఠశాల భవనం కుప్పకూలిన ఘటనలో మృతుల సంఖ్య ఏడుకు పెరిగింది. శుక్రవారం ఉదయం 8.30 గంటల సమయంలో ఝూలవర్ జిల్లా మనోహర్ థానాలోని పిప్లోడి ప్రభుత్వ పాఠశాల భవనం ఒక్కసారిగా కూలిపింది. ఈ ప్రమాదంలో నలుగురు చిన్నారులు అక్కడికక్కడే మరణించారు. మరో ముగ్గురు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయారు. దాంతో మొత్తం మృతుల సంఖ్య ఏడుకు పెరిగింది. ఈ ప్రమాదంలో సుమారుగా మరో 40 మంది విద్యార్థులు శిథిలాల కింద చిక్కుకుపోయినట్లు- తెలుస్తోంది. ప్రమాద సమాచారం అందుకున్న అధికారులు, సహాయక సంబ్బంది హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. శిథిలాల కింద చిక్కుకున్న వారిని రక్షించేందుకు యత్నిస్తున్నారు. ఈ ఘటనలో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు అనుమానిస్తున్నారు. కాగా శిథిలావస్థకు చేరిన పాఠశాల భవనంపై గ్రామస్తులు ఇప్పటికే పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేశారు. అయినప్పటికీ ఎవరూ పట్టించుకోక పోవడంతో వర్షం కారణంగా బిల్డింగ్ గోడ కూలిపోయింది. అధికారుల నిర్లక్ష్యంవల్ల ప్రమాదం జరిగిందని స్థానికులు మండిపడుతున్నారు.

# అక్రమ మైనింగ్ కేసులో శ్రీలక్ష్మికి చుక్కెదురు

## రివిజన్ పిటిషన్‌ను కొట్టేసిన తెలంగాణ హైకోర్టు

**హైదరాబాద్,జూలై25(సమయజ్యోతి):**

ఓబుళాపురం అక్రమ మైనింగ్ కేసులో ఐఏఎస్ అధికారి శ్రీలక్ష్మికి తెలంగాణ హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. తనను నిర్దోషిగా ప్రకటించాలంటూ ఆమె ఉన్నత న్యాయస్థానంలో రివిజన్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ జరిపిన ధర్మాసనం ఆమె పిటిషన్‌ను కొట్టివేసింది. ఓఎంసీ కేసులో శ్రీలక్ష్మిని న్యాయస్థానం ఇప్పటికే నిందితురాలిగా తేల్చింది. కోర్టు తీర్పుతో ఆమె పాత్రపై సీబీఐ విచారణ జరపనుంది. ఓబుళాపురం మైనింగ్ కేసులో వై.శ్రీలక్ష్మి దాఖలు చేసిన డిశ్చార్జి పిటిషన్‌ను 2022 అక్టోబరులో సీబీఐ కోర్టు కొట్టేసింది. దీన్ని సవాలు చేస్తూ ఆమె తెలంగాణ హైకోర్టులో రివిజన్ పిటిషన్ దాఖలుచేశారు. ఉమ్మడి ఎపిలో 2006లో శ్రీలక్ష్మి పరిశ్రమల శాఖ కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన తరువాతే ఓఎంసీ మైనింగ్ లీజ్ వ్యవహారం ముందుకు సాగిందని సీబీఐ తరఫు న్యాయవాది హైకోర్టులో వాదించారు. ఓఎంసీ లీజులు కట్టబెట్టడానికి అమె అన్ని రకాలుగా అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని సీబీఐ తెలిపింది. ఈ కేసులో ఆరో నిందితురాలైన శ్రీలక్ష్మి.. వాస్తవాలను తొక్కిపెట్టి మరోసారి ఇక్కడ పిటిషన్ దాఖలు చేశారంటూ తెలంగాణ హైకోర్టుకు సీబీఐ నివేదించింది. గతంలో దీనిపై విచారించిన ఉన్నత న్యాయస్థానం.. శ్రీలక్ష్మి పిటిషన్‌ను అనుమతించింది. ఆమెను కేసు నుంచి తప్పిస్తూ తీర్పు వెలువరించింది. దీంతో సీబీఐ సుప్రీంకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. దీనిపై విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం.. సీబీఐ వాదన వినకుండా ఉత్తర్వులు జారీచేయడం సరికాదని అభిప్రాయపడింది. ఇరుపక్షాల వాదనలను పరిగణనలోకి తీసుకుని తాజాగా విచారణ చేపట్టాలంటూ ఈ పిటిషన్‌ను తిరిగి హైకోర్టుకు పంపింది. దీన్ని మూడు నెలల్లో తేల్చాలని ఆదేశించింది. గతంలో ఇదే కేసులో ఆమె పిటిషన్లను ఈ హైకోర్టు కొట్టేసిందని తెలిపింది. ఈ విషయాన్ని ప్రస్తుత రివిజన్ పిటిషన్‌లో ప్రస్తావించకుండా మరోసారి పిటిషన్ దాఖలు చేశారంది. ఓఎంసీకి లీజుల మంజూరులో అధికార దుర్వినియోగానికి పాల్పడినట్లు- స్పష్టమైన ఆధారాలున్నాయని, కింది కోర్టులో విచారణను ఎదుర్కోవాల్సిందేనని తెలిపింది. సీబీఐ వాదనలను పరిగణలోకి తీసుకున్న హైకోర్టు శ్రీలక్ష్మి పిటిషన్‌ను తోసిపుచ్చింది.



# జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం

**కాంగ్రెస్ పార్టీ తోనే సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు, మాజీ జిల్లా రైతు బంధు అధ్యక్షులు గోపాల్ యాదవ్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు పద్మజ , రామకృష్ణ వీరితో పాటు బిజేపి, బిఆర్ఎస్ పార్టీ నుంచి 500 మందికార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరిక**

**కష్టపడే వారికి కాంగ్రెస్ పార్టీ లో తప్పక సముచిత స్థానం ఉంటుంది.**

**కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన ఎమ్మెల్యే...**



**మహబూబ్ నగర్ (సమయజ్యోతి జిల్లా ప్రతినిధి)జులై 25**

కాంగ్రెస్ పార్టీ తోనే సామాజిక న్యాయం సాధ్యం అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై మహబూబ్ నగర్ నియోజకవర్గానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు, మాజీ జిల్లా రైతు బంధు అధ్యక్షులు గోపాల్ యాదవ్, మహబూబ్ నగర్ మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు పద్మజ గోపాల్ యాదవ్, రామకృష్ణ మరియు 14 వ వార్డుకు చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు కుర్వ సత్యం ఆధ్వర్యంలో భారీగా నాయకులు కార్యకర్తలు ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో జరుగుతున్న అభివృద్ధి గత 75 సంవత్సరాల కాలంలో ఎన్నడూ జరగలేదన్నారు. గత 16 నెలల కాలంలో సుమారు 260 కోట్ల రూపాయలతో మహబూబ్ నగర్ లో సమాంతరంగా అభివృద్ధి చేశామని , ప్రతి కాలనీల్లో రోడ్లు, డ్రైనేజీలను ఇతర అభివృద్ధి పనులను పూర్తి చేశామన్నారు. ఎవరికి ఊహాకందని రీతిలో మహబూబ్ నగర్ లో అభివృద్ధి పరుగులు పెడుతుందన్నారు. వివిధ రాష్ట్రాల్లో ఉన్న ఎందరో ముఖ్యమంత్రులు బిసి రిజర్వేషన్ కోసం పోరాటం చేయలేదని కాని మన మహబూబ్ నగర్ బిడ్డ రేవంత్ రెడ్డి బిసి బిడ్డలకు రాజ్యాధికారం ఇవ్వాలి అని భావించి నిపుణుల కమిటీ ఏర్పాటు చేసి, క్యాబినెట్ లో చర్చించి ఆర్డినెన్సును చేసి కేంద్రానికి పంపించారని ఆయన చెప్పారు. బిసి రిజర్వేషన్ కోసం మానవ ప్రయత్నంగా ఎన్ని ప్రయత్నాలు చేయాలో వాటినన్నింటినీ ముఖ్యమంత్రి చేశారని ఆయన గుర్తు చేశారు. గత పదేండ్ల కాలంలో బిఆర్ఎస్ పెద్దలు ముఖ్యమంత్రి పీఠాన్ని, పార్టీ అధ్యక్ష పదవిని ఎప్పుడైనా వదులుకున్నారా అని ఆయన ప్రశ్నించారు. బిసి నాయకులను బిఆర్ఎస్ పార్టీ కనీసం గౌరవించలేదని ఆయన మండిపడ్డారు. కానీ కాంగ్రెస్ లో సామాజిక న్యాయం ఉంటుందని అందుకే ఒక దళిత నాయకుడైన మల్లికార్జున్ కార్గే ని పార్టీ జాతీయ అధ్యక్షులుగా , ఒక బిసి నాయకుడైన మహేష్ కుమార్ గౌడ్ ని రాష్ట్ర పిసిసి అధ్యక్షుడుగా నియమించిందని ఆయన చెప్పారు. గతంలో సైతం ఎందరినో బిసిలనే పిసిసి అధ్యక్షులుగా నియమించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది అని ఆయన స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వ సహాకారం తోటి, రాష్ట్ర ముఖ్యమంత్రి సహాకారం తోటి తెలంగాణ రాష్ట్రంలోనే అత్యధికంగా నిధులు తెచ్చి, మహబూబ్ నగర్ ను బ్రహ్మాండంగా అభివృద్ధి చేసుకునే సువర్ణ అవకాశం మనకు రేవంత్ రెడ్డి రూపంలో వచ్చిందని , కాబట్టి ప్రతి మహబూబ్ నగర్ బిడ్డ రేవంత్ రెడ్డి కి వెన్నుదన్నుగా నిలబడాల్సిన అవసరం ఉందన్నారు. సాక్షాత్తు రాహుల్ గాంధీ కూడా రేవంత్ రెడ్డి బిసి రిజర్వేషన్ కోసం చేస్తున్న కృషిని కొనియాడారు అని, తెలంగాణ మోడల్ ను దేశం మొత్తం అనుకరిస్తుందని రాహుల్ గాంధీ చెప్పడం జరిగిందని ఆయన తెలిపారు. ఒక చిన్న రాష్ట్రమైన తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయిన రేవంత్ రెడ్డి బిసి రిజర్వేషన్ కోసం ఆర్డినెన్సును చేయడంతో దేశం మొత్తం చర్చ జరుగుతోంది అని, ఆయన చెప్పారు . కాంగ్రెస్ పార్టీ అన్నివిధాలా రేవంత్ రెడ్డి కి అండగా ఉంది కాబట్టి అద్భుతమైన విజయం బిసి లకు 42% రిజర్వేషన్ స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇవ్వాలనే నిర్ణయం అని, రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని ఆయన స్పష్టం చేశారు. రానున్న ఎన్నికల్లో మన మహబూబ్ నగర్ కార్పోరేషన్ లో 60 స్థానాల్లో 60 స్థానాలను మన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకొని మహబూబ్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ లో కాంగ్రెస్ జెండా ఎగరవేయాలని, గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచే అభ్యర్థులు విజయం సాధించాలని అందుకు అనుగుణంగా మనందరం కలిసి కట్టుగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, వైస్ చైర్మన్ పెద్ద విజయ్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎన్ పి వెంకటేష్, మారేపల్లి సురేందర్ రెడ్డి, అమరేందర్ రాజు, చల్వగాలి రాఘవేందర్, సత్తూర్ చంద్రకుమార్ గౌడ్, టి పిసిసి అధికార ప్రతినిధి జహీర్ అక్తర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు వసంత, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ సాయి బాబా,గంజి ఆంజనేయులు, ఐఎన్టీయుసి రాములు యాదవ్, ఫయాజ్, అవేజ్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, సుధాకర్ రెడ్డి, బండి మల్లేష్, అజ్మత్ అలి, సిజె బెనహర్, ఏర్పుల నాగరాజు , క్రిస్టియన్ మైనారిటీ నాయకులు రవికుమార్, జేసిఆర్ , అక్బర్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# గూడూరు మండలానికి యూరియా సరఫరా

## రైతులు ఆందోళన చెందవద్దని వ్యవసాయ శాఖ సూచన

**సమయజ్యోతి (గూడూరు ప్రతినిధి )జులై 25**

మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రంలో మొత్తం 100 టన్నుల యూరియాను ప్రభుత్వం సరఫరా చేసింది. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా ఈ సరఫరా నిర్వహించబడింది. ఇందులో భాగంగా గూడూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘానికి 40 టన్నులు, అపరాజుపల్లి సహకార సంఘానికి 20 టన్నులు, అగ్రోస్ రైతు సేవా కేంద్రం గూడూరుకు 20 టన్నులు, రైతు సేవా కేంద్రం గాజులగట్టుకు 20 టన్నుల యూరియా అందించబడినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ శాఖ అధికారి ఎండి అబ్దుల్ మలిక్ మీడియాతో మాట్లాడుతూ, "రైతులు ఎలాంటి ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదు. యూరియా రోజువారీగా సెంటర్లకు సరఫరా అవుతుంది. కృత్రిమ కొరత సృష్టించే ప్రయత్నాలు మంచివి కావు. మండలంలో అందరికీ యూరియా బస్తాలు అందుబాటులో ఉంటాయి," అని స్పష్టం చేశారు. అదేవిధంగా, యూరియాను మోతాదుకు మించి వాడరాదని, నిల్వ చేసుకోవద్దని రైతులకు సూచించారు. యూరియాను సముచిత మోతాదులో మాత్రమే వినియోగించాలి అని ఆయన సూచించారు. అధికారులు ఇప్పటికే సరఫరా కేంద్రాల వద్ద పరిస్థితిని సమీక్షిస్తున్నట్లు సమాచారం.



# ఈత మొక్కలు నాటిన ఎక్సైజ్ అధికారులు

**పాపన్నపేట, 25 జూలై, (సమయజ్యోతి రిపోర్టర్ ):**

వనమహోత్సవంలో భాగంగా పాపన్నపేట మండల పరిధిలోని కొడపాకలో శుక్రవారం ఎక్సైజ్ అధికారులు ఈత మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ సిఐ నాగేశ్వరరావు మాట్లాడుతూ.. ప్రజలకు కల్తీ లేకుండా స్వచ్ఛమైన కల్లును అందించాలంటే కల్లు గీత కార్మికులు ఈత మొక్కలు నాటడం ద్వారానే సాధ్యమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్ఐ మాన్ సింగ్, కానిస్టేబుళ్లు వెంకటేశం, నరేష్, వేణు, సురేష్ తో పాటు కళ్ళు గీత కార్మికులు సంతోష్ గౌడ్, విఠల్ గౌడ్, సాయాగౌడ్, సంగయ్య తదితరులు పాల్గొన్నారు.



# రాజధాని అమరావతిపై దుష్ప్రచారాలు

## పనిగట్టుకుని చేసేవాటిని నమ్మకండి అమరావతి

## నిర్మాణాలు పరిశీలించిన మంత్రి నారాయణ

**అమరావతి,జూలై25 (సమయజ్యోతి):**

రాజధాని నిర్మాణంపై కొంతమంది పనిగట్టుకుని చేసే దుష్ప్రచారాలు నమ్మవద్దని మంత్రి నారాయణ అన్నారు...ప్రజలకు,అమరావతి రైతులకు ఇచ్చిన మాట ప్రకారం మూడేళ్లలో ఖచ్చితంగా నూటికి నూరు శాతం రాజధాని పనులు పూర్తిచేసి తీరుతామన్నారు. అమరావతిలో జరుగుతున్న ప్రభుత్వ భవనాల నిర్మాణ పనులను పరిశీలించారు మంత్రి...సీఆర్డీఏ ఇంజినీర్లతో కలిసి నేలపాడులోని నాన్ గెజిటెడ్ అధికారులు,గెజిటెడ్ అధికారులు టైప్ -1,-టైప్ -2,గ్రూప్ -డి ఉద్యోగుల క్వార్టర్లను పరిశీలించారు... అక్కడ పనులు జరుగుతున్న వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆ తర్వాత నేలపాడులో మీడియాతో మంత్రిమాట్లాడారు. గత ప్రభుత్వం అమరావతిపై కక్షతో ప్రజల సొమ్మును దుర్వినియోగం చేసింది...ఆర్థిక వ్యవస్థను సర్వనాశనం చేసింది...అమరావతి విషయంలో తీసుకున్న నిర్ణయాలతో వాటిని సరిదిద్దేందుకు ఏడాది పట్టింది...పాత -టె-ండర్లు రద్దు చేయలేదు.కాంట్రాక్టర్లకు డబ్బులు చెల్లించలేదు...న్యాయపరమైన సమస్యలు రాకుండా ఉండేందుకు కమిటీ-లు వేసి అన్నీ పరిష్కరించాల్సి వచ్చింది..ఆ తర్వాత గతంలో మధ్యలో నిలిచిపోయిన నిర్మాణాల పటిష్టత విషయంలో ఐఐటీ-చెన్నై,ఐఐటీ- హైదరాబాద్ నిపుణులతో కమిటీ-లు వేసాం...ఎట్టకేలకు అన్ని నివేదికల ఆధారంగా తిరిగి కొత్తగా టెండర్లు పిలిచి పనులు ప్రారంభించాం...ప్రస్తుతం అమరావతిలో సుమారు పదివేల మంది కార్మికులు పనిచేస్తున్నారు...అవసరమైన యంత్రాలు కూడా ఇప్పటికే పనుల్లో ఉన్నాయి...నాన్ - గెజిటెడ్ ఆఫీసర్స్ కోసం మొత్తం 21 టవర్లలో 1995 ఫ్లాట్లు- నిర్మిస్తున్నాం...వీటిలో 9 టవర్ల నిర్మాణం పూర్తయింది...మిగతా టవర్ల నిర్మాణం డిసెంబర్ నెలాఖరుకు పూర్తవుతుంది...ఇక గెజిటెడ్ ఆఫీసర్ల కోసం మొత్తం 14 టవర్లలో 1140 ఫ్లాట్లు- నిర్మిస్తున్నాం...వీటిలో 11 టవర్ల నిర్మాణం పూర్తయింది...మరో 5 టవర్ల నిర్మాణం వేగంగా జరుగుతుంది...భవనాల నిర్మాణాలతో పాటు- రోడ్లు,తాగునీరు,డ్రైనేజి నిర్మాణాలు కూడా సమాంతరంగా జరుగుతున్నాయి..మొత్తం 4000 ఫ్లాట్ల నిర్మాణంతో ఒక టౌన్ షిప్ తయారుకానుంది..కేవలం భవనాల నిర్మాణం మాత్రమే కాకుండా ఇక్కడ నివాసం ఉండే వారికోసం అవసరమైన అన్ని వసతులు కల్పిస్తున్నాం.

# రాజస్థాన్‌లో ఘోర దుర్ఘటన

## పాఠశాల కూలి ఏడురుగురు మృతి

**జయపుర,జూలై25(సమయజ్యోతి):**

రాజస్థాన్ లోని ఝాలవర్ లో ప్రభుత్వ పాఠశాల భవనం కుప్పకూలిన ఘటనలో మృతుల సంఖ్య ఏడుకు పెరిగింది. శుక్రవారం ఉదయం 8.30 గంటల సమయంలో ఝాలవర్ జిల్లా మనోహర్ థానాలోని పిప్లోడి ప్రభుత్వ పాఠశాల భవనం ఒక్కసారిగా కూలిపింది. ఈ ప్రమాదంలో నలుగురు చిన్నారులు అక్కడికక్కడే మరణించారు. మరో ముగ్గురు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయారు. దాంతో మొత్తం మృతుల సంఖ్య ఏడుకు పెరిగింది. ఈ ప్రమాదంలో సుమారుగా మరో 40 మంది విద్యార్థులు శిథిలాల కింద చిక్కుకుపోయినట్లు- తెలుస్తోంది. ప్రమాద సమాచారం అందుకున్న అధికారులు, సహాయక సిబ్బంది హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. శిథిలాల కింద చిక్కుకున్న వారిని రక్షించేందుకు యత్నిస్తున్నారు. ఈ ఘటనలో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు అనుమానిస్తున్నారు. కాగా శిథిలావస్థకు చేరిన పాఠశాల భవనంపై గ్రామస్తులు ఇప్పటికే పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేశారు. అయినప్పటికీ ఎవరూ పట్టించుకోక పోవడంతో వర్షం కారణంగా బిల్డింగ్ గోడ కూలిపోయింది. అధికారుల నిర్లక్ష్యంవల్ల ప్రమాదం జరిగిందని స్థానికులు మండిపడుతున్నారు.

# వ్యవసాయం చేసే ప్రతి రైతు భూ చట్టాలపై తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలి

**: రాష్ట్ర వ్యవసాయ కమిషన్ నెంబర్ భూమి సునీల్... లీగల్ ఎం పవర్ మెంట్ అండ్ అసిస్టెన్స్ ఫర్ ఫార్మర్స్ సొసైటీ ( లీఫ్స్) ఆధ్వర్యంలో రైతులకు చట్టాలపై అవగాహన**



**పరిగి (సమయజ్యోతి, ప్రతినిధి) జూలై 25**

వ్యవసాయం చేసే ప్రతి రైతు భూ చట్టాలపై తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని రాష్ట్ర వ్యవసాయ కమిషన్ నెంబర్ భూమి సునీల్ అన్నారు. వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గంలోని పూడూరు, గడిసింగాపూర్ గ్రామాల్లోని రైతు వేదికల్లో శుక్రవారం లీగల్ ఎం పవర్ మెంట్ అండ్ అసిస్టెన్స్ ఫర్ ఫార్మర్స్ సొసైటీ ( లీఫ్స్) ఆధ్వర్యంలో రైతులకు చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ కమిషన్ మెంబర్ భూమి సునీల్ మాట్లాడుతూ.. సాగు విషయంలో భూమి, విత్తనాలు, ఎరువులు సాగునీరు, పంట రుణాలు, పంటలు బీమా, మార్కెటింగ్ తదితర విషయాల్లో రైతులు నేటికీ దగాకు గురవుతూనే ఉన్నారన్నారు. రైతుకు వ్యవసాయానికి ఎంత సంబంధం ఉందో రైతుల చట్టానికి రైతులకు అంతే సంబంధం ఉందన్న విషయాన్ని తెలియజేశారు. విత్తనాలు కొనుగోలు చేసినప్పటి నుంచి పంట పెరిగి ధాన్యం మార్కెట్లో విక్రయించేంతవరకు రైతులకు ఈ చట్టాలు చుట్టాల కంటే ఎక్కువగా ఉపయోగపడతాయి అన్నారు. పంటలు సాగు చేసిన రైతులకు లాభం పొందే విధంగా ఈ చట్టాలు ఉపయోగపడతాయన్న విషయం చాలా మంది రైతులకు తెలియదు అన్నారు. పై అన్ని విషయాల్లో రైతులకు ప్రతిదానికి చట్టం ఉందన్న విషయం తెలుసుకున్నప్పుడే లాభదాయకమైన సాగు ఉంటుందని రైతులకు తెలియజేశారు. రైతులు భూమికి, వ్యవసాయానికి విత్తనాలకు సంబంధించిన హక్కులను తెలుసుకున్నప్పుడే ఎవరితోనైనా మాట్లాడగలిగి, ప్రశ్నించగలుగుతారని ఆయన తెలియాజేశారు. అనంతరం రైతులు భూములకు సంబంధించిన వివిధ సమస్యలు అడగగా అందుకు భూభారతి కమిటీ సభ్యులు భూమి సునీల్ సందేహాలు నివృత్తి చేశారు. పరిగి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భూమన్న గారి పరశురాం రెడ్డి మాట్లాడుతూ..మన భూములకు సంబంధించిన ఎలాంటి సమస్యలు ఉన్న, సందేహాలు ఉన్న మన గ్రామంలోనే మనకు సూచనలు సలహాలు అందించడం చాలా సంతోషకరమైన విషమని రైతులు ఈ సదా అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని రైతు చట్టాలను తెలుసుకోవాలని కోరారు. న్యాయవాది అయి ఉండి, భూభారతి చట్టాన్ని తయారుచేసి రైతుల సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వంతో పనిచేస్తూ ఇలా మన ముందుకు విచ్చేయడం మనం చేసుకున్న అదృష్టం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో . హరి వేంకట ప్రసాద్ ఓఎస్ రైతు సంక్షేమ కమిషన్, జె. శ్రావణి ఉద్యోగి, రైతు సంక్షేమ కమిషన్, లీఫ్ న్యాయవాదులు జీవన్, అభిలాష్, సందీప్, మల్లేష్, రవి, ప్రవీణ్, గున్న రాజేందర్ రెడ్డి భూదాన్ బోర్డు మాజీ చైర్మన్, డీఎస్ లక్ష్మి కుమారి, ఏడీఏ రజిత ఏవో, రాధిక, విజయ్ కుమార్, దివ్య, పరిగి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అయూబ్, మాజీ వైస్ ఎంపీపీ సత్యనారాయణ, నాయకులు వెంకట్ రాములు, తౌర్యనాయక్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక స్వచ్ఛంద సేవ సమితి సంయుక్తంగా కర సేవ

**నర్సంపేట( సమయజ్యోతి ప్రతినిధి) జులై 25**

పరివార్ యోగ సాధకులు శ్రీ పరివార్ స్వచ్ఛంద సాధన సేవ సమితి, నర్సంపేట శాఖ మరియు%×జ×% ఇంపాక్ట్ చత్రపతి క్లబ్ నర్సంపేట. ఆధ్వర్యంలో బొంద బడిలో నర్సంపేటలో కరసేవ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సాధన సేవా సమితి అధ్యక్షులు ఏకాంబరం కన్నెబోయిన ప్రధాన కార్యదర్శి , నర్సంపేట ఇంపాక్ట్ ఇంచార్జ్ వేణు బొప్పరాతి, ఐ సి ఐ చత్రపతి ప్రెసిడెంట్ సదానందం బాపూజీ మరియు క్లబ్ మెంబర్స్, కమిటీ నిర్వాహకులు మరియు కమిటీ సభ్యులు అనిల్ లక్ష్మణ్, విజయ్, రణధీష్ సురేష్,రవి,విశ్వ బంధు,నరేష్ మరియు బాపూజలు సదానందం, వంశీ కృష్ణ నరేంద్ర చారి పాల్గొన్నారు



## ఎమ్మెల్సీ అనంతబాబుకు చుక్కెదురు

## ఎస్సీ,ఎస్టీ కోర్టు విచారణపై స్టేకు నిరాకరణ

అమరావతి,జూలై25(సమయజ్యోతి):

డ్రైవర్ సుబ్రహ్మణ్యాన్ని హతమార్చి డోర్ డెలివరీ చేసిన కేసులో వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబుకు హైకోర్టులో చుక్కెదురైంది. ఈ కేసును పునర్విచారణ చేయాలని రాజమండ్రి ఎస్సీ, ఎస్టీ కోర్టు ఇచ్చిన తీర్పుపై స్టే ఇచ్చేందుకు హైకోర్టు నిరాకరించింది. రాజమండ్రి ఎస్సీ, ఎస్టీ కోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం ఈ కేసు పునర్విచారణ చేసుకోవచ్చని హైకోర్టు స్పష్టతనిచ్చింది. కాగా, ఈ కేసును పునర్విచారణ చేయాలని రాజమండ్రి కోర్టు ఇచ్చిన తీర్పును హైకోర్టులో సవాలు చేస్తు ఎమ్మెల్సీ అనంతబాబు పిటిషన్ వేసిన సంగతి తెలిసిందే. అనంతబాబు పిటిషన్ పై శుక్రవారం హైకోర్టులో విచారణ జరిగింది. హైకోర్టు.. స్టే కు నిరాకరించడంతో ఈ కేసు పునర్విచారణకు అడ్డంకులు తొలగిపోయాయి. దీంతో వైకాపా ఎమ్మెల్సీ అనంతబాబుకు ఏపీ హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. దళిత యువకుడు, మాజీ డ్రైవర్ సుబ్రహ్మణ్యాన్ని హతమార్చి డోర్ డెలివరీ చేసిన కేసులో రాజమహేంద్రవరం ఎస్సీ, ఎస్టీ కోర్టు ఇచ్చిన తీర్పుపై స్టే ఇచ్చేందుకు ఉన్నత న్యాయస్థానం నిరాకరించింది. ఈ కేసులో తదుపరి విచారణ కొనసాగించవచ్చని స్పష్టం చేసింది. 2022 మే 19న కాకినాడలో సుబ్రహ్మణ్యం హత్య జరిగింది. డ్రైవర్‌ను హతమార్చిన ఎమ్మెల్సీ అనంతబాబు.. మృతదేహాన్ని డోర్ డెలివరీ చేసిన ఘటన సంచలనం రేపిన సంగతి తెలిసిందే. హత్య తానే చేశానని అనంతబాబు అంగీకరించారని మీడియా సమా వేశంలో అప్పటి ఎస్పీ రవీంద్రనాథ్‌బాబు వెల్లడించారు. అనంతబాబును రాజమహేంద్రవరం కేంద్ర కారాగారానికి రిమాండ్‌కు పంపారు. తర్వాత మధ్యంతర బెయిల్‌పై విడుదలయ్యారు. తమకు న్యాయం చేయాలని.. ఈ హత్య కేసుపై సీబీఐ విచారణ జరిపి, అనంతబాబుపై చర్యలు తీసుకోవాలని బాధిత కుటు-ంబం కోరింది. కేసు విషయంలో న్యాయం చేస్తామని, నిందితులను శిక్షిస్తామని ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం చెప్పినట్లుగానే మృతుడి తల్లి ఫిర్యాదుపై తదుపరి చర్యలు తీసుకున్నారు. కేసు సమగ్ర దర్యాప్తునకు అనుమతి కోరుతూ ఇటీ-వల ప్రత్యేక దర్యాప్తు బృందం రాజమహేంద్రవరంలోని ఎస్సీ, ఎస్టీ కోర్టును కోరగా.. న్యాయస్థానం అనుమతి ఇచ్చింది. 90 రోజుల్లో సప్లిమెంటరీ ఛార్జ్‌షీట్ దాఖలు చేయాలని ఆదేశాలు జారీ చేసింది. ఆ ఆదేశాలను సవాల్ చేస్తూ అనంతబాబు హైకోర్టును ఆశ్రయించగా ఆయనకు చుక్కెదురైంది.

## కుప్పంలో 250 కుటుంబాల దత్తత

### పి-4 లోగో ఆవిష్కరణలో చంద్రబాబు

అమరావతి,జూలై25(సమయజ్యోతి):

కుప్పం అసెంబ్లీ నియోజకవర్గం కుప్పంలో 250 బంగారు కుటుంబాలను దత్తత తీసుకుంటున్నట్లు- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెల్లడించారు. శుక్రవారం సచివాలయంలో జీరో పావర్టీ పీ4పై సమీక్షలో భాగంగా అధికారులు, ప్రజా ప్రతినిధులతో సీఎం చంద్రబాబు నాయుడు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా పీ4 లోగోను ఆయన ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో పేదరిక నిర్మూలనకు అందరూ కలిసి రావాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటి వరకు 5,74,811 బంగారు కుటుంబాల దత్తత తీసుకున్నట్లు- వివరించారు. బంగారు కుటుంబాలకు సాయం అందించాలని సీఎం చంద్రబాబు నిర్ణయించారు. ఆ క్రమంలో పీ4లో మార్గదర్శులుగా ముఖ్యమంత్రితోపాటు- ఆయన కుటుంబ సభ్యులు భాగస్వాములుగా మారారు. ఈ కాన్ఫరెన్స్‌కు ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్లు, నియోజక వర్గ స్పెషల్ ఆఫీసర్లు హాజరయ్యారు.





## ఉచిత బస్సులో ఇన్ని కొర్రీలా

### ఎక్స్ వేదికగా షర్మిల విమర్శలు

విజయవాడ,జూలై25(సమయజ్యోతి):

ఆంధ్రప్రదేశ్ లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం నిబంధనలపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల విమర్శలు గుప్పించారు. చిన్న పథకానికి ఇన్ని కొర్రీలు ఎందుకని అంటూ ప్రశ్నించారు. ఈ మేరకు ఆమె తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ పెట్టారు. చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ హామీలు సూపర్ ఫ్లాప్ అన్నారు. ఆగస్ట్ 15న మహిళలకు ఉచిత బస్సు అంటున్నారు. ఉచిత బస్సు పథకం జిల్లాల వరకే పరిమితం చేస్తారట. చిన్న పథకానికి ఇన్ని కొర్రీలు ఎందుకు?. రాష్ట్రం మొత్తం ఉచిత ప్రయాణం కల్పిస్తే మీకు జరిగే నష్టం ఏంటి?. రాష్ట్రంలో రోజుకు 16 లక్షల మంది మహిళలు ప్రయాణిస్తున్నారని ఆర్టీసీ చెప్తుంది. ఒక జిల్లా నుంచి మరో జిల్లాకి వెళ్లడానికి ఉచితం ఎందుకు ఇవ్వరు?. తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల మాదిరిగా రాష్ట్రం మొత్తం ఉచితంగా ప్రయాణం కల్పించండని ఆమె సూచించారు.

రాష్ట్రంలో ఆయుష్ సేవలువిస్తృతం

## 358 మంది వైద్యులు, సిబ్బంది నియామకానికి ఆమోదం

అమరావతి,జూలై25(సమయజ్యోతి):

గత ప్రభుత్వ వైఖరికి భిన్నంగా రాష్ట్రంలో ఆయుష్ సేవలను విస్తృతం చేయడానికి కూటమి ప్రభుత్వం చేస్తున్న కృషిలో భాగంగా ఈ విభాగంలో 358 మంది వైద్యులు, ఇతర సిబ్బందిని వెంటనే నియమించడానికి ప్రభుత్వం నిర్ణయించింది. 71 మంది డాక్టర్లు, 26 మంది జిల్లా ప్రోగ్రాం మేనేజర్లు, 90 మంది పంచకర్మ థెరపిస్టులతో పాటు- మొత్తం 358 మందిని సత్వరమే నియమించడానికి వైద్యారోగ్య శాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ ఆమోదం తెలిపారు. గత ప్రభుత్వ ఐదేళ్ల పాలనా కాలంలో ఆయుష్ సేవలపై కేలవం రూ.37 కోట్లు- మాత్రమే ఖర్చు చేసి ఈ రంగాన్ని నిర్లక్ష్యం చేశారు. దీనికి భిన్నంగా వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ చొరవతో 2024-25 సంవత్సరానికి రాష్ట్రానికి కేంద్రం రూ.83 కోట్లు- మంజూరు చేసింది. 2024-25 సంవత్సరానికి కేంద్రం ఆమోదించిన స్టేట్ యానువల్ యాక్షన్ ఎ÷-లాన్ లో భాగంగా పలు కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. ఈ నేపథ్యంలో 2025-26 సంవత్సరానికి రాష్ట్రంలో ఆయుష్ మిషన్ కింద రూ.250 కోట్ల మేరకు కేంద్రానికి ప్రతిపాదనలు పంపారు. ఈ స్థాయిలో ఆయుష్ సేవల విస్తరణ జరుగుతున్న నేపథ్యంలో ఈ విభాగంలో సిబ్బంది కొరతపై మంత్రి సమీక్షించి, తక్షణమే 358 పోస్టుల్ని భర్తీ చేయాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా రాష్ట్రంలోని 26 జిల్లాల్లో ఆయుష్ సేవల్ని అందించేందుకు 71 మంది డాక్టర్లను, 26 మంది జిల్లా ప్రోగ్రాం మేనేజర్లను, వారికి సహాయక సిబ్బందిని, 90 మంది పంచకర్మ థెరపిస్టులతో పాటు- ఇతర సిబ్బందిని నియమించనున్నారు. వీరిని కాంట్రాక్టు మరియు అవుట్ సోర్సింగ్ పద్ధతిలో రాష్ట్ర వైద్య సేవల నియామకాల మండలి ద్వారా ఎంపిక చేస్తారు. మద్యానికి బానిసలైన వారికి కౌన్సిలింగ్ ఇవ్వడానికి ముగ్గురు సైక్రియాట్రిస్టుల్ని కూడా నియమిస్తారు.

# అమరావతి చుట్టూ భూ బాగోతం

### -పదెల్లకు పేదల భూములు కట్టబెట్టే కుట్ర-ఏడాది దాటినా సామాన్యుల సమస్యలు పట్టని ప్రభుత్వం

### - సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బాబూరావు

విజయవాడ,జూలై25(సమయజ్యోతి):




ఏడాది పాలనను పూర్తి చేసుకున్న నేపథ్యంలో రాష్ట్రాభివృద్ధిని, ప్రజా సమస్యలను పూర్తిగా గాలికొదిలేసిన కూటమి ప్రభుత్వానికి బడా కార్పొరేట్ కంపెనీలకు ప్రభుత్వ భూములెలా కారు చౌకగా కట్టబెట్టాలి, వారు దోచుకోవడానికి ఎంత తొందరగా అనుమతులివ్వాలనే ధ్యాస తప్పా మరో పని లేకుండా పోయిందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చిగురు పాటి బాబూరావు పేర్కొన్నారు. స్థానిక బాలోత్సవ్ భవన్‌లో ఆపార్టీ ఎన్‌టిఆర్‌జిల్లా విస్తృత స్థాయి సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సమావేశానికి పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్ అధ్యక్షత వహించారు. ముందు గా సిపిఎం కేరళ మాజీ ముఖ్య మంత్రి, ఆ పార్టీ అగ్రనాయకులు వివిఎస్ అచ్యుతా నందన్ చిత్రపటానికి.. పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వై వెంకటేశ్వ రరావు, పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. సమావేశా నుద్దేశించి బాబూరావు మాట్లాడుతూ... ప్రభుత్వం లోని ప్రతి స్థాయిలో అవినీతి అడుగ డుగునా రాజ్యమేలుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజావ్యతిరేక చర్యలు, పెరిగిన ధరలు, విద్యుత్ చార్జీల మోత, స్మార్ట్ మీటర్ల ప్రమాదం వంటి సమస్యలతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారని పేర్కొన్నారు. ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల 56 మండలాల 'సిఆర్‌డిఎ రాజధాని' ప్రాంత పరిధిలో జరుగుతున్న హడావుడి అంతా బడా కార్పొరేట్ కంపెనీల అభివృద్ధి తప్పా... ఈ ప్రాంత ప్రజలను పూర్తిగా కూటమి ప్రభుత్వం వదిలేసిందని దుయ్యబట్టారు. ఈ ఏడాది కాలం కూటమి ప్రభుత్వ పని తీరును పరిశీలిస్తే మంత్రులు దగ్గర నుంచి ఎమ్మెల్యేలు ప్రజలకు అందుబాటు-లో లేకుండా పోయారని, ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని దుయ్యబట్టారు. స్వదేశీ, విదేశీ బడాకంపెనీలకు విలువైన భూములను ఎలా దోచిపెట్టాలి, పందారం చేయాలనే ఆలోచన తప్పా... అభివృద్ధి వైపు ప్రభుత్వానికి దృష్టి లేకుండా పోయిందని విమర్శించారు. రూ.400 కోట్లు- విలువ చేసే అత్యంత ఖర్గీ÷నై ఐదు ఎకరాల విజయవాడ గవర్నర్‌పేట ఆర్‌టిసి పాత బస్టాండ్‌ను బడాకంపెనీ అయిన లూలూ కంపెనీకి దారాదత్తం చేయడానికి, అలాగే విద్యాధరపురం డిపో, స్పోర్ట్స్ సిటీ- పేరుతో మూడు వేల ఎకరాలు, ఇలా ప్రభుత్వ భూములను స్వదేశీ, విదేశీ కార్పొరేట్ బడాకంపెనీలకు కట్టబెట్టడానికి ప్రభుత్వం సిద్దం చేసిందని పేర్కొన్నారు. విజయవాడ మెట్రో ప్రాజెక్టుకు గ్లోబల్ - టె-ండర్ల ఆహ్వానం ఏమో కానీ... గోతులమయంగా తయా రయిన రోడ్లను బాగు చేసే పరిస్థితి లేకుండా పోయిందని అన్నారు. మెట్రో ప్రాజెక్టుకు వంద శాతం నిధులు కేంద్రమే భరించేటట్లు- ప్రధాని మోడీపై సిఎం చంద్రబాబు వత్తిడి తీసుకురా వాలన్నారు. ఎన్‌టిఆర్ జిల్లాలో కట్టలేరు మీద వంతెన దెబ్బతిని ప్రజల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, అలాగే 16 ఏళ్ల నుంచి విజయవాడ గుణదల లపైఓవర్ శిలాఫల కానికే పరిమితం అయిందని, ఇదే విధంగా బుడమేరు ముంపు నివారణా చర్యలు ప్రకటనలకే పరిమితం అయిందని, దీని నివారణా చర్యలకు ఏడు వేల కోట్లకు గాను కేంద్రం నుంచి ఒక్క పైసా కూడా రాలేదన్నారు. ఇలా అనేక అభివృద్ధి పనులు దశాబ్దాలు గడుస్తున్నా ఒక్క అంగుళం ముందుకు సాగడం లేదన్నారు. ప్రపంచ స్థాయి రాజధానిని నిర్మిస్తా మంటు-న్న అమరావతి నిర్మాణానికి ప్రపంచ బ్యాంక్ అప్పే గతి అయిందని దుయ్యబట్టారు. ఇసుక, బూడిద, గ్రావెల్ ఇలా దేనినీ వదిలి పెట్టకుండా గత వైసిపి ప్రభుత్వంలో మాదిరిగా కూటమి ప్రభుత్వంలోని ప్రజా ప్రతి నిధులు అవినీతిలో పోటీలు పడి దోచుకుంటు-న్నారని విమర్శించారు. మద్యం షాపులతో పాటు బెల్టుషాపులు గ్రామానికి ఐదారు చొప్పున పుట్ట గొడు గుల్లా వెలుస్తూ సమయపాలన లేకుండా యధేచ్ఛగా మద్యం విక్రయాలు ప్రభుత్వం అడ్డగోలుగా చేస్తున్నదని పేర్కొ న్నారు. ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక చర్యలతో పాటు- భారాలకు వ్యతిరేకంగా నిర్ధిష్ట సమస్యలను తీసుకొని సిపిఎం శ్రేణులు క్షేత్ర స్థాయి ఉద్యమాలకు సిద్దం కావాలని పిలుపునిచ్చారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై వెంకటేశ్వర రావు, ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డివి కృష్ణ స్థానిక సమస్యలు కర్తవ్యాలపై మాట్లాడారు. వచ్చే నెల 5వ తేదీన స్మార్ట్‌మీటర్లు పెట్టద్దని, పెంచిన విద్యుత్ చార్జీలను రద్దు చేయాలని వచ్చే నెల 5వ తేదీన విద్యుత్ కార్యాలయాల వద్ద నిర్వహించే ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు, విస్తృతమైన ప్రచారం నిర్వహించాలని కోరారు. జిల్లాలో ప్రజాసమస్యలను క్షేత్ర స్థాయిలో గుర్తించి, అవి పరిష్కారమయ్యేంత వరకు దీర్ఘకాలిక పోరాటాలకు పార్టీ శ్రేణులు సిద్దం కావాలని కోరారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కె శ్రీదేవి, బోయి సత్యబాబు, పి.వి ఆంజనేయులు, ఎన్‌సిహెచ్ శ్రీనివాస్, కోట కళ్యాణ్, ఎం నాగేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# పీ–4 మోడల్‌లో బిసి హాస్టళ్ల అభివృద్ధి

### -ఉన్నత స్థితిలో ఉన్న విద్యార్థుల సాయం

### -సామాజిక బాధ్యత కింద పేదల అభివృద్ధి-మంత్రి సవిత పిలుపు

అమరావతి,జూలై25(సమయజ్యోతి):



రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పీ-4 మోడల్ లో వెనుకబడిన తరగతుల హాస్టళ్లను అభివృద్ధి చేయ నున్నట్లు - రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. దీనిలో భాగంగా దాతలు, ఎన్టీఆర్ విదేశీ విద్యా పథకం కింద లబ్ధి పొంది ఉన్నత స్థితిలో ఉన్న విద్యార్థుల సాయం తీసుకుం టున్నట్లు- వెల్లడించారు. ఈ మేరకు శుక్రవారం మంత్రి సవిత ఒక ప్రకటన విడుదల చేశారు. స్వర్ణాంధ్ర 2047 విజన్ లో భాగంగా రాష్ట్రంలో పేదరిక నిర్మూలనకు సీఎం చంద్రబాబునాయుడు పీ-4 మోడల్ కు శ్రీకారం చుట్టారన్నారు. సామాజిక బాధ్యత కింద ఆర్థికంగా ఉన్నత స్థితిలో ఉన్న10 శాతం మంది ధనికులు... 20 శాతం మంది పేదలను ఆదుకునేలా పీ-4 కార్యక్రమం రూపొందించారన్నారు. మార్గద ర్శులు, బంగారు కుటు-ంబాల పేరుతో ఎంతో సదుద్దేశంతో రూపొం దించిన కార్యక్రమంలో భాగస్వాములు కావాలని, బీసీ హాస్టళ్ల అభివృద్ధికి సహకారమందించాలని ఎన్టీఆర్ విదేశీ విద్యాదరణ పథకం విద్యార్థులకు మంత్రి సవిత పిలుపునిచ్చారు. 2016-19 మధ్య కాలంలో ఎన్టీఆర్ విదేశీ విద్యాదరణ పథకం కింద లబ్ధి పొందిన ఎందరో విద్యార్థులు నేడు అత్యున్నత స్థానాల్లో ఉండడం ఎంతో ఆనందకరమన్నారు. ఇలా ప్రభుత్వ సహకారంతో ఆర్థికంగా ఉన్నత స్థానాలల్లో ఉన్న వారు తమకు తోచిన రీతిలో వెనుకబడిన తరగతుల హాస్టళ్లలో విద్యనభ్యసిస్తున్న పేద విద్యార్థులకు సాయమందించడానికి ముందుకు రావాలని కోరారు. ప్రభుత్వ పరంగా బీసీ హాస్టళ్ల మెరుగుకు సీఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని మంత్రి సవిత తెలిపారు. సకాలంలో డైట్ బిల్లులు, కాస్మోటిక్ ఛార్జీలు చెల్లిస్తోందన్నారు. విద్యార్థులకు సన్నబియ్యం తో భోజనం అందిస్తున్నా మన్నారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ పేరుతో విద్యా మిత్ర కిట్లు పంపిణీ చేశామన్నారు. తల్లికి వందనం పథకం ఇంట్లో ఎందరు విద్యార్థులు ఉంటే అందరికీ రూ.13 వేల చొప్పున్న అందజేశా మన్నారు. బీసీ హాస్టళ్లలో సీసీ కెమెరాలు, ఇన్వర్టర్లు, ఆర్వో ప్లాంట్లు- కూడా ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇలా బీసీ బిడ్డలకు నాణ్యమైన భోజనం పాటు- భద్రతతో కూడిన విద్యను అందిస్తున్నా మన్నారు. అదే సమయంలో సామాజిక సేవపై ఆసక్తి కలిగే దాతల సాయంతో పేద విద్యార్థులకు స్వల్ప కాలంలో మెరుగైన సౌకర్యాలు అందించగలుగుతామన్నారు. పీ-4 విధానంలో ప్రజల భాగస్వామ్యంతో హాస్టళ్ల నిర్వహణ మరింత సులభంగా మారుతుందని మంత్రి తెలిపారు. కార్పొరేట్ కు దీటుగా బీసీ హాస్టళ్లలో విద్య అందించడంతో పాటు- సౌక ర్యాలు కల్పించాలన్నది తమ ప్రభుత్వ లక్ష్య మని మంత్రి సవిత తెలిపారు. దీనిలో భాగంగా ఎన్టీఆర్ విదేశీ విద్యాదరణ పథకం విద్యార్థులు తమకు తోచిన రీతిలో బీసీ హాస్టళ్లకు అండగా ఉండాలని కోరుతున్నామన్నారు. ఈ మేరకు వారందరికీ ఈ మెయిళ్ల ద్వారా సంప్రదించినట్లు- మంత్రి వెల్లడించారు. ఏదైనా హాస్టల్ ను దత్తత తీసుకోవొచ్చు నన్నారు. ఒకరిద్దరు విద్యార్థులను దత్తత తీసుకుని, వారి ఉన్నత విద్యకు తోడ్పాటు- అందించాలని సూచించారు. తమ స్థాయికి తగిన రీతిలో మరుగుదొడ్లు, కాంపౌండ్ వాల్స్ నిర్మించడం, మరమ్మతులు చేయడం, తాగునీటి కల్పనకు ఆర్వో ఎ÷-లాంట్లు- ఏర్పాటు- చేయడం వంటి పనులకు ఆర్థిక సాయ మందించ వచ్చునన్నారు. విద్యుత్ సదు పాయం కోసం సోలార్ విద్యుత్ ప్యానెళ్లు కూడా ఏర్పాటు- చేయొచ్చు నన్నారు. దాతలు అదనపు వసతుల గదుల నిర్మాణం తో పాటు- లైబ్రరీలు కూడా ఏర్పాటు- చేయొచ్చు నన్నారు. ఇన్వర్టర్లు, సీసీ కెమెరాలు, కంప్యూటర్లతో పాటు- విద్యార్థులకు అవసరమయ్యే ఎలక్ట్రానిక్ వస్తువులు కూడా అందజేయొచ్చునన్నారు. హాస్టళ్ల పరిసరాలను సుందరీకరణకు కూడా దాతలు ముందుకు రావొచ్చు నన్నారు. నిర్మాణాలు, మెటీ-రియళ్లపై దాతలు పేర్లు ప్రచురిస్తామని, దీనివల్ల మరింత మంది స్ఫూర్తి పొందడానికి అవకాశం కలుగుతుందని మంత్రి తెలిపారు. సామాజిక సేవ పట్ల ఆసక్తి కలిగి, పేద బీసీ విద్యార్థులకు అండగా నిలవాలనుకున్నవారు, 6300876401, 7989344521 ఫోన్ నెంబర్లకు సంప్రదించాలని ఎన్టీఆర్ విదేశీ విద్యాదరణ పథకం విద్యార్థులకు మంత్రి సవిత ఆ ప్రకటనలో పిలుపునిచ్చారు.

# కరుణ్ నాయర్ ను ఓదార్చిన కేఎల్ రాహుల్



భారత టెస్ట్ క్రికెట్ చరిత్రలో ట్రిపుల్ సెంచరీ సాధించిన రెండో బ్యాట్స్‌మెన్ కరుణ్ నాయర్. కానీ, అతని కెరీర్ ఆ ట్రిపుల్ సెంచరీ తర్వాత అనుకున్న విధంగా సాగలేదు. దాదాపు ఎనిమిదేళ్ల సుదీర్ఘ విరామం తర్వాత భారత టెస్ట్ జట్టులోకి పునరాగమనం చేసిన కరుణ్ నాయర్‌కు చేదు అనుభవమే మిగిలింది. తాజాగా, జట్టు నుంచి తప్పించిన తర్వాత అతను కన్నీళ్లు పెట్టుకోవడం, అతని చిన్ననాటి స్నేహితుడు కేఎల్ రాహుల్ ఓదార్చడం నెటిజన్లను ఉద్వేగానికి గురి చేస్తోంది. ఈ ఫొటో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. 2016లో ఇంగ్లండ్‌పై ట్రిపుల్ సెంచరీ సాధించిన తర్వాత కరుణ్ నాయర్ భారత జట్టులో తన స్థానాన్ని నిలబెట్టుకోవడంలో విఫలమయ్యాడు. ఆ తర్వాత అంతర్జాతీయ క్రికెట్‌కు దూరమైన అతను, దేశవాళీ క్రికెట్‌లో అద్భుత ప్రదర్శనలతో మళ్లీ సెలెక్టర్ల దృష్టిని ఆకర్షించాడు. ముఖ్యంగా, విరాట్ కోహ్లీ రిటైర్మెంట్ ప్రకటించడం, దేశవాళీలో నాయర్ నిలకడైన ఆటతీరు కనబరచడం వంటి కారణాలతో, దాదాపు ఎనిమిదేళ్ల తర్వాత ఇంగ్లండ్‌తో జరుగుతున్న ప్రస్తుత టెస్ట్ సిరీస్‌తో భారత జట్టులోకి రీఎంట్రీ ఇచ్చాడు. అయితే, ఈ రీఎంట్రీ కరుణ్ నాయర్‌కు ఆశించిన ఫలితాన్ని ఇవ్వలేదు. లీడ్స్‌లో జరిగిన తొలి టెస్టుతో బరిలోకి దిగిన కరుణ్ నాయర్, తొలి ఇన్నింగ్స్‌లో డకౌట్ అయి తీవ్ర నిరాశపరిచాడు. రెండో ఇన్నింగ్స్‌లో 20 పరుగులు మాత్రమే చేశాడు. ఎడ్జ్‌బాస్టన్‌లో జరిగిన రెండో టెస్టులోనూ 31, 26 పరుగులతో పెద్దగా ప్రభావం చూపలేకపోయాడు. లార్డ్స్‌లో జరిగిన మూడో టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో 40 పరుగులు చేసి కాస్త ఆశలు రేపినా, రెండో ఇన్నింగ్స్‌లో కేవలం 14 పరుగులు చేసి నిష్క్రమించాడు.మూడు టెస్టుల్లో నిలకడగా రాణించలేక పోవడంతో, నాలుగో టెస్ట్ (మాంచెస్టర్) నుంచి కరుణ్ నాయర్‌ను పక్కన పెట్టారు. అతని స్థానంలో యువ బ్యాట్స్‌మెన్ బి. సాయి సుదర్శన్‌కు అవకాశం కల్పించారు. జట్టు నుంచి తప్పించిన తర్వాత కరుణ్ నాయర్ తీవ్ర భావోద్వేగానికి లోనై కన్నీళ్లు పెట్టుకున్నాడని, అతని చిన్ననాటి స్నేహితుడు, సహచర ఆటగాడు కేఎల్ రాహుల్ అతన్ని ఓదార్చాడని చూపిస్తున్న ఒక ఫొటో సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతోంది. ఈ ఫొటో క్రికెట్ అభిమానులను కలచివేసింది. ట్రిపుల్ సెంచరీ చేసిన ఆటగాడికి ఇలాంటి పరిస్థితి రావడంపై చాలా మంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అయితే, ఈ ఫోటో మాంచెస్టర్ టెస్ట్ సమయంలో తీసింది కాదని, లార్డ్స్ టెస్ట్ సందర్భంగా తీసినదని కొన్ని నివేదికలు చెబుతున్నాయి. ఏది ఏమైనా, ఈ ఫొటో కరుణ్ నాయర్ అనుభవిస్తున్న మానసిక సంఘర్షణకు, జట్టులో చోటు కోల్పోవడం వల్ల కలిగిన ఆవేదనకు అద్దం పడుతోంది. ఇప్పటికే మూడు అవకాశాలు వచ్చినా కరుణ్ నాయర్ తనను తాను నిరూపించుకోలేకపోవడంతో, అతని టెస్ట్ కెరీర్ ఇక ముగిసినట్టేనా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. మాజీ క్రికెటర్లు సైతం కరుణ్ నాయర్ స్థానంలో యువ ఆటగాళ్లకు అవకాశం ఇవ్వాలని అభిప్రాయపడుతున్నారు. ఎనిమిదేళ్ల నిరీక్షణ తర్వాత వచ్చిన ఈ అవకాశం కూడా సద్వినియోగం చేసుకోలేకపోవడంతో కరుణ్ నాయర్ క్రికెట్ భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది. ఈ దశలో కేఎల్ రాహుల్ లాంటి సన్నిహితుడు అతనికి అండగా నిలవడం, ఓదార్చడం క్రికెట్ లోని స్నేహబంధానికి నిదర్శనం.

# పేసర్ యశ్ దయాళ్‌పై పోక్సో కేసు నమోదు



రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు పేసర్ యశ్ దయాళ్ మరో వివాదంలో చిక్కుకున్నాడు. క్రికెట్?లో కెరీర్ చూపిస్తానని నమ్మించి రెండేళ్లుగా యశ్ తనపై అత్యాచారానికి పాల్పడ్డాడని రాజస్థాన్?కు చెందిన ఓ యువతి ఆరోపించింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు రాజస్థాన్?లోని సంగనేర్ పోలీస్ స్టేషన్?లో యశ్ దయాళ్?పై పోక్సో కేసు నమోదైంది. దీంతో యశ్ దయాల్ మరోసారి చిక్కుల్లో పడ్డాడు.జైపూర్?లో తొలిసారి తాను యశ్ దయాళ్?ను కలిసినట్లు బాధితురాలు తన ఫిర్యాదులో వెల్లడించింది. క్రికెట్ కెరీర్?లో సలహాలు ఇస్తానంటూ సీతాపురలోని ఓ హోటల్?కు తనను పిలిచి అక్కడ లైంగిక దాడికి పాల్పడినట్లు పేర్కొంది. ఆ తర్వాత నుంచి బ్లాక్ మెయిల్ చేస్తూ రెండేళ్ల పాటు తనపై పలుమార్లు అత్యాచారం చేసినట్లు ఆరోపించింది. లైంగిక వేధింపులు మొదలైనప్పుడు బాధితురాలి ఏజ్ 17 ఏళ్లు కావడంతో పోక్సో చట్టం కింద యశ్ దయాళ్?పై సంగనేర్ పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. కాగా, వరుస లైంగిక ఆరోపణల కారణంగా యశ్ దయాల్ క్రికెట్ కెరీర్ ప్రశ్నార్థకం అయ్యింది. ఆరోపణలు నిజమని తేలితే అతడికి కనీసం పదేళ్ల వరకు జైలు శిక్ష పడే అవకాశాలు ఉన్నాయి.ఇప్పటికే ఉత్తర్?ప్రదేశ్?లోని గాజియాబాద్?కు చెందిన ఓ యువతి జూన్?లో యశ్ దయాళ్?పై లైంగిక వేధింపుల ఆరోపణలు చేసింది. గత ఐదేళ్లుగా యశ్ తనతో రిలేషన్ షిప్?లో ఉన్నాడని చెప్పింది. కాబోయే కోడలు అంటూ ఇంట్లో పరిచయం చేసి ఆ తర్వాత శారీరకంగా, మానసికంగా హింసకు గురిచేశాడని చెప్పింది. కొంతకాలం తర్వాత యశ్?కు ఇతర అమ్మాయిలతో సంబంధాలున్నాయని తెలిసిందని వెల్లడించింది. ఈ క్రమంలో గాజియాబాద్?లోని ఇందిరాపురం పోలీస్ స్టేషన్లో యశ్ దయాళ్?పై బాధితురాలు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు దయాళ్?పై పోలీసులు పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు.అయితే తనపై వచ్చిన లైంగిక ఆరోపణలను ఖండించాడు యశ్ దయాళ్. అనంతరం అలహాబాద్ హైకోర్టును ఆశ్రయించాడు. ఈ పిటిషన్?పై విచారణ జరిపిన జస్టిస్ సిద్ధార్థ వర్మ, జస్టిస్ అనిల్ కుమార్?లతో కూడిన ధర్మాసనం యశ్ దయాళ్?ను అరెస్టు చేయకుండా స్టే విధించింది. అడ్వకేట్ జనరల్?ను కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయాలని కోరింది.కాగా, కెరీర్?లో నిలదొక్కుకుంటున్న సమయంలో వరుసగా యశ్ దయాళ్?పై వరుసగా లైంగిక ఆరోపణలు వస్తున్నాయి. ఈ కేసులు అతడి క్రికెట్ కెరీర్?ను దెబ్బతిసే అవకాశం ఉందని కొందరు క్రీడా విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. కాగా, ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) లో 2022లో గుజరాత్ టైటాన్స్ తరపున ఎంట్రీ ఇచ్చాడు యశ్ దయాళ్. ఆ సీజన్‌లో 11 వికెట్లు తీసి ఫర్వాలేదనిపించాడు. 2025లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తరపున బరిలోకి దిగిన యశ్ తన బౌలింగ్?తో అదరగొట్టాడు. జట్టులో కీలకమైన బౌలర్?గా మారిపోయాడు. ఈ సీజన్?లో మొత్తం 13 వికెట్లు తీసి ఆర్సీబీ టైటిల్?ను నెగ్గడంలో కీలక పాత్ర వహించాడు. అంతలోనే యశ్ దయాళ్?పై నెలల వ్యవధిలోనే రెండు సార్లు లైంగిక ఆరోపణలు రావడం గమనార్హం.








# చరిత్ర సృష్టించిన కోనేరు హంపి, దివ్య దేశ్‌ముఖ్

చెస్ ప్రపంచ కప్‌లో భారత్ చరిత్ర సృష్టించింది. చెస్ వరల్డ్ కప్ ఫైనల్‌కు చేరుకున్న మొదటి భారత క్రీడాకారిణిగా దివ్య దేశ్‌ముఖ్ నిలిచింది. ఫైనల్ చేరిన రెండో భారత క్రీడాకారిణిగా తెలుగు తేజం, గ్రాండ్ మాస్టర్ కోనేరు హంపి నిలిచింది. అంతకు ముందు ఫిడె చెస్ వరల్డ్ కప్ సెమీఫైనల్లోకి ప్రవేశించిన తొలి భారత క్రీడాకారిణిగా కోనేరు హంపి చరిత్ర సృష్టించగా, ఈ జాబితాలో రెండో క్రీడాకారిణిగా దివ్య దేశ్‌ముఖ్ నిలిచింది. భారతదేశానికి చెందిన గ్రాండ్‌మాస్టర్ కోనేరు హంపి ఫిడే చెస్ ప్రపంచ కప్ ఫైనల్లోకి దూసుకెళ్లింది. గురువారం రాత్రి జరిగిన సెమీ–ఫైనల్ టై బ్రేక్‌లో చైనాకు చెందిన టింగ్‌జీ లేయిని ఓడించి కోనేరు హంపి ఫైనల్లోకి ప్రవేశించింది. ఈ విజయంతో కోనేరు వచ్చే ఏడాది జరగనున్న కాండిడేట్స్ టోర్నమెంట్‌కు నేరుగా అర్హత సాధించారు. ఫైనల్లో భారత్‌కే చెందిన దివ్య దేశ్‌ముఖ్‌తో హంపి తలపడనుంది.చెస్ ప్రపంచకప్‌లో రెండో సెమీఫైనల్ భారత గ్రాండ్‌మాస్టర్ కోనేరు హంపి, చైనాకు చెందిన టింగ్‌జీ లేయి మధ్య జరిగింది. అయితే ఈ సెమీఫైనల్‌లో 2 క్లాసికల్ లెగ్‌లు డ్రాగా ముగియడంతో ఫలితాన్ని తేల్చడానికి టై బ్రేక్ నిర్వహించాల్సి వచ్చింది. గురువారం రాత్రి జరిగిన టైబ్రేక్‌లో చైనా క్రీడాకారిణి టింగ్‌జీని 5–3 తేడాతో ఓడించి కోనేరు హంపి ఫైనల్‌కు చేరుకుంది. చెస్ వరల్డ్ కప్‌లో ఫైనల్ చేరడం ఆమెకు ఇదే తొలిసారి. ఫిడే మహిళల చెస్ వరల్డ్ కప్ ఉత్కంఠభరితంగా సాగుతోంది. తొలిసారి ఇద్దరు భారత క్రీడాకారిణులు ఫైనల్ చేరుకున్నారు. తెలుగు తేజం, భారత గ్రాండ్‌మాస్టర్ కోనేరు హంపి, 19 ఏళ్ల టీనేజ్ సంచలనం దివ్య దేశ్‌ముఖ్ ఫైనల్లో తలపడనున్నాయి. %ఖీ×ఇజు% మహిళల చెస్ ప్రపంచ కప్ ఫైనల్ చేరుకున్న తొలి భారత క్రీడాకారిణి దివ్య. గ్రాండ్ మాస్టర్ కోనేరు హంపి సైతం ప్రపంచ ఛాంపియన్, మాజీ ఛాంపియన్లను ఓడించి ఫైనల్ చేరింది. చెస్ వరల్డ్ కప్ ఫైనల్లో ఇద్దరు భారత క్రీడాకారిణులు తలపడనుండటంతో ప్రపంచం దృష్టి వీరి ఫైనల్ మ్యాచ్‌పై పడింది.

# హల్క్ హొగన్ మరణం

## గుండెపోటుతో చికిత్స పొందుతూ మృతి



ఆగ్నేయాసియాతోపాటు ప్రపంచ వ్యాప్తంగా రెజ్లింగ్ అభిమానులకు బిగ్ షాక్. ప్రొఫెషనల్ రెజ్లింగ్‌లో కొత్త చరిత్ర సృష్టించిన లెజెండరీ రెజ్లర్ హల్క్ హొగన్ 71 ఏళ్ల వయసులో మరణించారు. ఫ్లోరిడా, క్లియర్ వాటర్‌లోని తన నివాసంలో గుండెపోటు (కార్డియాక్ అరెస్ట్) రావడంతో ఆయనను వెంటనే ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొదుతూనే ఆయన మరణించినట్టు అంతర్జాతీయ మీడియాలో చెబుతోంది. ఈ ఘటన రెజ్లింగ్ ప్రపంచాన్ని విషాదంలో ముంచెత్తింది. ఆయన అభిమానులను షాక్‌కి గురయ్యారు. హల్క్ హొగన్ గత కొన్ని నెలలుగా ఆరోగ్య సమస్యలతో పోరాడుతున్నారని వార్తలు వచ్చాయి. మే 2025లో ఆయన గొంతు, మెడకు సంబంధించిన శస్త్రచికిత్స (ఫోర్–లెవల్ ఎంటీరియర్ సెర్వికల్ డిస్కెక్టమీ అండ్ ఫ్యూషన్) చేయించుకున్నారు. ఈ శస్త్రచికిత్స ఆయన ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపింది. అయినప్పటికీ ఆయన కోలుకుంటున్నారని కుటుంబం ప్రకటించింది. ఇటీవల ఆయన కోమాలో ఉన్నారని రుమర్లు వచ్చినప్పటికీ, ఆయన భార్య స్కై డైలీ ఈ ఆరోపణలను ఖండించారు. ఆమె ఇన్‌స్టాగ్రామ్ ద్వారా “ఆయన కోమాలో లేరు, ఆయన గుండె చాలా స్ట్రాంగ్‌గా ఉంది. కోలుకుంటున్నారు” అని ప్రకటించారు. ఇంతలో ఆయన మరణించారనే వార్త అభిమానుల్లో నిరాశను కలిగించింది. హల్క్ హొగన్ అసలు పేరు టెర్రీ యూజీన్ బోలియాగా .1953 ఆగస్టు 11న అమెరికా జార్జియా రాష్ట్రంలోని ఆగస్టాలో జన్మించారు. రెజ్లింగ్ రంగంలోకి అడుగుపెట్టిన తర్వాత ఆయన “హల్క్ హొగన్” అనే పేరుతో ప్రసిద్ధి చెందారు. 1970ల నాటికి ఆయన రెజ్లింగ్‌లో తన ప్రత్యేక శైలితో ఆకట్టుకున్నారు. 1980లలో ఆయన “హల్కమేనియా” అనే ఉత్సాహభరితమైన స్టోరీని క్రియే చేశారు. రెజ్లింగ్‌ను ప్రపంచవ్యాప్త క్రీడగా మార్చారు. ఆయన ఎరుపు, పసుపు రంగుల డ్రెస్‌లు, హ్యాండిల్‌బార్ ముస్తాచ్,అనే ప్రసిద్ధ డైలాగ్‌తో అభిమానులను మంత్రముగ్ధులను చేశారు.హల్క్ హొగన్ రెజ్లింగ్ రంగంలో అనేక రికార్డులను సృష్టించారు. హల్క్ హొగన్ ఏడు సార్లు ఛాంపియన్‌షిప్ గెలిచారు. మొదటి తొమ్మిది రెజ్లమేనియా ఈవెంట్‌లలో ఎనిమిదిసార్లు ప్రధాన ఆకర్షణగా నిలిచారు. ఆయన ఆంద్రే ది జెయింట్, రాండీ సేవేజ్, ది రాక్ వంటి లెజెండ్‌లతో పోరాడిన విషయం రెజ్లింగ్ చరిత్రలో ప్రత్యేకమైనది. 1996లో ఆయన తన “హాలీవుడ్ హల్క్ హొగన్” పేరుతో న్యూ వరల్డ్ ఆర్డర్యాక్షన్‌ను స్థాపించి, తన కెరియర్‌లో కొత్త అధ్యాయం ప్రవేశపెట్టారు.

# అన్షుల్‌కు గిల్ కొత్త బంతి అందించడం సబబే

## మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్

టీమిండియా కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌కు మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ అండగా నిలిచాడు. ఇంగ్లండ్‌తో నాలుగో టెస్ట్‌లో కొత్త బంతిని సీనియర్ పేసర్ మహమ్మద్ సిరాజ్‌కు కాకుండా అరంగేట్ర పేసర్ అన్షుల్ కంబోజ్‌కు ఇవ్వడాన్ని సమర్థించాడు. గిల్ అలా ఎందుకు చేశాడో తాను అర్థం చేసుకోగలనని వెల్లడించాడు. శుభ్‌మన్ గిల్ చేసిన ఈ తప్పిదంతోనే టీమిండియాకు తీరని నష్టం జరిగిందని పలువురు క్రికెట్ విశ్లేషకులు విమర్శలు గుప్పించారు. వాషింగ్టన్ సుందర్‌తో ఒక్క ఓవర్ వేయకపోవడాన్ని కూడా తప్పుబట్టారు. తొలి ఓవర్‌లోనే అన్షుల్ కంబోజ్ ధారళంగా పరుగులిచ్చాడు. తొలి మ్యాచ్ ఆడుతున్నాననే బెరుకు ఒత్తిడితో అన్షుల్ లైన్ మిస్సవ్వగా.. ఇంగ్లండ్ ఓపెనర్ బెన్ డకెట్ మూడు బౌండరీలు బాదాడు. ఆ తర్వాత మరింత స్వేచ్ఛగా ఆడి బాజ్ బాల్ గేమ్ చూపించాడు.తాజాగా ఈ వ్యవహారంపై తన యూట్యూబ్ ఛానెల్ వేదికగా మాట్లాడిన అశ్విన్.. శుభ్‌మన్ గిల్‌ను వెనకేసుకొచ్చాడు. ‘శుభ్‌మన్ గిల్ కొత్త బంతిని అరంగేట్ర పేసర్ అన్షుల్ కంబోజ్‌కు ఇవ్వడం తీవ్ర చర్చనీయాంశమైంది. అయితే గిల్ ఇలా ఎందుకు చేశాడో నేను అర్థం చేసుకోగలను. అన్షుల్‌కు మంచి మణికట్టు పొజిషన్ ఉంది. అతను బంతిని రెండు వైపులా స్వింగ్ చేయగలడు. మరోవైపు సిరాజ్.. పాత బంతితో కూడా రాణించగలడు. దాంతోనే అన్షుల్‌కు గిల్ కొత్త బంతి అందించాడు.అరంగేట్ర మ్యాచ్‌లోనే జస్‌ప్రీత్ బుమ్రాతో కలిసి బాజ్ బాల్‌కు వ్యతిరేకంగా అన్షుల్ కంబోజ్ మెరుగ్గా బౌలింగ్ చేస్తాడని ఆశించడమే అత్యాశ. అతని మొదటి స్పెల్ నిరాశపర్చింది. కానీ తర్వాత అతను అద్భుతంగా పుంజుకున్నాడు. రేపు(మూడో రోజు ఆట) పరిస్థితులు అనుకూలిస్తే.. అతను మరిన్ని వికెట్లు తీసినా నేను ఆశ్చర్యపోను’అని అశ్విన్ చెప్పుకొచ్చాడు.ఇక రెండో రోజు ఆట ముగిసే సమయానికి ఇంగ్లండ్ 46 ఓవర్లలో 2 వికెట్లకు 225 పరుగులు చేసింది. ఓపెనర్లు బెన్ డకెట్(100 బంతుల్లో 13 ఫోర్లతో 94), జాక్ క్రాలీ (113 బంతుల్లో 13 ఫోర్లు, సిక్స్‌తో 84) తృటిలో శతకాలు చేజార్చుకున్నారు. క్రీజులో ఓలిపోప్(16 బ్యాటింగ్)తో పాటు జోరూట్(0 బ్యాటింగ్) ఉన్నాడు. భారత బౌలర్లలో అరంగేట్ర పేసర్ అన్షుల్ కంబోజ్, రవీంద్ర జడేజా చెరో వికెట్ తీసారు.

# నటన నుంచి రిటైర్ అయ్యాక డ్రైవర్‌గా మారుతా నటుడు ఫహాద్ ఫాజిల్

## ఆసక్తికర విషయం వెల్లడి

నటుడిగా రిటైర్ అయ్యాక బార్సిలోనాలో ఊబర్ డ్రైవర్‌గా బతికేస్తానని నటుడు ఫాజిల్ అన్నారు. వైవిధ్యమైన సినిమాల్లో నటిస్తూ భాషతో సంబంధం లేకుండా అందరినీ ఆకట్టుకుంటున్నారు నటుడు ఫహాద్ ఫాజిల్ . తాజాగావడివేలుతో కలిసి 'మారీశన్' అంటూ కామెడీ థ్రిల్లర్ మూవీతో ప్రేక్షకుల ముందుకువచ్చారు. ఈ సినిమా ప్రచారంలో భాగంగా ఓ ఆసక్తికర విషయాన్ని పంచుకున్నారు. భవిష్యత్తులో సినిమాలకు విరామం ప్రకటించిన తర్వాత తాను క్యాబ్ డ్రైవర్ అవుతానని చెప్పారు. బార్సిలోనాలో క్యాబ్ నడుపుతానని అది తనకెంతో ఇష్టమైన పని అని పేర్కొన్నారు. మేము కొన్ని నెలల క్రితం కూడా బార్సిలోనా వెళ్లాం. నాకెంతో ఇష్టమైన ప్రదేశమది. ప్రేక్షకులు నన్ను తెరపై చూసి 'ఇక చాల్లే చూడలేకపోతున్నాం..' అనుకున్న రోజు అక్కడికి వెళ్లి స్థిరపడతాను. ప్రజలను ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి తీసుకువెళ్తా. నేను సరదాగా చెప్పడం లేదు. జనాలను వారి గమ్యస్థానాలకు తీసుకువెళ్లడం కంటే మంచి విషయం ఏముంటుంది. అది నా దృష్టిలో చాలా గొప్ప పని. డ్రైవింగ్ అంటే నాకెంతో ఇష్టం. అది నాకు ఎప్పుడూ బోర్ కొట్టదు. అందుకే రిటైర్ అయిన తర్వాత స్పెయిన్‌లోని బార్సిలోనా వెళ్లి అక్కడ ఉబర్ డ్రైవర్‌గా వర్క్ చేస్తానని చెప్పారు. గతంలోనూ ఫహాద్ ఇదే విషయాన్ని చెప్పారు. సినిమాలు కాకుండా మీకు ఏ పని అంటే ఇష్టమని అడిగితే.. 'ఉబర్ డ్రైవర్‌గా ఉండడం కంటే నాకు ఆనందాన్నిచ్చే పని మరొకటి ఉండదు. ఈ విషయాన్ని తన భార్య నజ్రియాకు కూడా చెప్పినట్లు- తెలిపారు. ఆమె కూడా ఓకే అన్నదని వివరించారు.



# పవన్ అభిమానుల అత్యుత్సాహం లండన్‌లో హరిహర వీరమల్లు నిలిపివేత




పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన 'హరిహర వీర మల్లు' చిత్రం లండన్‌లోని ఓ థియేటర్‌లో ప్రదర్శితమవుతుండగా అనూహ్య ఘటన చోటు-చేసుకుంది. సినిమా స్క్రీనింగ్ సమయంలో కొందరు అభిమానులు కాన్ఫెట్టి (రంగు కాగితాలు) చల్లడంతో, థియేటర్ సిబ్బంది వెంటనే స్క్రీనింగ్‌ను నిలిపివేశారు. గురువారం ఈ సినిమా విడుదల కాగా.. యూకేలోని ఓ సింగిల్ స్క్రీన్ థియేటర్‌లో 'హరి హర వీర మల్లు' సినిమాను ప్రదర్శిస్తున్నారు. అయితే ఈ సినిమాను చూడటానికి వెళ్లిన అభిమానులు తమ హీరోపై అభిమానాన్ని చాటుకునేందుకు థియేటర్ లోపల కాన్ఫెట్టి చల్లడం మొదలుపెట్టారు. ఇండియాలో తమ హీరోలకు ఇలాంటివి చల్లడం మనకు కనిపిస్తునే ఉంటాయి. అయితే విదేశాల్లోని థియేటర్లలో ఇలాంటి వాటికి అనుమతిలేదు. ఒకవేళ ఇలా పేపర్లు చింపి వేయాలి అనుకుంటే ముందుగానే థియేటర్ యాజమాన్యం వద్ద అనుమతిని తీసుకోవాలి. అయితే పవన్‌పై అభిమానం చూపేందుకు కాన్ఫెట్టిని చల్లిన అభిమానులపై థియేటర్ సిబ్బంది సీరియస్ అయ్యింది. దీంతో వెంటనే స్పందించి సినిమా ప్రదర్శనను నిలిపివేశారు. కాన్ఫెట్టి చల్లిన అభిమానులను థియేటర్ నుండి బయటకు వెళ్లిపోవాలని, ఇలాంటి చర్యలు ఆమోదయోగ్యం కాదని స్పష్టం చేశారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

# లక్ కోసం ఎదురు చూస్తున్న కృతిశెట్టి



తొలి సినిమాతోనే పాన్ ఇండియా స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న ముద్దుగుమ్మ కృతి శెట్టికి అదృష్టం ఎక్కువ కాలం నిలవలేదు. శ్యామ్ సింగ రాయ్, బంగార్రాజు వంటి సినిమాల్లో కృతి ఓకే అనిపించుకున్నా.. ఆ తర్వాత వరుసగా చేసిన సినిమాలు మాత్రం ఆమెను స్టార్‌గా నిలబెట్టలేక పోయాయి. ప్రేక్షకులు పెద్దగా కనెక్ట్ కాకపోవడంతో ఆమెపై ఆసక్తి తగ్గిపోయింది. చివరగా.. 'మనమే' చిత్రంతో కూడా నిలవలేకపోయింది. దీంతో తెలుగులో అవకాశాలు తగ్గడంతో తమిళ సినిమాల వైపు దృష్టి పెట్టిన కృతి. ప్రస్తుతం అక్కడ ఎల్.ఐ.కె, జినీ సినిమాలు చేస్తుంది. ఈ రెండు సినిమాల పై ఆమె చాలా హోప్స్ పెట్టుకుంది. టాలీవుడ్‌లో మళ్లీ తన మార్క్ చూపించాలంటే, ఈ సినిమాల సక్సెస్ చాలా ఇంపార్టెంట్. ప్రస్తుతం టాలీవుడ్ డైరెక్టర్లు న్యూ ఫేస్‌లను ఎక్కువగా ఇంపార్టెన్స్ ఇస్తున్న సమయంలో, కృతిశెట్టి మళ్లీ గట్టిగా రీ ఎంట్రీ- ఇవ్వాలంటే, కంటెంట్ బేస్ట్ సినిమా లేదా.. పవర్‌ఫుల్ పాత్రతో రీబౌండ్ కావాల్సిందే. తమిళ సినిమాల్లోని ఆమె పనితీరు బాగుంటే, టాలీవుడ్‌కి తిరిగి రావడం పెద్ద విషయమేమీ కాదు.అంటే కోలీవుడ్‌లో ఆమె చేసిన ఈ కొత్త ప్రయత్నం ఆమె ఫేట్‌ని మళ్లీ ఎత్తుకు తీసుకెళ్తుందా లేదా అన్నది. అందుకే ఇంతకు ముందు గ్లామర్ షో విషయంలో రిజర్వ్‌డ్‌గా ఉండే కృతి.. ఇప్పుడు మాత్రం ఫుల్ రెచ్చిపోయి ఫోటోషూట్‌లలో కొత్త లుక్‌లతో సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. సినిమాల ఛాన్సులు తగ్గినా, అభిమానుల్లోనూ, ట్రెండ్‌లోనూ తన ప్రెజెన్స్‌ని కొనసాగించేందుకు ఆమె ప్రయత్నం చేస్తోంది.

# వార్ -2 ట్రైలర్ విడుదల అదరగొట్టిన ఎన్టీఆర్, హృతిక్



జూనియర్ ఎన్టీఆర్, హృతిక్ రోషన్ కాంబోలో వస్తున్న మల్టీస్టారర్ వార్-2 ట్రెండింగ్ లోకి వచ్చేసింది. ఆగస్టు 14న రిలీజ్ కాబోతున్న ఈ సినిమా ట్రైలర్ ను తాజాగా రిలీజ్ చేశారు. ఇందులో ఎన్టీఆర్, హృతిక్ రోషన్ పాత్రలకు సమాన న్యాయం దక్కినట్టు- కనిపిస్తోంది. ఇందులో ఎన్టీఆర్ ను హృతిక్ రోషన్ పాత్రకు సమానంగా యాక్షన్ సీన్లు ఇచ్చేశారు. ఎవరిని ఎక్కువ చేయకుండా.. ఎవరినీ తక్కువ చేయకుండా ఇందులో ఇద్దరినీ సమానంగా చూపించిన విధానినికి ఎన్టీఆర్ ఫ్యాన్స్ ఫిదా అవుతున్నారు. ఆ మధ్య ఎన్టీఆర్ బర్త్ డే గిఫ్ట్ గా వచ్చిన టీజర్ పై ఎన్టీఆర్ ఫ్యాన్స్ తీవ్రంగా హర్ట్ అయ్యారు. ఈ టీ-జర్ పై ట్రోల్స్ స్టార్ట్ చేశారు. ఎన్టీఆర్ ను కావాలనే తక్కువ చేసి చూపించారంటూ నానా రచ్చ చేశారు. అయాన్ ముఖర్జీ, హృతిక్ రోషన్, యష్ రాజ్ ఫిలిమ్స్ ను సోషల్ మీడియాలో ఏకి పారేశారు. దాంతో మూవీ టీజర్ కు ఎన్టీఆర్ టీజర్లకు వచ్చేంత ఆదరణ రాలేదు. ఆ ఎఫెక్ట్ -ట్రైలర్ లో స్పష్టంగా కనిపిస్తోంది. ఎన్టీఆర్ ను ఏ మాత్రం తక్కువ చేయకుండా ట్రైలర్ లో చూపించారు. ఒక రకంగా చెప్పాలంటే హృతిక్ రోషన్ పాత్ర కంటే ఎన్టీఆర్ పాత్రకు ఎక్కువ స్పేస్ ఇచ్చారు. ఇది ఆయన ఫ్యాన్స్ ను సంతృప్తి పరుస్తోంది. ఇప్పటి వరకు ఎన్టీఆర్ ఇలాంటి పాత్రలో కనిపించలేదు. ఇందులో ఆయన లుక్స్, యాక్షన్ లో ఆయన స్క్రీన్ ప్రజెన్స్ ఆకట్టు-కుంటు-న్నాయి. ఇది చూసిన ఎన్టీఆర్ ఫ్యాన్స్ ఖుషీ అవుతున్నారు. ఇందులో ఇద్దరూ సోల్జర్స్ అని.. ఇది వార్ అంటూ అశుతోష్ రానా చెప్పిన డైలాగ్ ను బట్టి ఇద్దరి పాత్రలు సమానంగానే ఉంటాయనే హింట్ అయితే ఇచ్చారు. మొత్తానికి ఎన్టీఆర్ ఫ్యాన్స్ ఎఫెక్ట్ మూవీ -ట్రైలర్ పై బాగానే కనిపిస్తోంది. ఇదే ఇంపార్టెన్స్ థియేటర్లలో కనిపిస్తే ఎన్టీఆర్ ఫ్యాన్స్ కు అంతకు మించి ఇంకేం కావాలి అంటున్నారు ట్రేడ్ పండితులు. ఈ మూవీ ఆగస్టు 14న రజినీకాంత్ కూలీ సినిమాతో పోటీ-పడుతోంది.

# తాండవం షూటింగ్‌లో బాలకృష్ణ




చిత్రసీమలో కొన్ని కలయికలు ఎంతో ప్రత్యేకం. వాళ్లు మళ్లీ జట్టు కట్టారంటే చాలు... అంచనాలు ఆకాశాన్ని తాకుతాయి. అభిమానులు ఆత్రుతగా ఎదురు చూస్తారు. నందమూరి బాలకృష్ణ - బోయపాటి శ్రీను కలయిక అలాంటిదే! వరుసగా మూడు సినిమాలతో సంచలన విజయాల్ని సొంతం చేసుకున్నారు ఈ ఇద్దరూ. నాలుగో చిత్రం కోసం మరోసారి జట్టు-కట్టారు. ఆ చిత్రం విజయవంతమైన 'అఖండ'కి కొనసాగింపుగా 'అఖండ 2: తాండవం' పేరుతో రూపొందుతోంది. 14 రీల్స్ ప్లస్ పతాకంపై రామ్ ఆచంట, గోపీ ఆచంట సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఎం.తేజస్విని నందమూరి సమర్పిస్తున్నారు. ఇందులో బాలకృష్ణ సరసన సంయుక్తా మేనన్ నటిస్తున్నారు. ఆది పినిశెట్టి ముఖ్య భూమిక పోషిస్తున్నారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లోని మారేడుమిల్లి అడవుల్లో చిత్రీకరణ సాగుతోంది. వారం రోజులపాటు- సాగే ఈ షెడ్యూల్‌లో బాలకృష్ణపై కొన్ని కీలక సన్నివేశాల్ని తెరకెక్కిస్తున్నట్టు- సినీ వర్గాలు తెలిపాయి. దసరా సందర్భంగా సెప్టెంబరు 25న ప్రేక్షకుల ముందుకొస్తున్న ఈ చిత్రానికి సంగీతం: తమన్, ఛాయాగ్రహణం: సి.రాంప్రసాద్, సంతోశ్ డిటాకే, కళ: ఎ.ఎస్.ప్రకాశ్, కూర్పు: తమ్మిరాజు.

EDITED, PRINTED AND PUBLISHED BY FAISAL KHAN PRINTED AT UJALA PRESS, LIG, 211 APHB COLONY ADILABAD, TELANGANA.
PUBLISHED FROM H.NO.4-4-120/C/3, SANJAY NAGAR COLONY, ADILABAD, TELANGANA STATE. EDITOR : FAISAL KHAN, RNI : APTEL/2013/53323, CELL : 94400 62685